THE ANDHRA PATRIKA, MADRAS.

శ్రీమద్భగవద్గీత
పంచమ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంధమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

31779

తెలుగు మెఱుగులు
గ్రంధకర్త.
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంధమాల, మద్రాసు 1.

Regd No M 1118 సంపుటం 37. సంచిక నెం. 151 వికృతి సం॥ శ్రావణ బ॥ చవితి గురువారం 31-8-1950 విడిప్రతిక వెల 1 అణా.

చెన్నపట్నంలో కుదిరిన ఒప్పందం విజయవాడలో విఫలమైనందుకు

కాంగ్రెస్ అధ్యక్షపదవి ఎన్నికలో టాండన్ కృపలానీ మధ్య తీవ్రపోటీ

వివిధ రాష్ట్రాలలో వోటింగు సమాప్తి: సెప్టెంబరు 1-న ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29; నాసిక్ కాంగ్రెస్‌కు దేశం మొత్తం మీద నూతనంగా ఎన్నికైన 2800 మంది కాంగ్రెస్ ప్రతినిధులలోను దాదాపు 95% మంది నేడు కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో ఓట్లు వేశారు. మొత్తం 24 కాంగ్రెస్ రాష్ట్రాలలోను, ఒక్క ఆంధ్రలో మినహాగా వోటింగు జరిగింది. ఆంధ్ర కాంగ్రెస్ వాదులలోని పోటీ పక్ష నాయకులకు ప్రతినిధుల విషయంలో రాజీ సంప్రదింపులు భగ్నమవటంవల్ల ఆంధ్రలో ఓటింగు జరగలేదు. ఆంధ్రలో ఎ. ఐ. సి. సి. ఎక్సు అఫీషియో సభ్యులైన టి. ప్రకాశం, ఎన్. జి. రంగాగార్లిద్దరు మాత్రమే ఓటుచేశారు మరియొక ఎక్సు అఫీషియో సభ్యులైన డా. పట్టాభిగారు ఓటుచేయలేదు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి మోహన్‌లాల్ గౌతమ్, తనకు రాత్రి 11 గం॥ల వరకు 17 రాష్ట్రాలనుండి వచ్చిన టెలిఫోన్ వార్తలనుబట్టి పురుషోత్తమదాస్ టాండన్‌కు కృపలానీకంటె 850 ఓట్లు మెజారిటీ ఉన్నట్లు తెలుస్తున్నదని చెప్పారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాజీ పార్లమెంటరీ కార్యదర్శి గోవిందసహాయ్, తనకు రాత్రి 12½ గం॥ల వరకు వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన వార్తలనుబట్టి ఆచార్య కృపలానీకి 800 ఓట్లు మెజారిటీ ఉన్నట్లు తెలుస్తున్నదని చెప్పారు.

ఈ సంవత్సరం కాంగ్రెసు అధ్యక్ష పదవికి పోటీచేస్తున్న ముగురు అభ్యర్థులలోను పురుషోత్తమదాస్ టాండన్, ఆచార్య కృపలానీ గార్లు లక్నోలో నేటిమధ్యాహ్నం ఓటింగు జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్నారు టాండన్ గారు ఓటుచేయలేదు మహారాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో ప్రతినిధులు ఓటు చేస్తున్నప్పుడు శంకరరావు దేవ్ గారు అక్కడ ఉన్నారు బాలెటు పెట్టెలు ఎ. ఐ. సి. సి. కార్యాలయానికి సెప్టెంబరులో 1 లోగా చేరాలనీ, అదే రోజునాడు ఓట్లు లెక్కింపు జరుగుతుందనీ తెలుస్తున్నది భారత ప్రధానమంత్రి పండిట్ జవహరలాల్ నెహ్రూ, ఉపప్రధానమంత్రి సర్దార్ పటేల్, పరిశ్రమల మంత్రి హరికృష్ణ మెహతాబ్ గార్లు, ఓటు చేయటానికి తమతమ రాష్ట్రాలకు వెళ్లలేదు

ఉత్తర ప్రదేశ్

కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో ఉత్తర ప్రదేశ్‌లో నేటిమధ్యాహ్నం 3గం॥లకు ఓటింగు ప్రారంభమైనది ఓటింగు సమయాన పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు పురుషోత్తమదాస్ టాండన్, ఆచార్య కృపలానీగార్లు అక్కడ ఉన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి పండిట్ గోవిందవల్లభపంత్ అధ్యక్షతవహించారు ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం కాంగ్రెసు ప్రతినిధులసంఖ్య 670 కాని 25 గురి ఎన్నిక జరగలేదు గాయపడి ఉన్న ఒక ప్రతినిధి కూడ ఓటు వెయ్యటానికి వచ్చాడు భారత రాజ్యాంగశాఖామంత్రి రఫీఅహమద్ కిద్వాయిగారు మొట్టమొదట ఓటుచేశారు గత కొద్దిరోజులనుండి అస్వస్థతగా ఉంటున్న యు. పి. విద్యామంత్రి సంపూర్ణానంద్ కూడ ఓటువెయ్యటానికి వచ్చారు ఈ రాష్ట్రంలో మొత్తంమీద 638 మంది ప్రతినిధులు ఓటు చేశారు పురుషోత్తమదాసుటాండన్ ఓటు వెయ్యలేదు ఓటింగు అనంతరం, కృపలానీకి దాదాపు 280 ఓట్లు వచ్చినవని రఫీ అహ్మద్ కిద్వాయి అన్నారు టాండన్‌కు 400 ఓట్లకు పైగా వచ్చినవని మోహన్‌లాల్ గౌతమ్ అన్నారు.

మైసూరు

ఈ రాష్ట్రంలో 70 మంది కాంగ్రెసు ప్రతినిధులు కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో పాల్గొన్నారు. బాలెటుపెట్టెలు ఢిల్లీ పంపబడుతున్నది

రాజాస్థాన్

ఈ రాష్ట్రంలో 124 కాంగ్రెస్ ప్రతినిధులు అధ్యక్ష ఎన్నికలో ఓటు చేశారు 18 గురు ప్రతినిధులు హాజరు కాలేదు

కేరళ

ఈ రాష్ట్రంలోని మొత్తం కాంగ్రెసు

3వ పేజీ చూడుడు

కమ్యూనిస్టు చైనా, ఉ. కొరియాలకు సోవియట్ ఆయుధ సహాయం

లండన్, ఆగస్టు 30 కమ్యూనిస్టు చైనాకు, కమ్యూనిస్టు ఉత్తర కొరియాకు, ఆయుధ సామగ్రిని ఎక్కువగా సహాయం చేయాలని మావ్ సీటుంగ్, మార్షల్ స్టాలిన్‌ను అడిగాడట మావ్ సీటుంగ్‌కు ముఖ్యంగా కావలసినవి యుద్ధ విమానాలు. పదాతి సేనలకు భారీ ఆయుధాలు, జలాంతర్గాములు కమ్యూనిస్టు చైనా సైనిక దళాలు, యీ పాటికే ఉత్తర కొరియాలో ప్రవేశించాయన్న వార్తలను, లండన్‌లోని సైనిక విషయజ్ఞులు ఎవరూ విశ్వసించడం లేదు కాని, కమ్యూనిస్టు చైనా సేనలు, మంచూరియా కొరియా సరిహద్దులకు రావడం బట్టి ప్రమాదం లేకపోలేదని ఒప్పుకొంటున్నారు

ఒక్క చైనాసైన్యం ఇండోచైనా సరిహద్దువద్ద సమీకృతమై ఉన్నదట. అటుకొరియాలోనూ, ఇటు ఇండోచైనాలోనూ ఒక్కసారిగా కమ్యూనిస్టు చైనా ప్రవేశించి దాడి ప్రారంభించ వచ్చునని, హాంకాంగ్ పత్రికలవార్తలు కొటుకున్నవి.

వివిధవర్గాల ఆశాభంగం

ఆంధ్ర కాంగ్రెస్ విభేదాలు పరిష్కారమయే అవకాశం లేనట్లేనా అనిప్రశ్న

కేవలం వ్యక్తుల పట్టుదల ఇప్పటిరాష్ట్ర కాంగ్రెస్ భవిష్యత్తును గురించిన సందేహాలవల్లనే రాయబారాలు భగ్నమైనసూచన

[ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి]

విజయవాడ, ఆగస్టు 30: నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధులుగ పోటీ లేకుండా ఎన్నికైన వారి జాబితాపై శ్రీ కళా వెంకట్రావు, శ్రీ పి. తిమ్మారెడ్డిగార్లకు గత ఆదివారము చెన్నపట్నములో ఒప్పందము కుదిరినందుకు యావదాంధ్రము సంతోషించినది. నాసిక్ కాంగ్రెస్‌లో ఆంధ్ర ప్రతినిధులు పాల్గొనకల్గినందుకే గాక, ఆ మహాసభ అధ్యక్షుని ఎన్నికలోనూ పాల్గొనే అవకాశం లభించినందుకు ఆంధ్ర కాంగ్రెస్‌లోని అన్నివర్గాలవారు తమ హర్షమును తెలిపిరి. ఆదివారము చెన్నపట్నములో కుదిరిన ఒడంబడికకు మంగళవారము విజయవాడలో విఘాతము కలుగునను అనుమానము ఎవ్వరికి లేకుండెను

కనుకనే నిన్న కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో ఎక్సు అఫీషియో సభ్యులైన ప్రకాశం పంతులుగారు, శ్రీ రంగాగారు మాత్రమే పాల్గొనిరనీ, నిన్న ఉదయం 9 గంటలనుండి కళా వెంకట్రావు గారూ, రాష్ట్ర కాంగ్రెస్ సంఘ ప్రతినిధులు తిమ్మారెడ్డి, ఓటులరెడ్డి, దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు అచ్చన్న ప్రభృతులు మధ్యాహ్నం 1 గంటవరకూ జరిపిన రాజీ సంప్రతింపులు విఫలమైనవనీ విని విజయవాడ వచ్చిన కాంగ్రెస్ వాదులు, కాంగ్రెస్ అభిమానులు నిర్ఘాంతపోవడం జరిగింది ఇక ఈ రెండు పక్షాలకూ ఇప్పట్లో సమాధానం కుదురుతుందనే ఆశకూడా పూర్తిగా పోయింది ఇందువల్ల ప్రజాసామాన్యంలో ఒక విషమమైన వైరాగ్యం, కాంగ్రెస్ వ్యవహారాలన్నా, రాష్ట్ర రాజకీయాలన్నా, నిర్లక్ష్యభావం ఏర్పడింది రెండు రోజులుగా ఇక్కడచేరి, నిన్నటి సమావేశాన్ని ఉత్సాహంతో, ఆశాభావంతో నిరీక్షిస్తున్న ప్రతి ఒక్కరి ముఖంలోనూ ఈ భావాలు ప్రస్ఫుటంగా గోచరించినవి

ఈ ప్రజాసామాన్యపు ఆయోమయావస్థ, సంప్రతింపులు విఫలమైన తరువాత కళా వెంకట్రావు, యన్ జి రంగా, వి

[2వ కాలం చూడుడు]

"ఆంధ్రప్రతినిధులు అందరూ ఎన్నికలో పాల్గొనకపోవుట విచారకరము"

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి అభిప్రాయం

చెన్నపట్నం, ఆగస్టు 30: "విజయవాడలో వ్యవహారంసరిగా జరుగుతుందని నేను మీకెవ్వరికీ చెప్పిఉండలేదు. రాజీ భిన్నమైనందుకు కారణములను మీరు రాజీకి పార్టీలైన ఉభయ వర్గములనుంచీ తెలుసుకోనవలెను ఎవరు ఈపరిస్థితికి కారకమైననూ దాదాపు 200మంది ఆంధ్ర ప్రతినిధులు కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలో పాల్గొనలేక పోవుట విచారకరము" అని ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు విజయవాడ సభనుగూర్చి పత్రికా ప్రతినిధులు సందర్శించి అడుగగా తెలిపిరి

విగ్రహములను వెంటనే, విప్లవాత్మక వైఖరిని అవలంబించే తాను వినోదమ మార్గము చూపించలేదా అనియూ, ఉభయ వర్గములూ ప్రకాశం గారి సంసర్గమునకు, సలహాకు ఎగురు చూచు చున్నారనియూ ఒక పత్రికావిలేఖరి సూచింపగా "నేను విప్లవాత్మకుడనని మీరు ఎందుకు అనుకొంటారు" అని నవ్వుచూ తెలిపిరి

ప్రకాశం-రంగా వర్గముల పునర్వ్యవస్థీకరణ ఉండదని, యధాప్రకారంగా ఉంటామని రంగాగారు పత్రికా ప్రతినిధులతో తెలిపిన దానికి తాను చెప్పదలచినదేమిటని ప్రకాశం గారిని ఒక ప్రతినిధి అడుగగా "వారు ఏమి చెప్పటకైననూ అర్హులు" అని ప్రకాశం గారు తెలిపిరి

నేడో రేపో బయలుదేరి ఆంధ్రదేశ పర్యటన గావించనున్నానని ప్రకాశం గారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి

వెంకట్రావు-సాంబమూర్తి సంప్రదింపులు

చెన్నపట్నం, ఆగస్టు 30 అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు శ్రీ బులుసు సాంబమూర్తిగారిని కలుసుకొని 'రాష్ట్ర' కాంగ్రెసు వర్గముతో రాజీ చేకూరిన విషయం, భగ్నమైన విధము వివరించి వారితో సంప్రదింపులు జరిపిరని తెలియుచున్నది సాంబమూర్తిగారు ప్రకాశం-కళా వర్గముల సంధానకులుగ పనిచేయుచున్నారన్న వార్త ఆంధ్రపత్రికా పాఠకులకు బాగా విదితమయ్యే ఉన్నది

సాంబమూర్తి, వెంకట్రావుగారలు తమ

(3వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వద్దకు మళ్ళీ ఆంధ్ర కాంగ్రెస్‌వాదుల రాయబారాలు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 30 ఆంధ్ర కాంగ్రెస్‌లోని రెండు వర్గములతరఫున రెండు రాయబారవర్గములు సెప్టెంబరు 3-లోగా న్యూఢిల్లీ వెళ్ళి, కాంగ్రెస్ ఎన్నికల తగాదాల గురించి ఆయా వర్గాల దృక్పధాలను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి తెలుపుకొంటారని తెలిసింది

అల్లూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతను నిన్న నిక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో ఈ దిగువ తీర్మానం చేసిరి పంచాయత్ ఎన్నికలు జరుగుటలో ప్రస్తుత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధికారులు వహించిన పాక్షిక దృక్పథమును, వారు అవలంబించిన బట్టబయలైన అక్రమ పద్ధతులను గురించి అధిష్ఠాన వర్గానికి తెలుపుటకు ఒక రాయబారవర్గమును న్యూఢిల్లీ పంపవలెను

ప్రస్తుత రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గమును 'సస్పెండు' చేసి కొత్త కార్యవర్గమును ఏర్పాటు చేసి [illegible] బద్ధముగా ఎన్నికలు జరుగుటకూ, ఆంధ్రలో ఎన్నికలు సక్రమముగా జరుగు ఏర్పాట్లు చేసి తరువాత ఏ ఐ సి సి ఈ రాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యనిర్వహణ వహించవలెనని కూడ ఈ సభలో తీర్మానించిరి

బి వి శివారెడ్డిగారి అధ్యక్షతను నిన్న జరిగిన మరొక కాంగ్రెస్ కార్యకర్తల సభలో ఈ దిగువ తీర్మానము చేసిరి. ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారములన్నిటని అధిష్ఠాన వర్గమునకు తెలియచేయుటకు ఒక రాయబారవర్గమును న్యూఢిల్లీ పంపవలెను. నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలు వెంటనే పూర్తి చేయించవలెనని, ప్రతినిధులను పంపు హక్కు రాష్ట్రకాంగ్రెస్‌కు ఇవ్వవలెనని వారిని కోరవలెను ఆగస్టు 16 లోపున ఏ ఐ సి సి ప్రతినిధులు చేసిన నిర్ణయములు, జరిపిన ఎన్నికలు, సాధించిన ఫలితములను అంగీకరింపవలసినదిగా కోరవలెను.

ఎన్నికలలో రాష్ట్రకాంగ్రెసువారు గావించిన అక్రమములను జిల్లావారీగా తెలుపుటకు ఒకవంద పేజీల విజ్ఞప్తిని రాష్ట్రకాంగ్రెసు వ్యతిరేకులు వర్కింగు కమిటీకి సమర్పించనున్నారు ఆఖరు క్షణములో ఓటర్ల జాబితాలను మార్చివారనియు, అఖిలభారత కాంగ్రెసు నియమించిన రిటర్నింగ్ అఫీసర్లను మార్చివారనియు, మహాశబ్దేగారి సంప్రదింపులకైనే మహాశబ్దేగారి ఉత్తర్వులు [illegible] కొన్ని ఉత్తర్వులు జారీ చేసి వారనియు ఏవిధంగానైనా అధికారమును చేకొనాలని [illegible] నానాపాట్లు పడినారనియు అందు తెలుపబడెను.

రంగా వర్గంవారు వర్కింగుకమిటీకి ఒక విజ్ఞప్తిని సమర్పించు చున్నారు అందులో వర్కింగుకమిటీ ఏ కాంగ్రెసువాదీ కోర్టు కెక్కకూడదని నిర్ణయించినా చాలమంది కాంగ్రెసు వాదులు కోర్టుకెక్కి ఎన్నికలను ఆపుచేసినారనియు, ప్రకాశంగారి [illegible] ఎన్నికలను ఆపు [illegible] రనియు, వారి తప్పులకు తమను శిక్షింపరాదనియు తెలుపుతున్నారు

హైదరాబాద్‌కు మీనన్ ఆగమనం

సికింద్రాబాద్, ఆగస్టు 30 భారత ప్రభుత్వ సంస్థానశాఖ కార్యదర్శి వి పి మీనన్ గారు నేటిఉదయం ఢిల్లీనుండి విమానంలో హైదరాబాద్ వచ్చారు వారికి బేగంపేట విమానాశ్రయంవద్ద హైదరాబాద్ ముఖ్యమంత్రి ఎం కె వెల్లోడీ గారు, ఇతర ఉన్నతాధికార్లు అనధికార ప్రముఖులు స్వాగతమిచ్చారు. మీనన్ గారు ఇక్కడ సెప్టెంబరు 2 వరకు ఉంటారు

'ఆంధ్రకాంగ్రెస్ భవిష్యత్తును ఇక నిర్ణయించేభారం వర్కింగ్ కమిటీదే'

కళా వెంకట్రావుగారి ప్రకటన

చెన్నపట్నం, ఆగస్టు30: "ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికల నిర్వాహకులు శ్రీ ఎస్. కె పాటిల్ గారు కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించిన నివేదికను చర్చించుటకు కాంగ్రెసు కార్యసంఘంవారు సెప్టెంబరు మూడవ తేదీన సమావేశమగుచున్నారు. ఆంధ్రదేశంలో ఏర్పడిన పరిస్థితులలో పోటీలేని ప్రతినిధుల సందర్భమునగూడా అక్రమములు జరిగినట్లు [illegible] వన పాటిల్ గారు అభిప్రాయపడినారు. అందువల్ల పోటీలేని ప్రతినిధులుగూడా ఎన్నికైనట్లు ప్రకటించబోమని పాటిల్ గారు తెలిపినారు ఆంధ్రదేశంలో జరిగినఎన్నికలేవీ చెల్లనేరవని వారు ప్రకటించినారు" అని అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు నేడు విజయవాడనుంచి రాగానే ప్రభుత్వ అతిథి గృహమున వారిని పత్రికా ప్రతినిధులు సందర్శించగా తెలిపిరి.

కళా వెంకట్రావుగారు ఇట్లుల తెలిపిరి "పోటీలేని ప్రతినిధుల సంబంధమున ఆక్షేపణలు విరివిగా వచ్చినవిగా ఉన్నవి ఒక సందర్భమున స్వామి సేవలు పత్రములు అక్రమముగ తిరస్కరింపబడినవని మరొకచో [illegible] ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసరుగా పనిచేసిన ఒక రిటర్నింగ్ అఫీసరు పోటీలేక ఎన్నికైనట్లు ప్రకటింప చేసుకొనినాడు కాంగ్రెసు కార్యసంఘంవారు ఏర్పరచిన ఎన్నికల సంఘంవారు [illegible] నిబంధనల దిద్దుబాటు [illegible] రిటర్నింగ్ అఫీసరూ ఎన్నికకు ప్రతినిధిగా నిలువరాదని వారు స్పష్టముగా నిబంధనలలో వివరించి ఉన్నారు

మరొక సందర్భమున జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ కమిటీ సభ్యుడు ప్రతినిధిగా అయినాడు ఇదీ నిబంధనలకు వ్యతిరేకము

ఒక జిల్లాలో ఒక మనిషి పేరు చెప్పి మరొకమనిషి ఉపసంహారణ పత్రమును సమర్పించెనని ఆరోపణ ఉన్నది. మరోజిల్లాలో అభ్యర్థి ఉపసంహారణపత్రమును దాఖలు చేసి బలవంతముగా తనచే ఉపసంహరింపజేసిరని తెలుపుచున్నాడు

13 జిల్లాలలో జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు 17వ తేదీనే ఎన్నుకోబడినవారి పేర్లను ప్రకటించినారు కాని ఒక్క జిల్లాలో మాత్రము రిటర్నింగ్ ఆఫీసరు క్రమముగా పేర్లను ప్రకటించలేదు కాని బుద్ధిపూర్వకముగనో, ఇతరవిషయముగనో సంతకం లేకుండా పోటిలేక ఎన్నికైనవారి పేర్లను రాష్ట్ర కాంగ్రెసుకు పంపినాడు"

గుంటూరుజిల్లాలో ప్రతినిధుల ఎన్నికలనేవి జరుగరాదని మహాశబ్దేగారు ఉత్తర్వు చేసినాడు అయితే జిల్లా రిటర్నింగు అఫీసరు కోర్టులో ఉన్న దావాలో ప్రతివాదికాననే మిషపై ఎన్నికల తేదీలు ముందుగనే ఏదీ ప్రకటించకుండా పదిమంది ప్రతినిధులుగా ఎన్నికైనటుల ప్రకటించినాడు

యావత్తు ఆంధ్రదేశమున ఎన్నికలకోదేశము [illegible] ఉంటే, పోటీలేకుండా మరొ నామినేషన్ లేకుండా పన్నెండుగురు ఎన్నికైనారని ఒకజిల్లాలో తెలుపబడినది మూడు జిల్లాలలో రిటర్నింగు ఆఫీసర్లు ప్రకటించిన పేర్లను రాష్ట్ర కాంగ్రెసువారు పోటీలేకుండా ఎన్నికైనవారి జాబితాకు చేర్చినారు కారు

ఇన్ని మకిలిపేచీలు ఉన్నప్పటికి సరసమైన రాజీకి మద్రాసులో వచ్చినాను చాలా న్యాయమైన సందర్భములలోకూడా రాష్ట్రకాంగ్రెసు ప్రతినిధులు అంగీకరించనందువల్ల వ్యవహారము చెడిపోయినది ఈ పరిస్థితులలో రాష్ట్రకాంగ్రెసువారు ప్రకటించిన ప్రతినిధుల జాబితాను నేను అంగీకరించజాలను.

అసంపూర్తి అయిన జాబితాకు బద్ధులవవన్నది ఒప్పందములోకూడ లేదు. నా ఉద్దేశము గాను ఈ పరిస్థితులలో చేయగలిగిందియేమీ లేదు ఈ తగాదాలన్నిటి సమగ్రమైన విషయమున నిర్ణయించుభారము వర్కింగ్ కమిటీపైబడినది చాలా ఎన్నికలను త్వరలో ముగించు అవకాశము పూర్తిగా [illegible] దానికి వీలులేదు.

పోహాంగ్ వద్ద తీవ్ర యుద్ధం

టోక్యో, ఆగస్టు 30 కొరియా తూర్పుతీరంలో అతి ప్రధానమయిన పోహాంగ్ దగ్గర జరిగే పోరాటంలో అమెరికన్ టాంకులు, సేనలు ప్రవేశించినప్పటికీ పరిస్థితుల తీవ్రత ఇంకా తగ్గలేదు పోహాంగ్ పడిపోయినదంటే దానికి కేసూకీ మధ్యలో ఉన్న మిత్రరాజ్య దళాలుకూడా ఉపసంహరించుకోవలసి వచ్చి, కేసూ నగరానికి తూర్పుగా ప్రమాదం ఏర్పడుతుంది

కేసూ-పోహాంగ్ రోడ్డుమీద పోహాంగుకి నైరృతిగా 8 మైళ్ళ దూరంలో ఉత్తరకొరియా సేనలు నిన్న కలిగించిన అటంకాన్ని అమెరికనుబలాలు ఈ పేళ తొలగించివని నిన్న ఉత్తరకొరియా సైదళాలు కొన్ని పోహాంగ్‌లో ప్రవేశించగా, మిత్రబలాలు తరిమి కొట్టినట్లు తెలుస్తున్నది

అయితే ఈ రంగంలో శత్రువులకు ఆకే బలం లేనందువల్ల తాత్కాలికంగా విజయం లభించినా, దానిని ఉపయోగించుకొని తొ ముకుపట్టే ప్రోసుకులేదని భావించబడుతున్నది

పోహాంగ్ సమీపంలో ఉన్న క్యోంజు ఆక్రమించుకోవటానికి ప్రయత్నిస్తున్న దక్షిణకొరియా పటాలం నిన్నరాత్రి కమ్యూనిస్టు ఒత్తిడికి 400 గజాలు వెనక్కు తగ్గింది.

సీగ్యాంగ్ రంగంలో పోరాడుతున్న దక్షిణకొరియా 6వ పటాలం ప్రత్యాహారాన్ని కొన్ని ఉపసంహారాలు జరిపి, తమ శ్రేణులలో జొరబడ్డ కమ్యూనిస్టులవల్ల ప్రమాదంలేకుండా చేసుకున్నది. నిన్నరాత్రి జరిగిన ఒక దాడినికూడా తిప్పికొట్టినది

మధ్యరంగంలో, యోంగ్సాన్ ప్రాంతంలో నక్టాంగ్ నదిని దాటడానికి కమ్యూనిస్టులు చేసిన మూడు ప్రయత్నాలను అమెరికన్ 2వ పదాతిదళం అరికట్టింది.

దక్షిణరంగంలో హామాన్ ప్రాంతంలో (ఇది మాసాన్ రేవుకి 9 మైళ్ళదూరంలో ఉన్నది) శత్రువులు అక్రమించుకున్న 800 గజాల భూభాగాన్ని విడిపించటానికి అమెరికన్ సేనలు ఈపేళ ఎదురుదాడి యిస్తున్నవి.

మధ్యరంగంలో నిన్నరాత్రి కొందరు ఉత్తరకొరియన్ సైనికులు అమెరికన్ సేనల వెనకకు చేరి చీకాకు పరుస్తున్నారు

అమెరికన్ విమానాలు శత్రుస్థావరాల మీదా, ప్రాంతాలమీదా నిరంతరం దాడులు జరుపుతున్నవి నిన్న అవి చేసిన దాడిలో 18 శత్రువుల టాంకులు, 9 మోటార్లు, 85 ట్రక్కులు, 5 రైలింజన్లు, 16 వాగన్లు, 3 వంతెనలు, 81 భవనాలు, 4 సప్లయి గిడ్డంగులు, ఒక విద్యుచ్ఛక్తి కేంద్రం, ఒక విమానాల హాంగర్ నాశనమైనవి. 10 టాంకులు, 29 ట్రక్కులు, 8 కార్లు, ఒక రైలింజన్, 46 భవనాలు, 15 వంతెనలు, 8 హాంగర్లు దెబ్బతిన్నవి

దక్షిణతీరంలో ఉన్న టాంగ్‌యాంగ్ దగ్గర సోమవారంనాడు అమెరికన్ సేనలు దిగటంవల్ల, కమ్యూనిస్టులకి అత్యాశ్చర్యం కలిగి, తమలో తాము పోరాడుకుని 60 మందిని చంపుకున్నారని మెకార్థర్ కార్యాలయం నేడు ప్రకటించింది.

వీరాంజనేయస్వామివారి ఆజ్ఞ

భరతఖండములో జాడ్య నివారణ చేయుమని

మానవమునకు శక్యముగాని సర్వజాడ్యములు స్వామివారి మంత్ర భస్మమువలన ఉచితముగా నివారించబడును ఈవఱకు సుమారు లక్షయాభైవేల జనమునకు అనేక జాడ్యములు నివారణ అయినవి స్వామివారివల్ల మాకు కటాక్షించబడిన ప్రత్యక్ష తేజోశక్తివల వీక్షణమాత్రమున నే అనేక జాడ్యములు నివారణ కాగలవు

ప్రతిరోజూ ఉదయము 8 గంటలు మొదలు 11 గంటలవఱకు స్వామివారి మంత్రభస్మము ఇవ్వబడును. పూర్ణానందంపేట కవుతా సుబ్బారావుగారి దేవీభవనములో ఇవ్వబడును. వీరాంజనేయ స్వామివారి ఉపాసకులు

గంటల పంచాంగం

వికృతి సం॥ శ్రావణ బ॥ చవితి
1950 సం॥ ఆగస్టు 31 గురువారం
శు॥ చవితి రా 11-18 శేష పా 6-13 శే వర్జ్యం ఉ 6 54 కు.
బ॥ పంచమి సెప్టెంబరు 1 శుక్రవారం
శు॥ పంచమి రా 1-24 అశ్వ రా 8-47 వర్జ్యం సా 4 31 ల 6 3 కు.

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ శ్రావణ బ॥ చవితి
గురువారం

ఆంధ్ర జిల్లాల్లో పైరుకు నష్టం

—(o)—

ఆహార పదార్థముల అలభ్యత వలన అనేక అవస్థలకు గురియగుచున్న ఆంధ్ర ప్రజానీకమునకు, వర్షాభావమువలన మెట్ట మాగాణిపైరు పూర్తిగ నాశనమైనదని మొన్న మేము ప్రచురించినవార్త ఆందోళన కారకమగుట సహజము. గతవారము "సర్కారు జిల్లాలలో" ఆహారశాఖా మంత్రి పర్యటించిన సందర్భమున ఆయా ప్రాంత ప్రజలు సమర్పించిన విజ్ఞాపనలను పరిశీలించిన, చెన్న రాజధానికి ధాన్యాగారముగ నుంటున్న కృష్ణా, గోదావరి జిల్లాలందె ప్రజలు ఆహారధాన్యము లభింపక అవస్థలు పడుచున్నట్లు స్పష్టమగును. అయినప్పటికిని ఆహార శాఖామంత్రి విజ్ఞప్తిని పాలించి తమవద్దనున్న కొద్ది మిగులు ధాన్యమునుకూడ ప్రభుత్వ అధికారుల స్వాధీనము చేసిరి.

అకాలములో వర్షించుటవలన మాగాణి ప్రాంతమునందు నారు పోయుట జరిగి తరువాత అవసరమైనపుడు వర్షములేని కారణమున 'మొక్క' ఎండిపోవుట సంభవించినట్లు మొన్న ప్రకటించిన వార్తలు తెలుపుచున్నవి. తిరిగి నారుపోసి మొదటినుండి వ్యవసాయ పనులు ప్రారంభింపదలచినను నారు పోయుటకు అవసరమైన ధాన్యము కూడ కొన్ని ప్రాంతములందు లేనట్లు తెలియుచున్నది. ఈ పరిస్థితులలో వ్యవసాయశాఖవారు పైరుకుపట్టిన తెగుళ్లను, నిర్మూలించుటకు తక్షణము చర్యతీసుకొనుటేగాక, నారు పోయుటకు సైతము ధాన్యము లభింపని ప్రాంతములందు రైతులకు విత్తనమును సప్లయి చేయవలసియున్నది. వ్యవసాయశాఖవారు ఈ బాధ్యతను వహింపకున్న విత్తనము ధర విపరీతముగ పెరిగిపోవుట సామాన్య రైతులు అందువలన ఈ సంవత్సరము వ్యవసాయ పనులు సాగించుట అసాధ్యమగును.

ఈ సంవత్సరమె ఆహారధాన్యము ఇంత అలభ్యముగనుండ రాబోవు సంవత్సరము పైరు పరిస్థితులిట్లుండి, ఇంకను దారుణముగ నుండునను భయముతో రాబోవు సంవత్సరము రైతులు తమవద్ద కొంత మిగులు ధాన్యమున్నను ప్రభుత్వ పరము చేయక పోవచ్చును. ప్రభుత్వము వెంటనే పైరుల ప్రస్తుత పరిస్థితిని వ్యవసాయ శాఖోద్యోగులచే పరిశీలింపచేయించి, నారు ఎండిపోయిన ప్రాంతములందు తిరిగి నాటువేయుటకు అనుకూలమైన పరిస్థితులు కల్పింపవలెను. అట్లె పైరుకుపట్టిన తెగుళ్లను నిర్మూలించుటకును ప్రభుత్వము వెంటనే చర్యతీసుకొనవలెను. ఈ లోపున ఆ ప్రాంతమునందు ధాన్యసేకరణను ఆపుచేయుటకూడ అవసరము.

ఇప్పటి ఆం॥ రా॥ కాం॥ సంఘం మంగళవారంతో రద్దయినట్లే

కాంగ్రెసు నియమావళి వేత్తల వ్యాఖ్యానం

చెన్నపట్నం, ఆగస్టు 29: 27 వ తేదీన అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారితో, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఎన్ జి రంగాగారు మాట్లాడిన ఫలితముగా నాసిక్ కాంగ్రెసుకు పోటీ లేకుండా ఎన్నుకోబడిన దాదాపు 40 మంది ప్రతినిధులు నేడు విజయవాడలో సమావేశమగుటతో, ఇప్పటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము, అనగా, అధ్యక్షు, కార్యదర్శులూ, కార్యవర్గమూ, సర్వసభ్య సమావేశము సహితముగా యావత్తు నిర్వహణయూ స్తంభించి ఆసంఘము రద్దయినట్లేనని కాంగ్రెసు నియమ నిబంధనలు బాగా తెలిసినవారు చెప్పుచున్నారు. కాంగ్రెసు నియమావళి ప్రకారం నాసిక్ కాంగ్రెసుకు ఎన్నుకోబడిన ప్రతినిధులే కాంగ్రెసు అధ్యక్షుని, అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యులను ఎన్నుకొన్న వెంటనే, అదే సమావేశములో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులు మున్నగువారిని ఎన్నుకొనుటకు రాష్ట్ర కాంగ్రెసు సంఘముగా సమావేశముగా మారివావలసి ఉన్నది. కాని ఇప్పుడు రాష్ట్రములో ఎన్నికలు పొంతము కొనందున పూర్తి ప్రతినిధులు ఎన్నుకోబడక పోవుటచే ఇప్పుడా సమావేశమైన ప్రతినిధులు రాష్ట్ర సంఘ సమావేశముగా వ్యవహరించుటలేదు. మొత్తం ప్రతినిధులలో మూడింట రెండుపాళ్లు ప్రతినిధులు ఎన్నుకోబడినగాని ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నుకొనుటకు వీలులేదు. కాని కొత్తప్రతినిధుల సమావేశమనునది జరిగినందువ అది రాష్ట్ర కాంగ్రెసు సమావేశముగా మారినను మారకపోయినను పాతసంఘము మటుకు ఇక లేనట్లే భావించవలెనని వ్యాఖ్యాతలు చెప్పుచున్నారు.

అయితే ఆచారప్రకారము కొత్తసంఘము ఏర్పడేవరకు పాత సంఘము హయాంలో ఉండి, ఛార్జి వప్పగింత పెట్టడం అనేది ఉన్నందున అంతవరకు ఇప్పటి సంఘమే వ్యవహరించునని చెప్పి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ పరిపాలకులు అ భా. కాంగ్రెసు నియమావళి 12 (బి) నిబంధనపై వ్యాఖ్యాతలు చెప్పుచు 9 (ఎ) నిబంధనకు ప్రతిగా తెలుపుచున్నారు.

ఉదాహరణకు కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికయు, అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యుల ఎన్నికయు జరిగిన మీదట వారు సమావేశమైనను, కాకపోయినను, పాత ప్రతినిధులు పాత అఖిలభారత కాంగ్రెసు సభ్యులు సమావేశము అగుటకు వీలులేదు. దీనికి తార్కాణగా ఆగస్టు 16 వ తేదీన ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశంలో బెంగాల్‌లోను, మరియొక చోటను పాతప్రతినిధులు చెల్లరని తీర్మానించబడెను.

కనక రాష్ట్ర కాంగ్రెసు సమావేశము కొత్తది తప్ప పాతది జరుగుటకు వీలులేక పోయినను ఇప్పటి అధికారంగల అధ్యక్షులు, కార్యదర్శులు, మున్నగువారు కొత్త అధ్యక్షులు, కార్యదర్శులు మున్నగువారు ఉండవచ్చునా కూడదా అన్న మీమాంస ఉన్నది. పాతసంఘమే లేనప్పుడు, పాతసంఘ అధికారులకు స్థాయి ఎక్కడిది అని వితర్కించుచున్నారు.

9 (ఎ) అఖిలభారత నిబంధనావళి ప్రకారము, వర్కింగు కమిటీ వారి షెడ్యూలు ప్రకారం, సకాలంలో ఎన్నికలు జరుపుకోలేకపోయిన రాష్ట్రకాంగ్రెసు భవితవ్యాన్ని నిర్ణయించవలసినది అ. భా. కాం. వర్కింగు కమిటీయే.

ఇంకా ఆంధ్రరాష్ట్రములో 150 స్థానములు పైగా ప్రతినిధుల ఎన్నికలు జరుగవలసి ఉన్నది వీటిని పురస్కరించుకొనే రాష్ట్ర కాంగ్రెసు నిర్వహణ వివాదాస్పద మైనది. రెండు పార్టీలవారును సమాధానపడినచే ఎన్నికలు జరుపుట అసంభవమని పాటిల్ గారు విస్పష్టముగా చెప్పిఉన్నారు ఇప్పుడు అధికారంలోఉన్న రాష్ట్ర కాంగ్రెసు పరిపాలకులు ఎన్నికలలో పాక్షికముగా ప్రవర్తించిచారని పాటిల్ గారు తమ నివేదికలో తెలిపియున్నారని తెలియుచున్నది.

ఉభయులకు సెప్టెంబరు 8 వ తేదీ లోపల రాజీ సంభవము గానిచో, వర్కింగు కమిటీ వారు కర్తవ్యమును నిర్ణయించవలసి ఉండును.

ఆహారధాన్యాల స్టీమర్లరాక

చెన్నపట్నం, ఆగస్టు 30: విదేశాలనుండి రెండు స్టీమర్లు ఒకటి 2000 టన్నుల గోధుములతోను మరొకటి 2500 టన్నుల గోధుముల తోను యీవారం మదరాసు చేరినవి ఈగోధుములు నగరమునకును అవసర ప్రాంతాలకును సప్లయి అగును.

సింహళం బియ్యం

సింహళ దేశంచేబదులుగా వగ్దానం చేసియున్న 10 వేల టన్నుల బియ్యమును మొదట 9 వేల టన్నులు మదరాసుకు సెప్టెంబరు మొదటి వారంలో చేరవచ్చునని ఎంచబడుచున్నది మిగతా వెయ్యి టన్నులు తరువాత రాగలదు

పశ్చిమ బెంగాల్ అవసేస్టీమరు 6750 టన్నుల జొన్నలతో, సెప్టెంబరు మొదటి వారంలో రావచ్చునని ఊహింపబడుతున్నది.



మావ్ సేటుంగ్ ప్రభుత్వం చైనాకు రావలసిందిగా, పండిట్ నెహ్రూకు ఆహ్వానం పంపినట్టు వార్త.

కృపలానీ-టాండన్‌ల మధ్య తీవ్రపోటీ

1-వ పేజీ తరువాయి

ప్రతినిధులు 115 మందిలోను 88 మంది కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో ఓటు చేశారు ఇక్కడ ఓట్లు కృపలానీ, శంకరరావుదేవ్ గార్ల మధ్య విభజింపబడినవని తెలుస్తున్నది.

కర్నాటక

కర్నాటక రాష్ట్రంలో 68 కాంగ్రెసు ప్రతినిధులలో 61 మంది కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో పాల్గొన్నారు వీరిలో బొంబాయి వ్యవసాయమంత్రి యం పి పాటిల్, కేంద్ర మంత్రి ఆర్. ఆర్. దివాకర్ గార్లుకూడ ఉన్నారు.

మధ్యభారత్

ఈ రాష్ట్రంలోగల 85 ప్రతినిధులలోను 81 మంది కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో ఓటు చేశారు.

మహారాష్ట్ర

ఈ రాష్ట్రంలోని కాంగ్రెసు ప్రతినిధులు నేడు కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో పాల్గొన్నారు కేంద్ర వర్క్సు శాఖామంత్రి ఎన్. వి. గాడ్గిల్ బాలెట్ పెట్టెతీసుకొని నేటి రాత్రి ఢిల్లీ వెళ్లారు

బీరారు

నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధులు 26 గురు కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో ఓటుచేశారు. ఎ ఐ. సి. సి. కి 5 గురు సభ్యులనుకూడ ఎన్నుకొన్నారు

ఢిల్లీ రాష్ట్రం

ఈ రాష్ట్రంలోగల 35 గురు కాంగ్రెస్ ప్రతినిధులలోను 34 గురు అధ్యక్ష ఎన్నికలో పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారమణ్ ఓటింగు నిర్వహించారు

బెంగాలు

పశ్చిమ బెంగాలు రాష్ట్రంలోని 159 కాంగ్రెస్ ప్రతినిధులలోను 154 గురు కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో ఓటు చేశారు. బాలెటు పెట్టె రేపు విమానంలో ఢిల్లీకి పంపబడుతుంది. బెంగాలులోని మొత్తం ప్రతినిధులసంఖ్య 222 ఇందులో 179మందిఎన్నుకోబడినారు. మిగిలినవారి ఎన్నిక సెప్టెంబరు ప్రారంభంలో జరుగుతుంది

హిమాచల ప్రదేశ్

ఈ రాష్ట్రంలో 12 మంది ప్రతినిధులలోను 11 మంది కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో పాల్గొన్నారు.

బొంబాయి

బొంబాయి నగరంలో గల 46 గురు కాంగ్రెసు ప్రతినిధులలోను 45 గురు కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో ఓటు చేశారు వీరిలో ఎస్. కె పాటిల్, కేంద్ర ఆహార మంత్రి కె. ఎం మున్షీ బి జి ఖేర్. మున్నగు వారున్నారు బాలెటు పెట్టె మున్షీ గారితో పాటు రేపు ఢిల్లీ పంప బడుతుంది

ఆంధ్ర, తమిళరాష్ట్రాల ఓట్లపెట్టెలు

చెన్నపట్నం, ఆగస్టు 30: కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలో ఆంధ్రదేశములో పడిన రెండు ఓట్లపెట్టెను, తమిళకాంగ్రెసు ఓట్లపెట్టెనూ అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు కూడా తీసుకవెళ్లుచున్నారు.

మదరాసులో ఓటింగు

తమిళనాడు ప్రతినిధులు నిన్న మధ్యాహ్నం రాజాజీహాలులో కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నుకొనుటకు ఓట్లు దాఖలు చేసిరి పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యం భక్తవత్సలంగారు రిటర్నింగు ఆఫీసరుగా వుండి ఎన్నిక జరిపిరి. మొత్తంమీద 257 ప్రతినిధులు యీ ఓటింగులో పాల్గొన్నారు

ఒక వర్గంవారు దక్షిణాది ఓట్లలో నూటికి 90 ఓట్లు శ్రీ కృపలానిగారికి పడినవని తెలుపగా మరొవర్గ వారు శ్రీటాండన్‌కు 110 ఓట్లు లభించినవని తెలుపుచున్నారు

శ్రీ టాండన్ గెలిచేవార్త

చెన్నపట్నం, ఆగస్టు 30. ఇంతవరకు అన్ని రాష్ట్రాలనంచీ ఢిల్లీలో టాండన్‌వర్గం వారికి చేరిన వార్తలననుసరించి శ్రీ పురుషోత్తమదాసు టాండన్‌గారు 300-400 ఓట్ల మెజారిటీతో గెల్గగలరని మద్రాసునకు ఒక వార్తవచ్చినది. తమిళనాడులో 100 కి 95 పాళ్లు, కర్నాటకమంతయూ, మైసూరులో అధికభాగము, కేరళలో సగము కృపలానీగారికి ఓటుఇచ్చినారని అభిజ్ఞవర్గములలో భావించబడుచున్నది.

ప్రకాశంగారి అభిప్రాయం

(1-వ పేజీ తరువాయి)

తమ అభిప్రాయములను ఒకరికొకరు ఎరుకపరచుకొనిరని తెలియుచున్నది

పట్టాభిగారితో సంభాషణ

కాంగ్రెసు అధ్యక్షులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు నేడు దర్శించి విజయవాడలో జరిగిన సంఘటనలు ఎరుకపరచి కొంతసేపు పరిస్థితులను గూర్చి ఉభయులూ చర్చించుకొనిరి.

కళావర్గంవారి సమాలోచనలు

చెన్నపట్నం, ఆగస్టు 30. అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు ఆంధ్ర ఎన్నికల భవిష్యత్ కర్తవ్యమునుగూర్చి మంత్రులు చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డి, గోపాలరెడ్డి, పోలవార్పు సీతారామరెడ్డి, ఆ యా జిల్లాలలోని ప్రముఖ కాంగ్రెసు వాదులతోను నేడు సమాలోచనలు జరిపిరి. వారివారి అభిప్రాయములను తెలుసుకొనిరి

రాష్ట్రకాంగ్రెసుఎడ ఇంతవరకు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు సమరసభావమును ప్రదర్శించినందున వారి మంచితనమును వినియోగించుకొని రాష్ట్ర కాంగ్రెసువారు ఎట్టి అకృత్యమునకైనను అహాయత్వమునకైనను పరవసకున్నారనియు, అన్యాయములుచేసి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు జోక్యము చేసుకొనుచున్నారని ఆందోళన లేవదీయుట వారికి పరిపాటి అయినదనియు, ఈ ఆఖరు సమావేశములోనైనా వారు తమ వాదమును గూర్చి పట్టుదలగా ఉండనలెనియు చాలామంది కాంగ్రెసువాదులు అభిప్రాయమును వెల్లడించినటుల తెలియుచున్నది.

ఇప్పటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసునున్నడో రద్దు చేసి స్పెషల్ ఆఫీసరును వేసిఉండిన ఇన్నిపాట్లు వచ్చిఉండెడివి కావనియు, ప్రశాంతముగా ఎన్నికలు జరిగిపోయి ఉండెడివనియు, పారి మె తవనమువల్లనే ప్రత్యర్థుల అల్లరి హెచ్చయినదనియు చాలా మంది తెలిపిరని తెలియుచున్నది

వెంకట్రావు గారు వారిని ప్రశాంతముగా నుండవలెననియు, వర్కింగు కమిటీవారు న్యాయము చేయగలరనియు, వెంకట్రావు గారు వారిని సమాధాన పరచినటుల తెలియుచున్నది.

నాదారు - వెంకట్రావు సంప్రదింపులు

చెన్నపట్నం, ఆగస్టు 30 తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ నాడారుగారు నేడు అ. భా. కాంగ్రెసు కార్యదర్శిని దర్శించుటకు రాగానే పత్రికల వారు గాఅధ్యక్షులై ఉండినాట్లుమార్లు అధ్యక్షముగా ఎన్నుకోబడిన మిమ్ములను అభినందింపవనిలేదు" అని వెంకట్రావుగారు ఇవ్వుచు తెలిపిరి. నాడారుగారు చిరునవ్వుతో వారి అభినందనలను స్వీకరించిరి. ఉభయులూ కొంతసేపు సంప్రదింపులు జరిపిరి.

విజయవాడ చర్చలధోరణి: పూర్తి వివరాలు

1-వ పేజీ తరువాయి

తిమ్మారెడ్డి గార్లు చేసిన ప్రకటనలను చూచినతరువాత మరీతీవ్రమైంది. చెన్నపట్నములో జరిగిన ఒప్పందం విజయవాడలో విఘాతముగుటకు ముగ్గురు సమంగానే విచారం వెలిబుచ్చారు ముఖ్యులైనవారు ముగ్గురు ఇంత గాఢంతాపాన్ని వెలిబుచ్చి కూడా రాజీసంప్రతింపులు భగ్నంకాకుండా నిర్వాహింపలేకపోయారా? చెన్నపట్నంలో కుదిరిన ఒడంబడికను ధ్వంసపర్చలేక పోయినారా? అన్న ప్రశ్నలనే ప్రతివారూ అడుగుతున్నారు ఈ ఒడంబడిక భగ్నం కావడానికి కారకులు ఎవరు అన్న ప్రశ్నకు వెంకట్రావు, రంగా, తిమ్మారెడ్డిగార ప్రకటనలు సమాధానం ఇవ్వడంలేదు. రంగా, తిమ్మారెడ్డిగార్లు చెన్నపట్నం ఒడంబడిక భగ్నం కావడానికి వెంకట్రావుగారే బాధ్యులన్నారు. వెంకట్రావుగారు మాత్రం బాధ్యతి ఎవరిదో చెప్పక, ఈ విషాదపరిస్థితికి తాను మాత్రం బాధ్యుడ్ని కానని చెప్పారు.

యథార్థంగా చెన్నపట్నంలో తిమ్మారెడ్డి వెంకట్రావు గార్లకు పోటీలేని ప్రతినిధుల విషయములో ఒప్పందం కుదిరిఉంటే ఆ ఒప్పందాన్ని విజయవాడలో తిరిగి పరిశీలింపవలసిన అవసరం ఎందుకువచ్చిందికి? అట్టి అవసరం ఏర్పడ్డా కుదుర్చుకు నేటప్పుడు అధిగమింప సాధ్యమైన అవరోధాలు పునఃపరిశీలనప్పుడు అధిగమింప వలని గాకపోయినవా? ఈ ప్రశ్నలకు సమాధానాన్నే నేడాంధ్రప్రజానీకము అన్వేషిస్తున్నది. ఈ ప్రశ్నలకే నాయకుల ప్రకటనలు సమాధానం ఇవ్వలేదు

చెన్నపట్నం ఒడంబడికపై సంతకంచేసిన రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. తిమ్మారెడ్డిగారు సంప్రతింపుల వైఫల్యంపై నిన్న చేసిన ప్రకటననుబట్టి కళా వెంకట్రావు, కందుల ఓబులరెడ్డిగార్ల ప్రాతినిధ్యంపై ఇరుపక్షాలూ సమాధానానికి రాలేక పోవడంవల్లనే చెన్నపట్నం ఒప్పందం భగ్నమైనట్లు తెలుస్తున్నది.

ఈ ఇద్దరి ప్రాతినిధ్యంమీదా చెన్నపట్నం ఒడంబడికలో ఉన్న అంశాలను పరిశీలిస్తేగాని ఈ విషయం బోధపడదు వెంకట్రావుగారు తూర్పు గోదావరిజిల్లా ప్రతినిధి. వీరికి పోటీలేదు వీరితోబాటే మరి ఇద్దరుకూడా ఆ జిల్లానుండి పోటీలేని అభ్యర్థులున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ ప్రకటించిన అధికార జాబితాల్ల తెలుస్తున్నది. కాని ఆ జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు వీరు పోటీలేకుండా ఎన్నికైనట్లు లాంఛనంగా ప్రకటించలేదు. ఆ లాంఛన తీరితేగాని ఈ ముగ్గురు ప్రతినిధుల ఎన్నిక ధృవపడదు చెన్నపట్నం ఒడంబడికలో తూర్పు గోదావరి ప్రతినిధులు ముగ్గురు ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటనతో అంగీరించుటకు నిర్ణయమైంది తూర్పు గోదావరిజిల్లా రిటర్నింగ్ ఆఫీసరు విజయవాడ వచ్చి లాంఛనంగా వీరు పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటించిఉంటే వెంకట్రావుగారి ప్రాతినిధ్యం ఒక సమస్య - అయ్యేది గాదు. కేవలం లాంఛనంమీద ఈ సమస్య అపరిష్కారంగా ఉండిపోవడం, అది రాజీ సంప్రతింపులు భగ్నం కావడానికి కారణమవడం - శోచనీయమె.

ఇక కందుల ఓబులరెడ్డిగారి ప్రాతినిధ్యం విషయంలో చెన్నపట్నం ఒడంబడికలో ఖచ్చితంగా ఏమీలేదు ఆ ఒప్పందం జరిగనాటికి కర్నూలు, గుంటూరు ప్రతినిధుల ఎన్నికలు కోర్టువ్యవహారంగా ఉండెను అందువల్ల ఆరెండు జిల్లాలలోనూ పోటీలేకుండా ఎన్నిక అయిన ప్రతినిధుల విషయం ప్రస్తుతం విచారణాంశంగాదు అని తిమ్మారెడ్డి వెంకట్రావుగార్లు అంగీకరించారు. ఓబులరెడ్డిగారు కర్నూలుజిల్లానుండిఎన్నికైనందువారి ప్రాతినిధ్య సమస్య చెన్నపట్నం ఒడంబడిక ప్రకారం ప్రస్తుత విషయంగాదు. కాని కర్నూలు జిల్లా ఎన్నికలపై కోర్టులో పడిన ఇంజంక్షన్ పిటిషన్లను కోర్టువారు త్రోసివేసినారని, కనుక కర్నూలు ప్రతినిధులందర్నీ పోటీలేక ఎన్నికైన అభ్యర్థులుగా అంగీకరించాలని నిన్న ఉదయం రాజీ సంప్రతింపుల్లో పాల్గొన్న రాష్ట్రకాంగ్రెసు ప్రతినిధులు వాదించారనీ, వెంకట్రావుగారు అందుకు సమ్మతింపలేదనీ తెలుస్తున్నది. వెంకట్రావుగారు దీనికి సమ్మతించిఉంటే, రాష్ట్రకాంగ్రెసువారు తూర్పుగోదావరి ఎన్నికలకు సమ్మతించి ఉండేవారేమో

చివరికి వ్యక్తుల ప్రతిష్ఠ, పట్టుదల కారణంగా చెన్నపట్నం ఒడంబడిక భగ్నమైంది అందుకు చెన్నపట్నం ఒప్పందం ప్రకారం ప్రాతినిధ్యం లభించని వారు అందరూ కృషి చేసినట్లు కన్పిస్తుంది. చెన్నపట్నంలో ఒప్పందం కుదుర్చుకోవాలని పట్టుదలగా ఉన్నవారే ఎక్కువగా ఉన్నందువల్ల ఒడంబడిక సాధ్యమైంది. విజయవాడలో ఒప్పందం కూడదనే వారి బలం అధికంగా ఉండటంవల్ల ఒడంబడిక భగ్నమైంది

రాష్ట్రకాంగ్రెసు సభ్యులుగ క్రొత్తగ ఎన్నికైనవారు నిన్న సమావేశమై కాంగ్రెసు అధ్యక్షుని, అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యులను ఎన్నుకొని ఉన్న పక్షంలో పాత రాష్ట్రకాంగ్రెసు సంఘం వానికగ రద్దు అయిఉండేది. అలాంటిది జరుగుతుంటేనే,

కాశేశ్వరరావుగారి సలహాపై నిన్న అనుకున్నట్లు రాష్ట్రకాంగ్రెసు ప్రకారం కాంగ్రెసు అధ్యక్షుని కార్యక్రమం జరుపక, అభ్యుప్రకారం, రంగాగారు మాత్రమే ... వారని తెలియవచ్చింది. కాంగ్రెసు నియమావళి ప్రకారంకూడా ఇలాంటి ... చేసి అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గము విభంపు కాంగ్రెసు సంఘ భవిష్యతును ... వరకూ ఇప్పటి కాంగ్రెసు ... రాష్ట్ర ఉంటుంది అయితే రేపు 3 వ ... కార్యవర్గ సమావేశంలో ఈ వి... స్కారమవుతుంది.

అయితే చెన్నపట్నములో ఒప్పందం ... నపుడు నూతన కాంగ్రెసు ప్రతి... మగుటతో పాత రాష్ట్ర కాంగ్రెసు ... రద్దు అవుతుందను భావము ... సంఘ ప్రతినిధులకు లేకుండెను ... లో కాశేశ్వరరావుగారి వ్యాఖ్య ... గా పోటీలేకుండా ఎన్నికైన ..., విజయవాడ సమావేశమైన క్రొత్త కాం... ఫలితం ఏర్పడినట్లే అవుతుందనీ ... ప్రతినిధులు కాంగ్రెసు సంఘం రద్దయి పో... చి ఈ ఒడంబడికను భగ్నపర... త్నం జరిగినట్లు కొందరు ... లేకుంటే వెంకట్రావు, ఓబులరెడ్డి ... నిస్సంశ ఒక చిక్కు ... పరిణమించవలసిన అవసరం లేదు ... వీరు అంటున్నారు. కళా వెంకట్రావు ప్రాతినిధ్యం విషయంలో ఒక్క రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటనే జరుగవలసి ఉండగా ఓబులరెడ్డిగారి ప్రాతినిధ్యం విషయంలో కర్నూలు ఎన్నికలపై కోర్టులో ... ఉండటమేగాక, తిగాదాల పరి... పాటిల్ గారికి ఈ ఎన్నికలు ... జరుగలేదని అనేక ఆక్షేపణలు చేరియు... కనక నే ఓబులరెడ్డిగారి ప్రాతినిధ్యం ... పూరి సమాధానమే గాక పాటిల్ గారి ... దంకూడా కావల్సిఉంది. వెంకట్రావు ... ప్రాతినిధ్య సమస్య యథార్థానికి రిటర్నింగ్ ఆఫీసర్ లాంఛన ప్రకటనకు మాత్ర... బంధించింది.

ఈ విధంగా చూస్తే రాష్ట్రకాంగ్రెస్ ... అధికారవర్గ భవిష్యత్తును గురించిన ... కనే ఎక్కువగా చెన్నపట్నం ఒ... భగ్నం కావడానికి కారణమేమో ... ఇక్కడ రాజకీయ వర్గాల్లో ప్రబలంగా ... రాజీ సంప్రతింపులు భగ్నం కా... రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి ... సమస్య ప్రధాన కారణంగా ... చ బడుతున్నాయి, క్రొత్తప్రతినిధులు ... మైతే ఇప్పటిరాష్ట్ర కాంగ్రెస్ ... అంతరించే ప్రమాదం ఉందనే భయ... కొంతవరకు కారణమై ఉన్నట్లు ... టున్నారు ఏమైతేనేం తమలో ... ప్రాతినిధ్యం లేనపుడు 40 మంది ప్ర... గా వెళ్లడం ఏమిటని కొందరు ... వల్ల ఇంత ప్రయత్నమూ వృధ... ఇందువల్ల రాష్ట్ర కాంగ్రెస్ ... మే మరికొంతకాలం ఉంటు... పడేవారి తృప్తి సెప్టెంబరు 8 ... కాలం ఉంటుందోచూడాలి ... వారు అంటున్నారు రాష్ట్ర ... ఇంత రగడ కావడానికి బాధ్యు... ఆ వేదానికి సమాధానం లోగడ ... నిర్మాణ కార్యక్రమంలో అఖిల... ఏర్పడిన అవరోధాలను, ఇప్పటి ఆంధ్రరాష్ట్ర సంప్రతింపులు భగ్నం కావడా... ప్రతిబంధకాలు పరిశీలిస్తే స్పష్ట... అది తొలిగేవరకూ రాజీ కుదరద... భావిస్తున్నారు. అవి తొలగుట... అనుమానమే అందర్నీ వేధిస్తున్న...

196 గురు ప్రతినిధులు ... అనే మాత్రమే కాంగ్రెస్ అధ్యక్షుని ... పాల్గొనకతిగారు. అఖిలభారత ... ఇద్దరు కార్యదర్శిగా దాదాపు ... ఎన్నికలో కళా వెంకట్రావుగారు నాసిక్ ... కాంగ్రెస్ ప్రతినిధిగా కూడా ఉండకపోవ... కున్న శ్రీ కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు, ... కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు అయిన ..., సామ్య ప్రతినిధిగా వెళ్లినా ఎ. ఐ సి ... కాంగ్రెస్ గానందున వివయన్నిర్ణయ సభలో ... లేకపోవడం, ప్రకాశం పంతు... రంగాగారు నాసిక్ కాంగ్రెస్‌కు ప్రతినిధిగా ... సభ్యుడు వెళ్ళవలసిరావడం జరిగినందుకు ... చేరినవారందరూ విచారిస్తూనే ... నాయకులూ వీరితోబాటు ... రించడంకంటే ఏమీ చేయలేక ... పరిస్థితి ఇలా ఉన్నందువ ... మన్నట్లే, సంతోషించేవా... రున్నారు. మొత్తంమీద వీరిది అ... వర్గమే! అయినా వారికి పైకి ... ఈ పరిణామాన్ని నివారింపకలిగి... ఉన్నవారికి అగినశక్తి లేకపోవ... రాజకీయాలు ఈ స్థితికి రావడా...

పటేల్‌గారికి ఉభయుల ...

సర్దార్ పటేల్ గారికి ఉభ... కారణం నిన్న నేడు ఆంధ్ర కాంగ్రెస్ ... యత్నాలు భగ్నమైనందుకు వా... ణములను తెలుపుకొనిరని తెలి... రాష్ట్రకాంగ్రెసువారు విజయ... ఆడినమాటను తప్పినంగున ... దని రంగాగారి వ్యతిరేకులూ, ... సమరసభావమును పరిత్యజించిన ... భగ్నమైనదని రాష్ట్ర కాం... తెలుపుకొనిరి.

తిమ్మారెడ్డిగారి ప్ర...

తిమ్మారెడ్డిగారు రాజీ స... భగ్నం కావడంపై ఈ విధ ... టించారు.

"మద్రాసులో ఉభయ పక్ష... రించిన స్పెన్సుకూడా నేడు ... ట్రావుగారికి, వాహా జరిగిన ...

ఆమోదించ బనిక పోవటం విచారకరంగా ఉన్నది. కర్నూలు, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాల సమస్యపై రాజీ భగ్నమైంది. అఖరికి, వివాదాస్పదం కాని జిల్లా ప్రతినిధులకైనా అధ్యక్షుల ఎన్నికలలో పాల్గొన నివ్వాలని రంగాగారు చివ్వరలో సూచించారు కాని దీనికి కూడా వెంకట్రావుగారొప్పుకొనలేదు తూర్పు గోదావరి జిల్లా జాబితాలో వెంకట్రావు గారి పేరు, కర్నూలు జాబితాలో, కందుల ఓబులరెడ్డిగారి పేరు ఉన్నాయి. ఏ జాబితాను వెంకట్రావుగారొప్పుకో లేదు వారు అంగీకరించక పోటంవల్లా, రాష్ట్ర కాంగ్రెసు జిల్లా ఎన్నికోద్యోగుల ప్రకటనను త్రోసివేయుటానికి గాని, ఇంకా ప్రకటించ బడని ఎన్నికోద్యోగుల నిర్ణయాలను తానే చెప్పివెయ్యటానికి గాని ఒప్పుకొనక పోవటం వల్లా,—కళా వెంకట్రావు గారు వివిధజిల్లాల ప్రతినిధులను అధ్యక్ష ఎన్నికలలో పాల్గొన నివ్వలేదు.

కనీసం వివాద రహిత ప్రాంతాల ప్రతినిధులనైనా అధ్యక్ష ఎన్నికలో పాల్గొననిస్తారని ఆఖరినిముషంవరకు ఆశించాము. వంత ఎక్కువ నుండిక అధ్యక్ష ఎన్నిక ఓటు చేసేవాళ్ళను ఇవ్వాలని కూడా గానే వెంకట్రావు గారుకూడా పడుతున్నారను కున్నాము. మాల, విఫలమైనవి"

రంగా-కళా ఉత్తర ప్రత్యుత్తరములు

మా బెజవాడ ప్రత్యేక ప్రతినిధి రంగా-కళా వెంకట్రావుగారలకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు సంభాషణలగూర్చి ఇటుల తెలుపుచున్నాడు:

కళావారిలేఖ

కళా వెంకట్రావుగారు మంగళవారం 1-35 నిముషములకు రంగాగారికి ఒక లేఖనుఅందజేసినటుల రూఢిగా తెలియుచున్నది. మద్రాసులో పోటీలేకుండా జరిగిన ప్రతినిధుల ఎన్నిక సందర్భమున రాష్ట్రకాంగ్రెసు సంఘ ఉపాధ్యక్షులూ, తామూ ఒక ఒప్పందమునకు వచ్చితిమనియు, అయితే విజయవాడలో దానిని పునః చర్చించి ఖరారు చేస్తుకునే వరకు పెట్టుకొంటిమనియు, ఉదయం 9 గంటలనుంచి 1-35 వరకు రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి, ఉపాధ్యక్షులు తామూ చర్చించినను వారు భిన్నమార్గమును అవలంబించుటవలన వ్యవహారము చెడిపోయినదనియు, ఉభయపక్షముల ఒప్పుకున్న నేగాని పోటీలేని ప్రతినిధుల జాబితానైనా పాటిల్ గారు అంగీకరించనని తెలుపుతింటి ఇచ్చిఉన్నారనియు, అందువల్ల ఎన్నికలకు ఓటర్ల జాబితాయే లేదనియు వెంకట్రావుగారు తాము వ్రాసిన లేఖను రంగాగారికి ప్రత్యక్షముగా అందజేసిరి.

రంగాగారి సమాధానం

దానికి రంగాగారొక సమాధానము వ్రాయుచు మద్రాసులో జరిగిన ఒప్పందమును భగ్నపరుచుటకు తమవారు ఎంతమాత్రము కారకులు కారనియు, మద్రాసులో వచ్చిన ఒప్పందమును భిన్నముగా వెంకట్రావుగారు వర్తించినందువలననే ఈ పరిస్థితి ఏర్పడినదనియు, వెంకట్రావుగారు ఇచ్చిన నిర్ణయముతో తాముంగీకరింపజాలమనియు తెలిపినట్లు తెలియుచున్నది.

సంభాషణల స్వరూపం

రంగాగారు గ్రామములో ఉన్నను 1-30 గం ల వరకు చర్చలలో పాల్గొను టకు రాలేదు. రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులు కర్నూలు ప్రతినిధులు ఎన్నికలలో పాల్గొని తీరవలెనని పట్టుపట్టిరి. అ పట్టు తీరక నే తూర్పుగోదావరిలో రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించక పోయినా ముగ్గురు ప్రతినిధులు (వెంకట్రావుగారి సహితముగా) ఎన్నికైనట్లు అంగీకరింతుమనిరి ఒకడూ, ఇద్దరు ప్రతినిధులైతే ఫరవాలేదనియు, జిల్లా అంతటికీ 13 మంది ప్రతినిధులు అనే వర్గంవారు ఒకచోట, కూర్చొని ఎన్నికైనారంటే అంగీకరించ లేమనియు అది క్రమమైన ఎన్నిక గాదనియు, వెంకట్రావుగారు తెలిపిరి. అది క్రమమైన ఎన్నికేనని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి వాదించిరి. ఉభయులూ ఏకీభవింపలేదు. ఇంతలో 1-30 గం. లకు రంగాగారు వచ్చి వివాదమును గూర్చి అడిగి "కర్నూలు కు మీరు ఒప్పుకొండి తూర్పు గోదావరికి మేము ఒప్పుకుంటాము" అని తెలిపిరి. "వా ఒక్క స్థానము నిమిత్తము కర్నూలు జిల్లాను బలిచెయ్యను. నేను అంగీకరించ జాలను" వెంకట్రావుగారు తెలిపిరని తెలియుచున్నది.

దానిపై రంగాగారు ఎన్నిక సమయం దగ్గరకు వచ్చినదనీ, పైకి పోవలెనని అనగా వెంకట్రావుగారు తాము వ్రాసిన లేఖను అందజేసిరి.

రంగాగారు కొంతసేపటికి తమ సమాధానము పంపిరి దానినుసరించి వెంకట్రావుగారి నిర్ణయముతో రంగాగారు అంగీకరించలేరనియు ఎన్నిక నిర్వహించెదరనియు, కర్నూలు, గుంటూరు జిల్లా ప్రతినిధులు పాల్గొందురని యు భావించబడెను.

అంతట వెంకట్రావుగారు ఎన్నికజరుగుటకు వీలులేదనియు, ఒక వేళ ఎన్నిక జరిగినా తాను రిటర్నింగ్ ఆఫీసరును గనుక ఓట్లను లెక్కించరనియు వెంకట్రావుగారు తెలిపిరి.

రాష్ట్ర కాంగ్రెసు వర్గంవారు చాలాసేపు చర్చించుకొని తుదకు ఇద్దరు ఎన్నిక ఆఫీసర్ల ... ప్రతినిధులే ఎన్నికలో పాల్గొనక నిర్ణయించిరి వెంకట్రావుగారు తమ వర్గమువారు చెందిన 30 మంది ఎన్నికలో పాల్గొనరని ప్రకటించిరి.

...భల నిషేధాజ్ఞను ఉల్లంఘించ ప్రయత్నించినబొంబాయిసమ్మెదార్లపైబాష్పవాయుప్రయోగం: 80కిపైగా అరెస్టులు

బొంబాయి, ఆగస్టు 29 పోలీసు కమిషనరు ఉత్తరువు నల్లంఘించి సభ జరుపకృతి ప్రయత్నించి యుండిన 7 వేల బట్టల మిల్లుల సమ్మె దారులను చెదర గొట్టుటకు గాను బొంబాయి పోలీసులు నేటి సాయంకాలము దాదాపు 40 బాష్పవాయు తోటాలు కాల్చిరి.

ఉత్తర బొంబాయిలో కార్మికుల కార్యకలాపములకు కేంద్రమగు కంగర్ మైదానమును పోలీసు ఆక్రమించిరి, బాష్పవాయు దళము, వారును సోషలిస్టుల అధ్వర్యమున మిలు మజ్దూర్ సంఘమువారు జరుప దలచిన సభ ... మగుటకు చాలా కాలము పూర్వమే ... కావిరి సాధారణ సాయంసమయ ... వచ్చువారిపై నిషేధముమేయు ... మైదానములో వేల కొలది ... సమావేశమైరి సాయంత్రం 6 గంటలకు ... వేల మంది సభాసదుల రూపము ... దించ ప్రయత్నించెను వెడలి ... పోలీసులు గావించిన హెచ్చరి ... పోలీసులు బాష్పవాయు ... కాల్చిరి. బాష్పవాయువును ... దళమువారు కొన్ని గజములు ... వెళ్ళగానే 8 వేలమంది పైగా ... నలుమూలలనుండి వచ్చి పోలీసులను ... చుట్టుముట్టుటచేత ... తోటాలను అధికముగా పేల్చ ... తరంగములవలె పొంగి పొరలి ... సమ్మెదారులను, నాగరికులను ... ఖగఖగ లేచు ... బాష్పవాయువును వీక్షించిరి ... మందరు దగ్గరనున్న హైడ్రెంటును ... బాష్పవాయు ప్రయోగమునకు గురి ... తలపై బిల్లలతో నీళ్లు గుమ్మరించిరి

పెద్ద కార్మికుల సమూహమొకటి మైదానము నుండి వెళ్లిపోయి ఒక ఫర్లాంగ్ దూరమున నున్న పెరేలురోడ్డుపై సోషలిస్టు పతాకతో ఆగస్టు 31 వ తేదీ సర్వకార్మికసమ్మెకు అనుకూలముగా నినాదములు గావించుచు ఒక మైలు ఊరేగిరి

బాష్పవాయు ప్రయోగమువల్ల శోషించిన 17 మందిని చికిత్సకై ఆసుపత్రి చేర్చిరి ఒకడు స్పృహ తప్పిపోయెను. సభలు జరుపరాదను ఉత్తరువు నుల్లంఘించిరను కారణమున పోలీసులు వలువురిని కస్టడీలోనికి తీసుకొనిరి సోషలిస్టుల నాయకత్వమున నడుచుచున్న మిల్లు మజ్దూర్ సభ సభ్యులని చెప్పబడుచున్న 7 గురు ప్రివెంటివ్ డిటెన్షను చట్టముక్రింద కస్టడీలోనికి తీసికొనబడిరి పికెటింగు చేసినందుకు, పనులలోనికి వెళ్లుచున్న వారిని అడ్డగించినందులకు యింకా 70 మంది అరెస్టు కాబడిరి.

55 మిల్లుల మూత

నేటిరాత్రి 55 మిల్లులు మూతపడి యుండెను రెండు మిల్లులు మామూలుగా పనిచేయు చుండెను ఒక మిల్లు కొద్దిమంది పనివారితో పని చేయు చుండెను. రాత్రి షిఫ్టులో పని చేయవలసిన దాదాపు 1,20,000 మంది పనివారిలో 2,600 మందిమాత్రము పనిచేసిరి

కాంగ్రెస్‌వాదుల ప్రచారం

రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సంఘము (కాంగ్రెస్) నేడు తమ ప్రచారమును తీవ్రము గావించి నగర పారిశ్రామిక ప్రాంతములలో వేలకొలది కరపత్రములను పంచిపెట్టిరి ఈ సమ్మె న్యాయవిరుద్ధమని ఈ కరపత్రములు తెలిపెను సమ్మెవల్ల తమకు, బట్టల పరిశ్రమకు, దేశమునకు కలుగుచున్న హానినిగూర్చి ఈ కరపత్రములు వివరించెను

కాంగ్రెసు సంఘమువారి ఆదుర్దా

బట్టలమిల్లుల పనివారిసమ్మె ఉపద్రవకరముగా పరిణమించినందులకు బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు నేటి సాయంకాలము అపరిమితమైన ఆదుర్దా వెల్లడించిరి ట్రేడ్ యూనియన్ల ముసుగు వేసికొన్న రాజకీయపక్షముల ప్రోద్బలమువల్ల బట్టలమిల్లుల పనివారు సమ్మె చేయవలసిన ...గైరని, బలవంతమువల్లను, దౌర్జన్యమువల్లను వారు సమ్మె సాగించుచుండిరని సభవారు అభిప్రాయము వెల్లడించిరి

పార్లమెంటు సభ్యుని నిరసన

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. కె. సిధ్వాగారు ఒక ప్రకటన గావించుచు ప్రస్తుతం బొంబాయి బట్టలమిల్లుల పనివారి సమ్మె న్యాయవిరుద్ధమైనది మాత్రమే గాక దేశబద్ధ... దని, బాధ్యతా విరహితమైనదని చెప్పుచున్నారు దేశముయొక్క ఆర్థిక జీవనమును స్తంభింపజేయుటకు ఈ సమ్మెను బుద్ధిపూర్వకముగా సాగించుచుండిరని, ఇది దేశభక్తి ఎంతమాత్రమును కాదని ఆయన చెప్పుచున్నాడు బొంబాయి ప్రభుత్వమువారు కష్టమైన పనిని నిర్వర్తింపవలసి వచ్చెనని ఆయన చెప్పుచు, ఈ విషయములో దృఢమైన అచంచలమైన విధానమును అవలంబించుచున్నందుకు బొంబాయి ప్రభుత్వంవారిని అభినందించుచున్నాడు స్వార్థపరుల స్వార్థపరత్వముతో చెప్పుచున్నమాటలను దేశభక్తిపూరితులగు కార్మికులు మోసపోరాదని శ్రీ సిధ్వాగారు చెప్పుచున్నారు

'ఆగస్టు 31 న సమ్మె చేయవలదు'

కార్మికులకు బొంబాయి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 29 సోషలిస్టులు 31 తేదీన, బొంబాయి నగరపరిశ్రమలలోను, వాణిజ్య సంస్థలలోను పనిపాటలను స్తంభింపచేయు ప్రయత్నమును వమ్ముగావించు దృఢ నిశ్చయమును నేడు బొంబాయి ప్రభుత్వము వారు వెల్లడించిరి సమ్మె చేయవలసినదన పిలుపును తిరస్కరించవలెనని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి జి ఖేర్ గారు అన్ని రకముల పనివారికిని విజ్ఞప్తి గావించి యున్నారు నగర కార్మికులను సోషలిస్టులు యెక్కడికి ఈడ్చుకొని పోవుచున్నారో తెలిసికొనుట కష్టముకాదని, సోషలిస్టుల ఉద్దేశములు, లక్ష్యములు, విధానము కమ్యూనిస్టుల ఉద్దేశ్యాదికముకంటె భిన్నముకాదని శ్రీ ఖేర్ గారు చెప్పుచున్నారు. ఇటీవల కార్మికులస్థితి అభివృద్ధి యయ్యెననుట నిస్సంశయమని ఖేర్ గారు చెప్పుచు కార్మికులను కమ్యూనిస్టుల ... చేయుచున్నవారు యిప్పటికైనను తమ పొరబాటును గ్రహించి, సంఘమునకు తాము చేయుచున్న హానిని గ్రహించి, మన వ్యక్తకల్పితమను ఈ విపత్తును వారించెదరని ఆశించుచున్నారు కార్మికులకు జ్ఞానోదయమగుచున్నట్లు సూచనలు కనిపించుచున్నవని ఆయన చెప్పుచు ప్రతికార్మికుడు తన పనిలో చేరవలెనని కోరుచున్నారు.

5లక్షలమంది సమ్మె

31 తేదీన అన్నిరకముల పనివారగ దాదాపు 5 లక్షల మంది పని చేయుచున్నారు బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు లోబడిన యూనియన్లు రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సంఘము, మునిసిపాలిటీ వారి బస్సు, ట్రాంవే యూనియను ఈ సమ్మెకు ప్రాతికూల్యము వెల్లడించి యున్నారు అనాడు దాదాపు 5 లక్షల మంది సమ్మె చేయుదురని సోషలిస్టుపార్టీ వారు చెప్పిరి అనాడు పోస్టాఫీసుల పని మామూలుగా సాగించవలసినదని తపాలా తంతి శాఖోద్యోగులను పోస్టుమాస్టర్ జనరలు కోరి యున్నాడు

సమ్మెవిరమణకుసోషలిస్టులషరతులు

బొంబాయి, ఆగస్టు 29 బొంబాయి మిల్లు పనివారి సమ్మె అంతము కావలసిన యెడల ప్రభుత్వము రు మిల్లు యజమానులను మిలు మజ్దూర్ సంఘ ప్రతినిధులను ఒక్క చోట చేర్పవలెనని సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అశోక మెహతాగారు పత్రికా ప్రతినిధుల సభలో నేడు చెప్పిరి రాజకీయ ప్రాబల్యము వలన ఈ సూచన గావింపబడెననుట విపరీతమని మెహతా గారనిరి

మిల్లుయజమానులు కార్మికుల ప్రతినిధులతో రాజీ పడుట న్యాయ విరుద్ధము కాదనిరి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రచారమును నిరసించిరి మిల్లుమజ్దూరు సభ కార్మికుల ప్రతినిధి సంస్థ యని ఆయన ఉద్ఘాటించెను 31 తేదీన చేయదలచు చున్న సర్వ కార్మిక సమ్మె న్యాయ సమ్మతమైనదని ఆయన చెప్పెను. శాంతియుతముగా వ్యవహరించు చున్న కార్మికులను అరెస్టు చేసి ప్రివెంటివ్ డిటెన్షను చట్టమును దుర్వినియోగ పరుప వలెనని ప్రభుత్వము వారిని, క్రమశిక్షణతో మెలంగవలెనని కార్మికులను మెహతాగారు హెచ్చరించిరి

ఫార్మోజా సమస్యపై చర్చకు మండలి అంగీకారం

భారతప్రతినిధి ప్రతిపాదించినసవరణకు రష్యా అమెరికాప్రతినిధుల అంగీకారం:

చర్చలలో కమ్యూనిస్టు చైనాకు ఇప్పుడే స్థానం ఇవ్వడానికి సభ్యుల నిరాకరణ

లేక్‌సక్సెస్, ఆగస్టు 29 ఫార్మోజా సమస్యను చర్చించడానికి భద్రతామండలి ఈవేళ రాత్రి అంగీకరించింది. కాని, ఈ విషయం మీద జరగబొయ్యే చర్చలలో పాల్గొనడానికి కమ్యూనిస్టు చైనా ప్రతినిధిని ఇప్పుడిప్పుడే ఆహ్వానించడానికి మాత్రం భద్రతామండలి అంగీకరించలేదు. భద్రతామండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఫార్మోజాపై అమెరికా దురాక్రమణ జరుపుతున్నదని జెప్పి కమ్యూనిస్టుచైనా చేసిన ఫిర్యాదును చర్చనీయాంశ ప్రణాళికలో తాను చేర్చదలచినట్లుగా మండలి అధ్యక్షుడు జాకొబ్ మాలిక్ ప్రకటించాడు

ఫిర్యాదులోంచి దురాక్రమణ అనేమాట తొలగిస్తేనే గాని తాము ఈ విషయం చర్చించడానికి అంగీకరించేదిలేదని అమెరికా ప్రతినిధి వారెన్‌ఆస్టిన్ అన్నాడు.

అసలీ విషయాన్ని చర్చనీయాంశ ప్రణాళికలో చేర్చడానికి వీల్లేదంటూ చైనా జాతీయ ప్రతినిధి బల్లగుద్ది వాదించాడు. ఫార్మోసాలో అమెరికా దురాక్రమణ జరుపుతున్నట్టు జాడలు తమకు ఎక్కడా కన్పించలేదనీ, ... చేతి కీలుబొమ్మల వ్యర్థప్రలాపాలను భద్రతామండలి లక్ష్యపెట్టకూడదనీ చైనా జాతీయ ప్రతినిధి అన్నాడు

జాకబ్ మాలిక్ భద్రతామండలి అధ్యక్షుని హోదాలోగాక రష్యా ప్రతినిధిగా మాట్లాడుతూ, తాను చెప్పుతున్నప్పుడు ఫార్మోజాపై అమెరికా సాయుధసైన్యాలు జరిపిన దురాక్రమణ గురించేగాని మరో విషయం దేన్నిగురించీకాదనీ ఫార్మోసా చైనాలో అంతర్భాగం అనే విషయాన్ని ధ్రువపర్చడానికి ఇప్పుడు వేరేగా తగా అంతర్జాతీయ ఒడంబడిక లేవీ చేసుకోనవసరంలేదనీ, ఈ విషయాన్ని నిరూపించడానికి ఇదివరకు ఉన్న అంతర్జాతీయ ఒడంబడికలు చాలుననీ అన్నాడు.

పాట్స్‌డామ్ ఒడంబడికలోను జపాను శరణాగతిపత్రంలోనూ ఈ సంగతి అనుమానరహితంగా పేర్కొనబడింది అని మాలిక్ అన్నాడు. అంతకుముందు బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ మాట్లాడుతూ చర్చనీయాంశ ప్రణాళికలో ఈ ఫిర్యాదును చేర్చేముందు అమెరికా ప్రతినిధి కోరిన విధంగా ఫిర్యాదులోని మాటలను సవరించాలని అన్నాడు.

బి. ఎన్ రావుగారు మాట్లాడుతూ ఫార్మోజా సమస్యను చర్చనీయాంశ ప్రణాళికలో చేర్చవలసిందేననీ కాని ఫిర్యాదులోని "దురాక్రమణ" అన్న పదం తొలగించి వేసి, "ఫార్మోజాపై సాయుధ సైన్యాలు దాడిజరిపినట్లుగా కమ్యూనిస్టు చైనాచేసిన ఫిర్యాదు" అంటూశీర్షికను సవరించాలనీ, ప్రతిపాదన చేశాడు.

ఈ మార్పులకు వారెన్ ఆస్టిన్నూ రష్యా ప్రతినిధి జాకబ్ మాలిక్‌కూడా అంగీకరించారు ఆతర్వాత మంచూరియాపై అమెరికన్‌విమానాలు దాడి చేసినవని చెబుతూ కమ్యూనిస్టు చైనాచేసిన మరో ఫిర్యాదును కూడా చర్చనీయాంశ ప్రణాళికలో చేరుస్తారని జాకబ్ మాలిక్ అన్నాడు. ఈ ఫిర్యాదును పరిశీలించడానికి తనకు వ్యవధిలేక పోయిందని కనుక దాన్ని చర్చనీయాంశ ప్రణాళికలో చేర్చాలా వద్దా అన్నవిషయాన్ని ప్రస్తుతానికివాయిదా వేయవలసిందనీ, బ్రిటిష్‌ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ కోరాడు అంతట మాలిక్ దానికి అంగీకరిస్తూ మరుసటిసమావేశంలో దీన్ని చర్చనీయాంశంగా పెడతానన్నాడు ఫార్మోసా విషయమై చర్చల్లోపాల్గొనేందుకు కమ్యూనిస్టు చైనాప్రతినిధిని ఆహ్వానించాలని చెబుతూ రష్యాప్రతినిధి అంతటఒక తీర్మానాన్ని ప్రతిపాదన చేశాడు. ఈ విషయాన్ని ఆలోచించడానికి ఇంకా సమయం రాలేదనీ, భద్రతామండలి చర్చించవలసిన ప్రధానవిషయం ఇప్పట్లో కొరియాయే అని, వారన్‌ఆస్టిన్ అభ్యంతరం తెలిపాడు. కొరియా రిపబ్లిక్ ప్రతినిధిని ఆహ్వానించనివ్వకుండా మాలిక్ 29 రోజుల బట్టే అడ్డుపడుతున్నాడనీ, కాబట్టి మాలిక్ తన ప్రవర్తనలో ఉన్న అవకతవకలు కొద్ద విచారించుకోవాలనీ అన్నాడు. దానికి మాలిక్ సమాధానం చెబుతూ లేక్‌సక్సెస్‌కు ఉన్న దూరాన్నిబట్టి తాము తేదీని ముందే పెట్టాలని కోరుతున్నాననీ, ఒక అంతర్జాతీయ సమస్యను చర్చించేటప్పుడు ఉభయపక్షాలు వాద ప్రతివాదాలు ఆలకించటం అవసరమనీ అన్నాడు.

ఫార్మోజా సమస్య చర్చకు వచ్చిన తర్వాత కమ్యూనిస్టుచైనా ప్రతినిధిని ఆహ్వానించ వచ్చుననీ, అంతవరకు రష్యా ప్రతిపాదనమీద తాము తటస్థంగా వహిస్తామనీ, బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ అన్నాడు.

అనంతరం రష్యా ప్రతిపాదనను వోటుకు పెట్టగా వీగిపోయింది తీర్మానానికి అనుకూలంగా వోటుచేసిన దేశాలివి —

ఇండియా, యుగోస్లావియా, నార్వే, రష్యా

ప్రతిఘటించిన దేశాలివి —అమెరికా, క్యూబా, ఈక్వెడార్, చైనా, ఫ్రాన్సు, బ్రిటన ; ఈజిప్టులు తటస్థం వహించినై

మెకార్థర్‌కు ట్రూమన్ సందేశం

వాషింగ్‌టన్, ఆగస్టు 29 ఫార్మోజాయెడ అమెరికా ప్రభుత్వ విధానాన్ని విశదీకరిస్తూ, కొరియా యుద్ధనిర్వాహణలో జనరల్ మెకార్థర్ ప్రదర్శిస్తున్న శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూనూ అధ్యక్షుడు ట్రూమన్ జనరల్ మెకార్థర్‌కు ఈ వేళ ఒకసందేశం పంపాడు ఫార్మోజాపై తాను చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవలసిందిగా మెకార్థర్‌కు ఆదేశించడంవల్ల ఆయన మనస్సుకు ఏమైన కష్టం కలిగిఉంటే దాన్ని ఉపశమింపజేసి ఆయన పరువు నిలబెట్టడానికిన్నీ మళ్లీ తప్పుదారిన పడకొద్దని హెచ్చరించడానికిన్నీ ఈ రెండు వుద్దేశాలతో ట్రూమన్ ఈ సందేశం పంపి వుంటాడని విమర్శజ్ఞులు భావిస్తున్నారు ట్రూమన్ పంపిన సందేశం ఇది —ఆగస్టు 27 వ తేదీన అమెరికా ప్రతినిధివర్గ నాయకుడైన వారెన్ ఆస్టిన్‌కు నేను పంపిన లేఖ ప్రతినొకదాన్ని మీ పరిశీలనార్థం దీంతో పంపుతున్నాను ఈ లేఖనూ దాంతోపాటు ట్రిగ్వేలీకి ఆగస్టు 25 వ తేదీన ఆస్టిన్ వ్రాసిన లేఖను రెండు ముందు పెట్టుకొని చదివినట్లయితే, ఫార్మోజా విషయమై మీరు చేసిన ప్రకటనను వుపసంహరించుకోవలసిందిగా ఎందుకు కోరవలసివచ్చిందో మీకు సులభంగా బోధపడగలదు

కొరియా యుద్ధం గురించి మీతో సంప్రదింపులు జరిపి యుద్ధరంగాలను స్వయంగా పరీక్షించివచ్చిన జనరల్ కాలిన్సు అడ్మిరల్ షెర్మన్లు మీ నాయకత్వాన్ని చాలా పొగుడుతూ యుద్ధనిర్వాహణంగురించి సంతృప్తికరమైన నివేదికలు నాకు సమర్పించారు"

విరాళములపై ఆదాయపన్ను మినహాయింపు

గౌహతి, ఆగస్టు 29 అస్సాం గవర్నర్, భూకంపబాధితుల సహాయనిధికి, పంపే విరాళములపై ఆదాయపుపన్ను తొలగింపబడింది ఈ విషయం తెలుపుతూ సర్దార్ పటేల్ అస్సాం ప్రభుత్వానికి వర్తమానం పంపాడు

తూనిక పద్ధతిని రేషను కొన్నాళ్లవరకు వాయిదా

చెన్నపట్నం ఆగస్టు 30 చెన్నపురిలో రేషను వస్తువులను తూనిక పద్ధతిని సెప్టెంబరు 8 వ తేదీనుండి సరఫరా చేయుటకు ప్రభుత్వము నిశ్చయించియుండినది నగరములోగల దాదాపు వెయ్యి రేషను అంగళ్లవారికి సరియైన తూనిక సాధనములు సప్లయియగుట సులభ సాధ్యముగానుండని కారణమున తూనిక పద్ధతి అమలుపరచే ఏర్పాటు ప్రస్తుతం కొన్నాళ్లవరకు వాయిదా పడునని తెలుస్తున్నది

సెప్టెంబరు 8 వ తేదీనుండి మదరాసు నగరంలో మాత్రం రేషను తూకం వేసి యిచ్చే పద్ధతి తాత్కాలికంగా అనుసరింపబడును. ... యిందువల్ల చిక్కులుంటాయనేది యు.ఎస్ వారు చెప్పినందున, యితర రాష్ట్రములలో వలెనే యిచ్చటకూడా యీ పద్ధతి అనుసరింప దలచితిమనియు మంత్రి [illegible] గారు నేడు పత్రికా విలేఖరులకు తెలిపిరి

తూకం వేసియిస్తే 9 పడుల బియ్యంలో 6 ఔన్సులు తగ్గుననీ ఒకరు సూచించి, యిందువల్ల ప్రజలకు రేషను యింకను తగ్గిపోదాయని అడుగ, అందుకే యీ పద్ధతిని తాత్కాలికంగా అనుసరించి చూచుచున్నామనిరి

ఘోరప్మైసభ అస్సాంలో ప...

దిబ్రుఘర్ జలమయం

గౌహతి, ఆగస్టు 29 బ్రహ్మపుత్ర ప్రవహించడం మూలంగా దిబ్రుఘర్ ప్రమాదపరిస్థితి యేర్పడింది పట్టణం చుట్టూవున్న గట్టు తెంచుకొని, విపరీతమైన వేగంతో నది ప్రవహిస్తూ వుండగా ఈ ఉదయం 9-30 కి దిబ్రుఘర్ భూకంపతాకిడి తగిలింది.

ఈ నది ప్రవాహ వేగానికి తాళలేక, కడచిన 48 గంటల్లోనూ, ప్రవాహం ఒరిపిడి తగిలినచోట్ల భూమి పెద్దపెద్ద అండలండలుగా విరిగిపడిపోతున్నది ఇవాళ, రెండుకోర్టులు ప్రవాహసమీపస్థలాలనుంచి, కొత్త స్థలాలకు మార్చారు కోర్టుభవనాలు, ప్రభుత్వకార్యాలయాలు, ప్రజలయిండ్లు జలమయమైపోయే ప్రమాదస్థితి యేర్పడింది

దిహాంగ్ వరదలు

అచార్ పర్వతప్రాంతాలలోని ప్రధాన కేంద్రమైన పాసిఘాట్ దిహాంగ్‌నదీ ప్రవాహంలో కొట్టుకపోయేటట్లున్నది పట్టణంలోని ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు చేర... వేయబడినట్లు అధి...చిరి పదరు వచ్చింది ఈ నది ...ంచి పెద్ద పొంగి ప్రవహిస్తున్నదు ... ప్రభుత్వభవనాలు, ఒక్కొక్కసదరు మూలంగా కుడిచి పెట్టుకొనివలువు యింకా అదృశమవుతు వే ఉన్నాయి ... కొండజాతి ప్రజల కివాలూరి దిచ్చిన ఖడ్గమృగమొకటి, కా, ఉన్న ఏనుగు ఒకటి ప్రవాహంలో పోయినవి సమీపంలో ఉన్న ...కేంద్రంలో ఉన్న కలపయావత్తు నదిపాలై పోయింది. ప్రవాహ వేగం చాలా హెచ్చుగా ఉండడంవల్ల, ఎవరూ కలపను కొట్టుకపోకుండా అపలేకపోయారు. దిహాంగ్ నదికి ఎగువగా వున్న అటవీ ప్రాంతాలలో, జంతు సంపద పశుసంపద విపరీతంగా నష్టపడి ఉండవచ్చునని అనుకొంటున్నారు.

ప్రకటన
...న్సిపాల్టి, పెద్దాపురం
గవర్నమెంటువారి ... ఎల్ ఎ. డి 12-4-50 ... పెద్దాపురం మున్సి... రం 216 రు గల ... ఈ మున్సి... ఫిన తరగతివారి ... తేదీనుండి ... అప్లికేషన్లు ... వృత్తి పన్నులు

MEDICAL
...PING COUGH complete Rs 4 Diabetes cure 1st 15 Cholera Drops 2 oz Post free, For consum...ness, fits consult Dr ...B A, M T Sc Siddha ...nnanur, M S M

సుబాన్సిరి వరదలవల్ల 500 మంది నష్టం

ఆగస్టు 19 న ఆకస్మికంగా సుబాన్సిరి నది పొంగి ప్రవహించడం ఫలితంగా, ఉత్తర లఖింపూర్‌కు తూర్పుగా ఉన్న వందలాదిగ్రామాలు కొట్టుకొనిపోయినవని, 500 మంది ప్రజలు నీటమునిగి చనిపోయారని, మార్వారీ, వరదబాధితుల సహాయ సంఘ కార్యదర్శి ప్రకటించాడు. ఈయన ఉత్తర లఖింపూరు పరిసర ప్రాంతాలను పర్యటించి, యిప్పుడే తిరిగివచ్చాడు

నిన్న గౌహతి సమీపంలో బ్రహ్మపుత్రా నదిలో 6 శవాలు తేలుతున్నవి చాలా పశుకళేబరాలుగూడ నదిప్రవాహంలో కన్పించాయి. మరికొన్ని కొనఊపిరితో వున్న పశువులుగూడ నదిలో కొట్టుకొని పోతున్నవి. ఇలా ప్రాణంతో కొట్టుకొనిపోతున్న పశువులను కాపాడుటకు విశ్వప్రయత్నం జరుగుతున్నది. ఇంతవరకు తొమ్మిది దున్నలను ఒడ్డుకుచేర్చారు ఇవన్నీ సుబన్సిరి ప్రాంతంనుంచి కొట్టుకొని వస్తున్నవట సుబన్సిరి నదిలో ఇంతవరకు ఒకలక్ష పశువులు చచ్చినట్లు తెలుస్తున్నది

తూర్పు పాకిస్తాన్ ప్రాంతంనుండా, బ్రహ్మపుత్రానదిలో కొట్టుకొని వస్తున్న కలప సేకరించడానికి తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం మోటారు నావలను సన్నద్ధం చేస్తున్నట్లు అనధికార వార్తవల్ల తెలుస్తున్నది అయితే ఈ వార్త యింకా ధృవపడలేదు.

బ్రహ్మపుత్ర 'రిజర్వ్‌ప్రాంతమని' ప్రవాహంలో కొట్టుకొనివస్తున్న కలపను సేకరించేవారంతా ప్రభుత్వానికి 'రాయల్టీలు' చెల్లించాలని అస్సాంప్రభుత్వం ప్రకటించింది.

ప్రభుత్వంతరఫున, వీలైన చోట్లల్లా, ముఖ్యంగా దుబ్రిప్రాంతంలో ప్రవాహంలో వస్తున్న, కలపను సేకరించాలని, జిల్లా అధికారులకు ఉత్తర్వులు వెళ్లాయి దుబ్రి అస్సాం బెంగాల్ సరిహద్దు వాను కొని ఉన్నది. ఈ ప్రాంతానికి అనేకలక్షలటన్నుల దూలాలు దుంగలు, కొట్టుకొనివచ్చాయి. వాటన్నింటిని అవీ, ఒడ్డునపడవేయడం దుస్తరమైంది.

బ్రహ్మాండమైన, దుంగలు, దూలాలు, నీటితో ప్రవహిస్తున్న బ్రహ్మపుత్రానదిని చూస్తే నదీగర్భంలో అక్కడక్కడా, చిన్నచిన్న దీవులేర్పడినవా అన్న భ్రాంతికొల్పుతుంది.

విమానాలద్వారా ఆహారపదార్థాల సప్లయి

భారత విమానదళం, యివాళ, 12000 పౌన్ల బియ్యము, తదితర జీవితావసర వస్తువులను, పాసిఘాట్, సైద్యా, ఆనందబగాన్ మొదలైన ప్రాంతాలలో ప్రజలకు పడవేసినవి ఈ ప్రాంతాలలోనూ, ఉత్తరలఖింపూర్‌లోనూ, యింతవరకూ 50 వేల పౌన్ల ఆహారపదార్థాలను భారత విమానాలు పడవేశాయి

భూకంపపీడిత అస్సాంకు కాశ్మీర్ ధాన్యసహాయం

శ్రీనగర్, ఆగస్టు 29 కాశ్మీర్ ప్రభుత్వం 5 వేల మణుగుల బియ్యాన్ని తక్షణం అస్సాంకుపంపే యేర్పాట్లు చేస్తున్నదని, ప్రధాని షేక్ అబ్దుల్లా ప్రకటించాడు

అస్సాంలో భూకంపంవల్ల నష్టపడినవారికి సహాయపడే నిమిత్తం, కాశ్మీర్ ఒక సహాయ సేకరణసంఘం, జమ్మూలో ఒక సహాయ సేకరణసంఘం నెలకొల్పబడినవి

ఉచితము
మా వాచీలు, 1950 మాడల్
... ప్రజలలో వ్యాప్తి ...కు మేము 1950 సంవత్సరపు వదిహేను క్యాలెండర్లు పంచడానికి నిర్ణయించి యున్నాము అవి ఉచితముగా పొందుటకు నేడే వ్రాయండి.
SWISS WATCH SUPPL...
(A P M) Putlighar, AM...

వివిధ ప్రాంతాలలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

చెన్నపట్నం, ఆగస్టు 29: నేడు దేశంలోని వివిధ రాష్ట్రాలలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరిగినవి. మహారాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షులుగా బి. ఎస్ హీరే తిరిగిఎన్నుకోబడినారు.ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి విశ్వనాథదాస్, కేరళ రాష్ట్ర సంఘానికి కుంబలాత్ శంకుపిళ్లె, కర్నాటక రాష్ట్ర సంఘానికి ఎస్. నిజలింగప్ప గార్లు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

మహారాష్ట్ర

మహారాష్ట్రంలో వారిక్ కాంగ్రెసుకు నూతనంగా ఎన్నుకోబడిన 166 గురు ప్రతినిధులు నేడు సమావేశమై రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి అధ్యక్షులుగా బి ఎస్ హీరేగారిని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఎం ఎ. సిమాలే, శామరావు పాటిల్ గార్లు కార్యదర్శులుగా ఎన్నుకోబడినారు ఇంతే గాక ఎ ఐ సి, సి కి 17 గురు ప్రతినిధులను గూడ ఎన్నుకొన్నారు

ఒరిస్సా

ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెసుసంఘానికి విశ్వనాథదాసుగారు తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు ఎ ఐ సి సి కి 17 గురు సభ్యులుగా ఎన్నుకోబడినారు ఇందులో నిత్యానందకానుంగో, సదాశివత్రిపాఠీ, పవిత్రమోహన్ ప్రధాన్, హరికృష్ణ మెహతాబ్ గార్లు ఉన్నారు

కేరళ

కేరళ రాష్ట్రకాంగ్రెసు సంఘానికి తిరువాన్కూరు కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు కుంబలాత్ శంకుపిళ్లె అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు మొత్తం సభ్యులు 115 లోను 88 మంది హాజరయ్యారు ఎ ఐ సి సి కి 14 గురు సభ్యులను ఎన్నుకొన్నారు

కర్నాటక

ఈ రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి అధ్యక్షులుగా ఎస్ నిజలింగప్పగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు ఎ ఐ సి సి కి 8 మంది సభ్యులు ఎన్నుకోబడినారు.

మైసూరు

ఈ రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి అధ్యక్షులుగా కె హనుమంతయ్యగారు ఎన్నుకోబడినారు ఇతనికి 45 ఓట్లు, యితని ప్రత్యర్థి కెంచెప్పకు 14 ఓట్లు వచ్చినవి ఎ. ఐ సి సి కి 9 మంది సభ్యులు ఎన్నుకోబడినారు వీరిపేర్లు ఎ. జి. బందేగౌడ, కె సి రెడ్డి, ఎస్ చెన్నయ్య కె హనుమంతయ్య హెచ్ సరసయ్య, ఎ జి రామచంద్రరావు, హెచ్ రుద్రప్ప, ఎన్ సిద్ధవీరప్ప, టి సుబ్రహ్మణ్యం.

బీహారు

బీహారు రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు భారత కార్మికమంత్రి జగజీవన్‌రామ్ గారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర సంఘ అధ్యక్షులుగా బీహారు శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లక్ష్మీనారాయణ్ సధాంసుగారిని ఎన్నుకొన్నారు

సధాంసుగారే గాక అధ్యక్షపదవికి పోటీ చేయదలచిన అభ్యర్థులు యింకా ముగురు ఉన్నారు అయితే లక్ష్మీనారాయణ సధాంసు గారు ముఖ్యమంత్రి ఉపముఖ్య మంత్రులు అంగీకరించిన అభ్యర్థి అనీ, వీరిని ఎన్నుకొనవలసిందనీ రెవెన్యూ మంత్రి కృష్ణ బల్లభ సహాయ్‌గారు ఒకతీర్మానం ప్రతిపాదించారు. కాంగ్రెస్ ప్రతినిధులు యీ తీర్మానంపై తమ అభిప్రాయ మివ్వవలసిందిగా కోరబడినారు

తీర్మానం ప్రతిపాదింపబడిన వెంటనే, యిది అక్రమమనీ ప్రజాస్వామిక పద్ధతి కాదనీ కొంతమంది ప్రతినిధులు గోలచేశారు. ఈ పద్ధతి నియమ విరుద్ధమైనదన్న వారిలో అధ్యక్ష పదవికి పోటీ చేయనున్న అభ్యర్థి మహామాయప్రసాద్ సిన్హా, ఇరిగేషన్ శాఖామంత్రి రామ్‌చరిత్రర్ సింహ గారుకూడా ఉన్నారు భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారశాఖ స్టేట్ మంత్రి సత్యనారాయణ్ సిన్హాగారు, తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రజాస్వామికం పేరుతో తీర్మానానికి ఆక్షేపణ తెలుపుతున్న ప్రతినిధులకు, మహాత్మాగాంధి, వర్కింగు కమిటీలోని 4 గురు లేక 5 గురు నామినేటు చేసిన వ్యక్తిని కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోటంఆచారంగా ఉండేదని గుర్తుచేశారు పటేల్ గారు యిక్కడ పోటీ ఉన్నదా లేదా అని తెలుసుకొనటకు నేటి ఉదయం ఢిల్లీనుండి టెలిఫోన్ చేశారనీ, కాంగ్రెస్‌వాదులలో విభేదాలు రావనీ, పోటీలేని ఎన్నిక జరుగగలదని తాము వారికి చెప్పినాననీ అన్నారు. కాబట్టి బీహారు కాంగ్రెసువాదులు ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నుకొని తాము ఐకమత్యంగానే ఉన్నామని ఋజువు చెయ్యవలసిందన్నారు అనంతరం 'చేతులెత్తే' పద్ధతిమీద తీర్మానంపై ఓటింగు జరిగింది ఈపద్ధతికి కొంతమంది అసమ్మతి తెలియజేసి తమ సూచన అమోదించబడక పోవుటచే సభాస్థలినుండి బయటకు వెళ్లిపోయారు.

అస్సాం

అస్సాం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సిద్ధినాథ శర్మగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు ఈయనతో పోటీ చేసిన రోహిణీకుమార్ చౌదరికంటే యితనికి 44 ఓట్లు ఎక్కువ వచ్చినవి

మహాకోసల్

మహాకోసల రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సేట్ గోవిందదాస్ గారు ఎన్నుకోబడినారు ఈయనకు 100 ఓట్లు, యీయన ప్రత్యర్థి కాశీ ప్రసాద్ పాండేకు 19 ఓట్లు వచ్చినవి గోవిందదాస్ యీపదవికి ఎన్నుకోబడటం యిది నాలుగవసారి ఇక్కడనుండి ఎ ఐ సి సి కి 16 గురు సభ్యులు ఎన్నుకోబడినారు

మధ్యభారత్

ఇండోర్ కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు నందాలాల్ జోషి గారు, మధ్యభారత రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు ఈయనకు 48 ఓట్లు, యీయన ప్రత్యర్థి వి పరాశర్‌కు 88 ఓట్లు వచ్చినవి

రాజపుటానా

రాజపుటానా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జైనారాయణ్ వ్యాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు

పంజాబ్

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ ప్రతాపసింగ్ కిరన్ పోటీలేకుండా ఎన్నుకోబడినారు లాలా జగత్ నారాయణ్ రామకృష్ణ సంయుక్త కార్యదర్శులుగాను, సర్దార్ హరనంసింగ్ కోశాధికారిగాను ఎన్నుకోబడినారు.

హిమాచల్ ప్రదేశ్

హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పండిట్ పదందేవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు ఇక్కడి నుండి ఎ. ఐ. సి సి కి సభ్యులుగా 5 గురు ఎన్నికైనారు.

హైదరాబాద్‌లో జాగీర్దార్లకు పరిహార నిర్ధారణ సమస్య

సంప్రదింపులకై వి. పి. మీనన్ ప్రయాణం

న్యూఢిల్లీ ఆగస్టు 29 హైదరాబాదు, జాంనగర్ సంస్థానములలో రెండు వారములు పర్యటించుటకుగాను భారత ప్రభుత్వ సంస్థాన శాఖ కార్యదర్శి శ్రీ వి పి మేనన్ గారు రేపు బయలుదేరి వెళ్లుచున్నారు ఆ ప్రదేశములలో శ్రీ మేనన్‌గారు భూమి అమరకపు విధాన మార్పులవల్ల ఉత్పన్నమైన సమస్యలను ఆ సంస్థాన ప్రభుత్వములవారితో చర్చించును మొదట ఆయన హైదరాబాదు వెళ్లి అచ్చట సెప్టెంబరు 5 తేదీవరకు వుండి తరువాత జాంనగర్ వెళ్లును

గత సంవత్సరము స్వాతంత్ర్య దినమునాడు వశపరచుకొనబడిన జాగీరు పరిహారమును నిర్ణయించు సమస్యను శ్రీ మేనన్ గారు హైదరాబాదు ప్రభుత్వంవారితో చర్చించెదరు భారతప్రభుత్వంవారు పోలీసు చర్య ప్రారంభించుటకు 6, 535 గ్రామములు, 25 600 చదరపు మైళ్ళ విస్తీర్ణము గలవి, అనగా సంస్థానములో దాదాపు మూడవవంతు జాగీర్దార్లక్రింద నుండెను జాగీర్దారులకు పోలీసు అధికారములు, న్యాయాధికారములుకూడ నుండెను వారిక్రింద కొంతమంది సైనికులుకూడ నుండిరి సంస్థాన బొక్కసమునకు ద్రవ్యము చెల్లించు బాధ్యత వారికిమీదు లేకుండెను నూతన వ్యవస్థలో జాగీర్దార్ల పరిపాలకుడు జాగీరు గ్రామములన్నిటిని తన చేతిలోనికి తీసికొని హైదరాబాదు జాగీరు పరిపాలనము నంతటిని పునర్నిర్మించెను పరిహారము విషయమై నిర్ణయముజరుగు వరకు జాగీర్దార్లకు తాత్కాలిక అలవెన్సులు ముట్టజెప్పుచున్నారు ఈ అలవెన్సులు వారి ఆదాయములో 100 కి 41 2/3 వంతులనుండి 75 వంతులవరకు నున్నవి

శ్రీ మేనన్ గారు హైదరాబాదునుండి బొంబాయిమీదుగా జామ్‌నగర్ వెళ్లి సెప్టెంబరు 13 న ఢిల్లీ తిరిగి వచ్చెదరు. సౌరాష్ట్రములో గిరాస్‌దారీ విధానమును రద్దుచేయు ఉద్దేశ్యముతో ఆ ప్రభుత్వమువారు భూమి అమరకపు సమస్యనుగూర్చి విచారించుటకు యిదివరకే ఒక సంఘము నేర్పరచియున్నారు

బీహార్ గవర్నర్ విరాళం

పాట్నా, ఆగస్టు 29 భూకంపంలో కష్టనష్టములపాలైనవారిసహాయార్థం బీహార్ గవర్నరు యం యస్ అణే, అస్సాం ప్రభుత్వానికి 1000 రూపాయలు విరాళంగా పంపారు

...ంటూరులో పెరుమాళ్ళ ...మి రెడ్డిగారికి ...ఘనసన్మానం

...పారిశ్రామిక సంస్థల దర్శనంలో ...శ్రమలకు సహాయం చేస్తావ...

గుంటూరు, ఆగస్టు 27 28 వ తేదీల మన ... తెనాలినుండి మద్రాసు ప్రభుత్వ యిద్ ... పరిశ్రామమంత్రి సి. పెరుమాళ్ళుస్వామిని బల ... యీ నగరం విచ్చేశారు ... పరిశ్రామిక డైరెక్టరు యం. ...ము ఉపయో ... విచ్చేశారు. గుంటూరు రింపక తప్పదు. ... దారు, రెండవ్య ... బాలకొందుండి ... రామచంద్రరావు, ... మద్ది ... సుంకుట ... ప్రతిగారికి ... చెప్పుచున్నది.

ఇట్టి పరిస్థితులలో వియట్ మిన్హ్ వారి ప్రాతంభంచెదంను ... చేయ వీలులేదు. ఈ వదంతులకు బలపరుచు ... కొన్ని పత్రములు దొరికినవి. వియట్ నామ్ నాయకులకును, చైనీస్ కమ్యూనిస్టుల ... మధ్యజరిగిన ఒక ఒప్పందము సైగనులో అధికారులు హస్తగతమైనది. గత జూన్ 10 వ తేదీన ఈ ఒడంబడిక జరిగెను. ఉభయులు పరస్పరము సైనిక సహాయము చేసికొనుటకు ఈ ఒడంబడిక ఉద్దేశించుచున్నది 'చైనీస్ వైట్ నామ్ సరిహద్దులో దాడికిని, రక్షణ కును యేర్పాట్లు చేయు సైనిక ఒడంబడిక' అని యీ ఒడంబడిక పిల్వబడుచున్నది. ఈ సరిహద్దు ప్రాంతములపై యుద్ధరైనను దాడిచేసేడల చైనీస్, వైట్ నామ్ ఉభయులు చేరి అదాడిని తిరుగగొట్టవలెనని, యుద్ధము సరిహద్దుకావల జరిగేయెడల ఉభయసేనాధి కారుల ఉత్తరువైనయెడల ఉభయసేనలు సరిహద్దుదాటి వెళ్ళవలెనని ఈ ఒడంబడికనిర్దే శించుచున్నది. అంతర్జాతీయచిక్కులు ఏర్పడకుండా ఘండుటకుగూడ యీ ఒడంబడికలో కట్టుదిట్టములు కలవు. అంతర్జాతీయ తగాదాలు రాకుండా చేయుటకుగాను ఇండో-చైనాలోకి పంపబడు చైనీస్ సేన వైట్ నామ్ చిహ్నము ను ధరించి యున్నట్లు స్వీకరించవలెనని లేదా తామే వాలంటీర్లని చెప్పవలెనని ఒడంబడికలో కలదు. వియట్ మిన్హ్ సేనలకు కూడ ఈ సూత్రము వర్తించును. అవసరమైనయెడల వియట్ మిన్హుకు చైనీస్ మిలటరీ సలహాదార్లను పంపవాగ్దానము గావింపబడెనది.

వియట్ నామ్ వైట్ మిన్హ్ పై దాడిప్రారంభించినట్లయినను, లేదా వైపౌలిన్ తిరుగు బాటు ప్రారంభించినను వియట్ మిన్హుకు సహాయము చేయుటకు చైనీస్ కమ్యూనిస్టు సేన విధిగా ఉండునని ఈ ఒడంబడిక తెలుపుచున్నది.

ఆగ్నేయాసియాకు కామన్వెల్తు సహాయం

ఆదేశాల అనిశ్చిత వైఖరి

లండన్, ఆగస్టు 28 ఆగ్నేయాసియా దేశాలకు 80 లక్షల పౌన్ల ఆర్థిక సహాయాన్ని చేయటానికి కామన్వెల్తు దేశాలనిశ్చయించి, దీని విషయమై చర్చించే నిమిత్తం వచ్చే నెలలో లండన్ లో జరిగే సమావేశానికి రమ్మని ఆదేశాలను ఆహ్వానించినవి. కాని బర్మా, ఇండోనీషియా, సయాము తాము సమావేశానికి రాదలచినదీ, లేనిదీ ఇంతవరకూ తెలియజేయలేదు తమ ప్రభుత్వాలకు ఆహ్వానాలు చిల్లి వచ్చినాని వారి జవాబులుయాత్రం అందలేదని ఆదేశాల రాయబారకార్యాలయం తెలియజేస్తున్నారు.

ఇండో చైనాలోని వియట్నాం, లావోస్, కాంబోడియాలు సమావేశంలో పాల్గొనటానికి అంగీకరించినవి కామన్వెల్తు తరఫు: దక్షిణ ఆఫ్రికా మినహా మిగిలిన దేశాలన్నీ, సమావేశంలో పాల్గొంటవి. ఆగ్నేయాసియాతో సంబంధంగల ఫ్రాన్స్, హాలెండ్ లను కూడా సమావేశానికి ఆహ్వానించాలా అన్న అంశంమీద కామన్వెల్తు ఇంకా ఏమీ నిశ్చయించుకోలేదట్లు తెలుస్తున్నది.

మార్షల్ సహాయానికి ముందు యూరప్ దేశాలకు అమెరికా పంపిన పద్ధతిలో; వాళ్ళకు కావలసిన సహాయాన్ని వివరించమని కోరుతూ ఒక ప్రశ్నావళి సమావేశంలో పాల్గొనే దేశాలన్నిటికీ పంపబడ్డదని తెలుస్తున్నది.

కమ్యూనిస్టులైనాను ఓడించటానికి అమెరికా పథకాలు?

న్యూయార్క్, ఆగస్టు 29 కమ్యూనిస్టు చైనాను ఓడించటానికి అమెరికా పథకాలు వేయుచున్నదనీ, చాంగ్ కైషేకు ఫండ యొ(?)తాని ర్వహణలో ప్రధానస్థానం ఇవ్వబడునుందనీ న్యూయార్క్ టైమ్సు ప్రాసింది ఈ కారణ అమెరికాలోని జాతీయచైనా నాయకుని పల్లింగ్టన్ కూ ద్వారా చాంగ్ ... తెలియజేయన ... మైంది. (యు. పి. ఐ)

వాతవియట్ ...నిస్టుల దాడి

చైనాల మధ్య ఒప్పందము

గ్రీసుకు ఉపద్రవం

గెరిల్లా దళాలకు బల్గేరియా సహాయం

లేక్ సక్సెస్, ఆగస్టు 27: గ్రీసు గెరిల్లాలకు, విధ్వంసక చర్యలు జరిపే వాళ్లకు బల్గేరియా ఇంకా సహాయం చేస్తూనే వున్నదని, ఈ కారణం మూలంగా అది గ్రీసుభద్రతకు ఉపద్రవ కారిగా పరిణమిస్తూనే వున్నదని సమితి నియమించిన బాల్కన్ రాజ్యాల కమిషన్ వారు ఒక నివేదిక సమర్పించారు.

గ్రీసులో తిరిగి పోయిన కలహాలను ప్రకోపింప జేసే పనులను ఏమీ చేయరాదని అన్ని బాల్కన్ రాజ్యాలను సమితి హెచ్చరించాలని సూచిస్తూ, అట్టి రాజ్యాలలో ముఖ్యంగా హెచ్చరింప దగినవి అ బల్గేరియా, అల్బేనియాలని కమిషన్ వారు పేర్కొన్నారు.

గ్రీసులో అధికత్యం కోసం కమ్యూనిస్టు నాయకులు ప్రస్తుతం ఎట్టి ప్రయత్నాలు చేయకుండా వూరుకుంటున్నా, వారి ఉద్యేశ్యాలలో మాత్రం ఎట్టి మార్పులేదు దీనికి కారణం గ్రీసులో ఈ విద్రోహోద్యమ కేంద్రాలను పూర్తిగా కుదుర్చుటంకు పోవడమే నని కమిషన్ వారు భావించారు.

గ్రీసు గెరిల్లాలకు ఆశ్రయసహాయం చేయడం మానినట్లు తేలేవరకు అల్బేనియా, బల్గేరియాలకు ఏ రాజ్యములూ కూడా ఆయుధాలనుగాని, యుద్ధ పరికరాలనుగాని సరఫరా చేయరాదనికూడా ఈ కమిషన్ సూచించింది అంతేగాక అల్బేనియా, బల్గేరియా గ్రీసుల మధ్య రాయబార సంబంధాలు ఏర్పాటట్లు కూడా సమితి చూడవలసి వున్నదని కమిషన్ కోరింది 1949 లో గ్రీసు గెరిల్లాలను తిన సరిహద్దులలోకి యుగోస్లావియా రానీయకం మానినప్పటినుండి గ్రీక్-యుగోస్లావ్ సంబంధాలు బాగానే వున్నాయని కమిషన్ పేర్కొన్నది

గ్రీసుకు, దానికి ఉత్తరంగావున్న ఇతర పొరుగు రాజ్యాలకుమధ్య సరియైన సంబంధాలు ఏర్పడాలంటే ఈ క్రింది వాటికి సమస్యలు పరిష్కారం కావలసి వుంటుందని కమిషన్ స్పష్టం చేసింది.—

(1) ఆ దేశాల్లో వున్న గ్రీసు గెరిల్లాలను నిరాయుధులను చేయ్యాలి వారిని తిరిగి గ్రీసుకు పంపివేయాలి ఈ పనులు అంతర్జాతీయ పర్య వేక్షకులముంగు జరగాలి

(2) గ్రీక్ పసిపిల్లలను ఇచ్చి వేయాలి

(3) గ్రీకు సైనికులను, పౌరులను వదలాలి

(4) సరిహద్దు రక్షణలనుగూర్చి ఒప్పందాలు ఏర్పాటు చేసుకోవాలి

గ్రీసులో నూతన ప్రభుత్వం

లండను, ఆగస్టు 29 సెప్టెంబరు 4 వ గ్రీసు పార్లమెంటు సమావేశమైన ప్పుడు వనిజెలాస్ నూతన ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటించి విశ్వాస ప్రకటన కోరగలుందట.

వివరాలు పక్షనాయకుడి క్రింద ఏర్పాటైన ఈ మంత్రివర్గంలోకి కేటరాత్రి ఆరుగురు సోషలిస్టులు ప్రవేశించారు కిరిలో సోషలిస్టు నాయకుడు పాపండ్రియో కూడా ఉన్నాడు. ఈయన ఉపప్రధాని.

క్రీట్ లో మార్షల్ లా

క్రీట్ లో ఘసులా అనే అందక తెన కాన్ స్టాంటిన్ అనేవాడు ఎత్తుకొని పోయి కొండల్లో దాగున్నాడు. దీని ఫలితంగా క్రీట్ లో ఉభయ కుటుంబాల మధ్యగల విద్వేషాలు ప్రజ్వలించినవి అందుచేత గ్రీసు ప్రధాని అక్కడ మార్షల్ లా అమలు జరిపించాడు

'అన్యాయాన్ని ప్రతిఘటించండి'

అల్పసంఖ్యాకులకు మంత్రి బిశ్వాస్ ఉద్బోధ

బారిసాల్, ఆగస్టు 28 అధికసంఖ్యకులు వున్న ముస్లింలకు మాతృదేశమైనట్టే అల్పసంఖ్యాకులుగా ఉన్న ముస్లింలకు కూడా పాకిస్తాన్ మాతృదేశమే అవుతున్నది. అందువల్ల పాకిస్తాన్ అల్పసంఖ్యాకులు, అధిక సంఖ్యకులకు భయపడిపోవడం పనికిరాదు తమహక్కులకోసం పోరాడాలి మరునటిగిరి, అన్యాయాన్ని ఎదుర్కొవాలి అని భారత అల్పసంఖ్యాక మంత్రి తూర్పు బెంగాలులో పాకిస్తాన్ అల్పసంఖ్యాక మంత్రితో సహాపర్యటిస్తూవున్న సందర్భంలో వాలకాంతి అనే గ్రామంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు

ఇది బారిసాల్ జిల్లాలోవుంది. ఇప్పటికి మూడుకోజులుగ ఇండో పాకిస్తాన్ అల్పసంఖ్యాకమంత్రులు శ్రీ. సి. సి. బిశ్వాస్, డా॥ మాలిక్ లు ఈ జిల్లాలో పర్యటిస్తున్నారు. నిన్న వీరు పాటర్గాం; కౌలాన్కాఠి గ్రామాలలో పర్యటన సలిపారు. వీరితో స్థానిక హిందూ ముస్లిం నాయకులు, బారిసాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సతీన్ సేన్ గార్లు కూడా వున్నారు.

ఈ రెండుచోట్ల బహిరంగసభలు జరిగాయి సభికులు పీరికి సన్మానపత్రాలు సమర్పించారు అందులో వారు చేసిన ప్రశ్నలకు బదులిచ్చిన అనువాదాలకు ఈ మంత్రులిద్దరు ప్రత్యుత్తరా లిచ్చారు

తూర్పు బెంగాలులో పరిస్థితులు చెప్పి, అల్ప సంఖ్యాకులలో కల్గిన భయోత్పాతం మూలంగా చాలామంది ఇక్కడ నుంచి ఇండియాకు తరలి పోవడం జరిగింది ఈ భయోత్పాత కారణాలను తొలగించ డానికే ఢిల్లీ ఒప్పందాన్ని ఇండియా పాకిస్తాన్ లు చేసుకున్నాయని శ్రీ బిశ్వాస్ అన్నారు. అధిక సంఖ్యాకులు తమపట్ల అక్రమంగా ప్రవర్తిస్తే, అల్ప సంఖ్యాకులు పోలీసులకు తెలియచెప్పాలని, వారు రక్షణయిపించకపోతే వారిపై అధికారులకు చెప్పాలని, ఇందుకుతగిన ఏర్పాట్లన్నీ ఢిల్లీ ఒప్పందంలో వున్నాయని ఆయన చెప్పాడు ఢిల్లీ ఒప్పంద అనుబంధంలో అల్పసంఖ్యాకులకు న్యాయం చేకూర్చ డానికి ప్రభుత్వాలు యొట్టి విధాన ... తెప్పుకొండని ఆయన వృసంగేశారు అదీ కాక అల్ప సంఖ్యాకులు, అధిక సంఖ్యాకులు సన్నిహితులు కావడానికి గట్టి ప్రయత్నాలు చేయాలన్నారు గాంధీజీ చెప్పిన మాటలను జ్ఞప్తికించి, ఎట్టి క్రూరునైనా ప్రేమతో జయించవచ్చునని ఆయన అల్ప సంఖ్యాకులకు సలహాయిచ్చారు.

ఎవరో కొందరు ముస్లింలు అక్రమంగా ప్రవర్తించి నంతమాత్రంచేత ముస్లింలంతా ఇంతేనని అల్పసంఖ్యాకులు భావించడం తగదని శ్రీ బిశ్వాస్ హెచ్చరించారు. అట్లాగే హిందువుల విషయంలోకూడా అన్నారు

కమ్యూనిస్టుల ఉరిశిక్షలు

ఆగస్టు 10 వ మిలిటరీ కోర్టువారిచే మరణదండన విధింప బడిన 11మంది కమ్యూనిస్టుల కుమా(?)భిక్షుచర ఖాస్తులు కొట్టి వేయబడినవి వీరు ప్రముఖ గ్రీసునాయకులనూ మిగి రాజ్యాధికారులనూ హత్యచేయ యత్నించారని ఆరోపించ బడింది

"కొరియా సమస్యను మసది గానే భావించాలి"

ప్రజాస్వామిక దేశాలకుగల ప్రమాదం గురించి ఆస్ట్రేలియా ప్రధాని అభిభాషణ

కాన్బరా, ఆగస్టు 28. ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజిస్ నేడు రేడియో ద్వారా ప్రసంగిస్తూ, ప్రతి ఆస్ట్రేలియా పౌరుడూ కొరియా సమస్య తనదిగా భావించాలని హెచ్చరించాడు

మెంజిస్ ఈ విధంగా అన్నాడు:

ప్రమాదం ఎక్కడైనా ఎక్కడైనా తేదీ లేదు కొరియా సంఘర్షణ మారుమూల సరిహద్దుకు సంబంధించిన తగాదాగాదు ప్రజాస్వామిక దేశాలకుగల ప్రమాదంలో ఇదొకభాగం

యూరపులోని పశ్చిమరాజ్యాలకు ప్రబల మైన సైనిక బలాలు భయపెడుతున్నది. ఫ్రాన్సు ఇంకా యుద్ధనష్టంనుంచి కోలుకోలేదు, పైపెచ్చు ఇండోచైనా అంతర్యుద్ధంలో చిక్కుకొని ఉన్నది. బ్రిటను అపారమైన రక్షణ ఖర్చు భరించుతూ అంతర్జాతీయంగా కొలునిలువ తొక్కుకొన యుగ్ని స్తున్నది మూయిజ్ కాలువ ప్రాంతంనుంచి బ్రిటిషువారిని పంపివేయడానికి అంకారణ పాపుతున్నది బ్రిటిషు సైనికులు ఏడాదికి పైగా మలయా కమ్యూనిస్టులతో పోరాటం సాగిస్తున్నారు హాంకాంగు కమ్యూనిస్టులచేత చుట్టుముట్టబడి ఉన్నది. ఇండియా పాకిస్తానులమధ్య సామరస్యం కుదరలేదు, పారోస్తు(?)మీదకి చైనా కమ్యూనిస్టులు కాలుదువ్వుతున్నారు టిబెట్ పర్షియా మొదలైన దేశాలు క్లిష్ట పరిస్థితిలో ఉన్నవి. వీటన్నిటినిబట్టి రాజకీయంగా, సైనికంగా కొన్ని నిర్ణయాలు జరగవలసిఉన్నది. వాటినిక్కడ బహిరంగంగా చర్చించడానికి సమయము రాలేదు.

అంతర్జాతీయ కమ్యూనిజము ప్రజాస్వామిక దేశాలను రకరకాల సంక్షోభ పెట్ట యత్నిస్తున్నది.

నేడు ప్రపంచాన్ని ఎదిరించేది కేవలం కటుతరులవంటి ప్రత్యక్షప్రమాదంకాదు. ఇది ఇంకొవాలా సునిశితమైనది దీనిదాడి ఆధ్యాత్మిక, మానవికాలతో కూడుకొన్నది.

ఆస్ట్రేలియా యుద్ధయత్నానికి దిగినేఉత్పత్తితగ్గి, అభివృద్ధినిలచిపోయి, ద్రవ్యోల్బణం హెచ్చుతుంది ఇది కమ్యూనిస్టులకే అనుకూలం. కాక ఆస్ట్రేలియా మూడువిధులు నిర్వర్తించాలి ప్రజాజీవన ప్రమాణాలు హెచ్చింపచి, అభివృద్ధి సాగించాలి ఉత్పత్తి పెంచి ద్రవ్యోల్బణం తగ్గించాలి; యుద్ధోద్యోగుల్లూ, యుద్ధమన్నారోలా హెచ్చింపి ఏ క్షణాన అయినా యుద్ధానికి సిద్ధంగా ఉండాలి

... ఈవిధంగా విషయాన్ని పక్కంగా ఆలోచేసు కాని, హిందువులు, ముస్లింలు తిరిగి సన్నిహితులు కావాలన్నారు

పాకిస్తాన్ వున్నదంటే, అదిముస్లింలకు ఎట్లామాతృదేశమో అల్పసంఖ్యాకులైన హిందువులకు కూడా అట్లాగే మాతృదేశం అవుతున్నదన్నారు. అదీగాక, భారత స్వాతంత్ర్యం కోసంఎన్నో త్యాగాలుచేసినవాళ్లు, ఇప్పుడు ముస్లింలకు చెందడం అనేగా కనిపిస్తున్నదన్నారు ఇందులవల్లనెమో వారు మైఫ్యాక్టరీ స్థైర్యాన్ని, పురుషకారాన్ని కోల్పొయారని పీకున్నది. వాటినిమాళ్ళతిరిగి సంపాయించాలి మిత్రాబర్కుల కోసం పోరాడాలి అంతేగాని భయపడి పారిపోకూడదు అన్నారు.

శ్రీబిశ్వాసు అనంతరం ఈ సభలో ఉపన్యసిస్తూ డా॥ మాలిక్ పాకిస్తాన్ అల్పసంఖ్యాకులవారిని గట్టి గామందలించారు. ధైర్యము దుండగీండ్రు చేసిన పనికి అధికసంఖ్యాకులంతా బాధ్యులు కావలసి వస్తున్న సంగతిని గ్రహించాలని కోరారు. అల్పసంఖ్యాకులు కూడా తమ కష్టాలను నివారించుకోడానికి ఇండియామీద ఆశలు పెట్టుకోవడం పనికిరాదన్నారు. వీరికోసమని ఇండియా పాకిస్తానులు యుద్ధానికి దిగేందుకు వీలులేదు. అయినప్పటికీన్నీ ఇటు పాకిస్తాన్ గాని, అటు ఇండియా గాని, ఆధ్యాయంలో చాలా భాగం రక్షణ కలాపంక్రింద వెచ్చిస్తున్నాయి యిది ఇట్లా జరగడం మంచిదిగాదు దీన్ని అందరు గుర్తించి సరిగ్గా ప్రవర్తించడం నేర్చుకోవాలి, అని హెచ్చరించారు.

తాత్కాలికంగా మనుష్యులలో నిష్పత్తికరుణాలను తామువసున్నాలులో బలుచుకున్నట్టు కన్పించి నా సత్యాగుణం తగ్గి తీరదన్నారు, ముస్లింలు పాకిస్తానును నిజంగా ప్రేమిస్తూవుంటే, ఈ నాత్విక గుణాన్ని పెంపొందించుకొని, అల్పసంఖ్యాకులను ప్రేమతో చూడాలన్నారు. అప్పుడే వారు పాకిస్తానీ లనిపించుకుంటారని ఆయన స్పష్టం చేశారు

ఢిల్లీ ఒప్పందం చేసుకున్న అనంతరం కూడా హింగువులను ముస్లింలు హింసిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ఇటువంటి చర్యలవల్ల ఎటువంటివిపరిణామం కలుగుతుందో తెలుసుకోవలసిందని ఆయన అధికసంఖ్యాకులను కోరారు ఢిల్లీ ఒప్పందం అనుబంధంప్రకారం ఇటివారిపట్ల తీవ్రచర్యలు తీసుకోబడతాయి. ఈ ఒప్పందం ఒక రెడ్డరు వ్యక్తులు చేసుకొన్న ఒప్పందం కాదు. రెండు దేశాలు ఈ ఒప్పందాన్ని చేసుకున్నాయి ప్రతివ్యక్తి ఆ ఒప్పందాన్ని పాలించాలి. అని హెచ్చరించారు

అనంతరం స్థానిక అల్పసంఖ్యాక నాయకులతో స్థానిక సమస్యలను గూర్చి చర్చించారు సాయంత్రం పందబజార్ కు ప్రయాణమై వెళ్లారు.

విద్యావిధాన పునర్నిర్మాణం

డా॥ జయకర్ సూచనలు

పూనా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

పూనా, ఆగస్టు 28 పూనా విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవ సందర్భంలో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ ఎం ఆర్. జయకర్ భారతీయ సంస్కృతిలోకూడా పట్టాలను ఏర్పాటు చేయాలని సూచించారు భారత సంస్కృతిని గూర్చి పరీక్షలు ఇవ్వాలన్న నిర్బంధాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

ఈ స్నాతకోత్సవంలో 669 మందివిద్యార్థులు పట్టములను పొందారు బొంబాయి గవర్నరు, విశ్వ విద్యాలయం అధ్యక్షులు రాజా మహారాజ్ సింగ్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

భారత సంస్కృతిని బోధించడం అన్నది మన విద్యావిధాన పునర్నిర్మాణానికి ముఖ్యమైన అవసరంగా డా॥ జయకర్ పేర్కొన్నారు, ఇప్పుడుమనం అనుసరిస్తున్న విద్యావిధానంలో ఎన్నో లోపాలు వున్నాయి పునాదులు గట్టిగా లేకపోవడం చేత ప్రతి విద్యార్థి పైకిపోదామని ప్రయత్నం చేయడం జరుగుతున్నది ఇందులో సమర్థతను గూర్చిన ప్రశ్నే లేకుండా వుంది. అందువల్ల అందులో చాలా మంది క్రిందకు దిగజారిపోతున్నారు, ఈ దిగజారడంలో పునాదులు గట్టిగా లేనికారణంగా వాళ్లు పూర్తిగా నాశనమై పోతున్నారు, మళ్లీవాళ్లు ఇక పైకి లేవడం అంటూ జరగడం లేదు అందువల్ల మన విద్యావిధానాన్ని గట్టి పునాదుల మీద పునర్నిర్మించాలి అని ఆయన అన్నారు.

విద్యావిధానాన్ని పునర్నిర్మించడంలో దేశ ఐక్యతను దృష్టిలో వుంచుకోవాలని ఆయన చెప్పారు. ఇందుకు కూడా భారత సంస్కృతిని సరిగ్గా బోధించవలసిన అవసరం వుందన్నారు దేశంలో వివిధమతాలు, వివిధభాషలువున్నా, వీటి అన్నింటికి జనకవున్న సాంస్కృతిక సంపత్తి ఎప్పుడూ ఒక్కటిగానే వుంటున్నది అది విద్యార్థులకు సరిగ్గా అర్థమయ్యేటట్లు చూస్తేనేగాని, జాతియమేదో నిర్మాణానికి పూనుకొనేందుకు వీలుపడదు అని డా॥ జయకర్ స్పష్టం చేసారు దేశంలో ఇతర ప్రాంతాల్లో ఏదో అభివృద్ధిని గూర్చి వారికేమీ తెలియదు. నా రాష్ట్రంకన్నా ఇతరంగా వున్న రాష్ట్రంలో వాఙ్మయం ఎట్లా అభివృద్ధి చెందుతున్నదో వారు తెలియదు నా దేశంలో ఇతర ప్రాంతాలచరిత్రలు ఎట్లావున్నాయో నాకు తెలియదు మళ్లీ నేను చదువుకున్నవాళ్లే నా స్థితే ఇట్లావుంటే, ఇతరులసంగతి చెప్ప నవసరంలేదు అందువల్ల ఈ అన్నివిషయాలు అన్ని విశ్వవిద్యాలయాల్లోను బోధింపబడేటట్లు చూడాలి అప్పుడే విద్యావిధానం ప్రస్ఫుటం అవుతుంది అన్నారు.

జాతీయ విద్యావిధానం ఎట్టి ప్రాతిపదికల మీద నిర్మించబడాలో డా. జయకర్ ఈ సందర్భంలో వివరిస్తూ భారత జాతియొక్క సర్వమైన అవసరాలను మనస్సులో పెట్టుకొని, దేశంలోఅంతా సమగ్రమైన జీవితాన్ని అనుభవించగల విధం, బాధాన్ని సంతరించాలన్నారు. అట్టి విధానాన్ని అమలుజరపడంలో దేశంయొక్క ఆర్థిక, సామాజిక సాంస్కృతిక అవసరాలు గణించి సమాజం అంతను అది ఆధరించుకొనటట్లు చూడాలన్నారు కొత్తరకమైన పౌరుణ్ణి, నవభారత నిర్మాణాన్ని కొనసాగించగల నవపౌరుని సృష్టించగలిగిందిగా వుండాలన్నారు. హైస్కూళ్లలో గాని, కాలేజీలలో గాని, విద్యార్థులకు జాతియైక్యత యొక్కయు, కాల యొక్కయు అవసరాన్ని గూర్చి బోధించడమేగాక, వాటిని ఎట్లా సాధించాలో వారికి తెలియజెప్పాలన్నారు ఇది మన విద్యావిధానానికి ప్రాణంకావాలి దేశంలో అప్పుడే కొంత మంది ఇట్టి ప్రయత్నాలలో నిమగ్నులై వారు అసలు ఇవి విద్యావేత్తలపని. రాజకీయవాదులకు దీన్ని వదిలిపెట్టకూడదు. వారు దీన్ని సవ్యంగా నిర్వహించలేరు అందువల్ల విద్యావేత్తలు ముందుకువచ్చి సర్వమైన కార్యభారాన్ని నిర్వహించాలి అంటూ డా॥ జయకర్ తమ ఉపన్యాసాన్ని ముగించారు.

కాపలావాని హత్య

మదరాసు, ఆగస్టు29 లజూచర్చివద్ద రెంటు ఇన్స్టిలు అస్పత్రి కట్టుచున్న చోట కాపలావాడు నారాయణసింగు అనువానిని (48 సంవత్సరులు) రాత్రి ఎవరో చంపివేసిరి ఉదయం శవ మగుపడెను. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

"కమ్యూనిస్టులను అణచుటకు ప్రజలూ, పోలీసులు కలసి కృషి చేయుచుండుట ప్రశంసనీయం"

నెల్లూరు, గుంటూరు జిల్లాల సంచారానంతరం మంత్రి గోపాలరెడ్డిగారి అభిప్రాయం

చెన్నపట్నం, ఆగస్టు 29 గుంటూరు జిల్లాలో గ్రామ రక్షణసేకముల చేర్పాటుచేసి ప్రజలూ, పోలీసులు కలసి అత్యంత సహకారముతో, కమ్యూనిస్టుల అణచుటకు కృషిచేయుచుండుట యెంతయు ప్రశంసనీయము. ఈ రీతిగా కృషి చేసిన త్వరలో కమ్యూనిస్టు అల్లరులను అణచివేయగల్గను" అని మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో సంచారానంతరం ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి

గోపాలరెడ్డిగారు ఇటుల వివరించిరి- "గుంటూరు నెల్లూరు జిల్లాలలో కమ్యూనిస్టుల ఎదుర్కొనిఉండిన గ్రామాలకు పోయి చూచితిని. నాతో డి. ఐ. జి. కలెక్టరు వుండిరి వారు ప్రజలు ధైర్యముగా కమ్యూనిస్టుల నెదుర్కొనవలసిన అవసరమునుగూర్చి మేము ఉద్బోధించితిమి గ్రామస్థులందరిక్కా గ్రామరక్షణ దళములనేర్పరచి జాగ్రత్తతో తమ గ్రామములను రక్షించుకొనుచున్నారు ఎం ఎస్ పి ఎస్ పి. దళములున్న స్థలములను కూడా చూచితిమి. సాధ్యమైనంతవరకు వారికి ఎన్ని కష్టములున్నను, వారి విధ్యుక్త ధర్మమును వారు నిర్వర్తించు చున్నారు ప్రజలూ, పోలీసు కమ్యూనిస్టుల నణచుటలో పరస్పర సహకారంతో పని చేయుచుండుట సంతోషకరము ఇటుల పనిచేసిన త్వరలో కమ్యూనిస్టులను అణచి వేయగలమని విశ్వాసము నాకు ఉన్నది అరెస్టుఅయిన కమ్యూనిస్టులు, పట్టుబడవలసిన కమ్యూనిస్టులనుగూర్చి ప్రజలు ఉపకరమైన వార్తలను అందించు చున్నారు

అదివరకువలె బందిపోట్లు అరచెణుములకే దాడులలో పాల్గొనుటకు వచ్చుచున్నారు; గ్రామస్థులు ధైర్యంగా ఎదుర్కొనగానే పారిపోయిరి వారందరున్నారు. గ్రామస్థులు, పోలీసులు చేయుచున్న పని ప్రశంసనీయము"

గోపాలరెడ్డిగారికి నల్లనపల్లి తాలూకాలో సంచార స్మారకముగా ఒక బల్లెము బహూకరించబడెను. గోపాలరెడ్డిగారు కనిగిరి, నల్లనపల్లి, వినుకొండ, పల్నాడు, నర్సరావుపేట తాలూకాలలో పర్యటించిరి

గోపాలరెడ్డిగారు కృష్ణాజిల్లాలో కూడా పర్యటించెదరు.



సత్వరంగా సరకుల రవాణాకు ప్రత్యేక సర్వీసులు

యునైటెడ్ కింగ్ డమ్, యూరప్, సింగపూర్, దూరప్రాచ్యం, మధ్యప్రాచ్యం, ఉత్తర, దక్షిణ అమెరికాలకు ప్రత్యేక సర్వీసులు కలవు. అతి పెద్ద కలుపులు కలవు కనుక బరువైన సామగ్రిని 25% తగ్గింపు రేటుకు మేము రవాణా చేస్తాము.

మీ సత్వరావసరాలకు సత్వర రవాణా

FLY BY B·O·A·C

బి.ఓ.ఏ.సి. విమానాలద్వారా సంచరించండి

వివరాలకు అన్ని ప్రధాన నగరాలలోను బి. ఓ. ఏ. సి. వారు నియమించిన ఏజెంట్లనుండి, లేక, బొంబాయి — బి. ఓ. ఏ. సి. తాజ్ మహల్ హోటల్, టెలిఫోన్ 35815; కొలంబో — లేక్ హౌస్ బుక్ షాప్, ... (ట్రాఫిక్ హాండ్లింగ్ ఏజెంట్లు) ... కలకత్తా — బి. ఓ. ఏ. సి. 41 చౌరంగీ, ... టెలిఫోన్ సి. ... 3870 / 8.

MI-61-50

బ్రిటిష్ ఓవర్ సీస్ ఏర్ వేస్ కార్పొరేషన్ తో చేరిన క్వాంటాస్ ఎంపైర్ ఏర్ వేస్, టి.ఎ.ఇ.ఎల్, సౌత్ ఆఫ్రికన్ ఏర్ వేస్, మరియు టాస్మన్ ఎంపైర్ ఏర్ వేస్ లిమిటెడ్.

నరసూస్ కాఫీపొడి

మీ ప్రియమైన పానీయం ఇప్పుడు అన్నిచోట్లా దొరుకును



శ్రేష్ఠమైన ప్లాంటేషన్ పిబెరి, ఎక్స్ట్రా బోల్డు కాఫీ గింజలు

7 పౌనులు, 3 పౌనులు, 1½ పౌ., ½ పౌనుగ

సీలు వేయబడిన గుర్తు డబ్బాలో దొరుకును

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కో., లిమిటెడ్, సేలం

నాణ్యతకు చిహ్నము



అశోకా వనస్పతి

రెండుమార్లు శుద్ధిచేసిన నూనె

అశోకాను ఉపయోగించుట వలన మీ వంట చిక్కులన్నియు తీరును. పైగా, ఇది పోషకకరమైన దగుటచే మీ కుటుంబము నంతకును మేలుచేయును.

తయారు చేసినవారు: ఈస్టు కోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్. తాడేపల్లి: గుంటూరు జిల్లా

హోల్ సెల్లింగ్ ఏజంట్లు:

లాయిడ్స్ ఫిన్ అండ్ కంపెనీ లిమిటెడ్

99, అర్మీనియన్ వీధి, మద్రాసు.

గుంటూరులో పెరుమాళ్ల స్వామిరెడ్డిగారికి విరసన్మానం

పారిశ్రామిక సంస్థల దర్శనం, శ్రామికులకు సహాయం చేస్తామని హామీ

గుంటూరు, ఆగస్టు 27 28 వ తేదీ ఉదయం బెజవాడనుండి మద్రాసు ప్రభుత్వ పరిశ్రామికమంత్రి శ్రీ పెరుమాళ్ళస్వామిరెడ్డిగారు యీ నగరం విచ్చేశారు. వారితో పారిశ్రామిక డైరెక్టరు యం టి రాజాగారు వెంట విచ్చేశారు గుంటూరుజిల్లా కలెక్టరు గారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు రామచంద్రరావు, తాశీల్దారు యం సత్యనారాయణ, మద్ది సుదర్శనం ఉప్పుటూరి వెంకటపున్నయ్య, మొదలగు ప్రముఖులు, మంత్రిగారికి స్వాగతమిచ్చారు.

వెంటనే మంత్రిగారు 28 వ వార్డులో పురపాలక ఆయుర్వేద చికిత్సాలయమునకు ప్రారంభోత్సవము చేశారు. పురపాలకసంఘ సభ్యులు మంత్రిగారికి స్వాగతం పలుకుతూ యిదివరకు పురపాలక సంఘంవారు రెండు ఆయుర్వేదం, ఒకటి యునానీ చికిత్సాలయములను నిర్వహిస్తున్నారని, యిప్పుడు యీ చికిత్సాలయం, వచ్చే సంవత్సరం బ్రాడిపేట-అరండలుపేట ప్రజల సౌకర్యార్థం మరో చికిత్సాలయం స్థాపించుటకు సంకల్పిస్తున్నామని తెలియజేస్తూ ఆరోగ్యమువారు ఆయుర్వేద వైద్యమును ప్రోత్సహించాలని కోరారు.

శ్రీ రాజా నారాయణరావు గారు, పూర్వకాలములో దేశంలో చికిత్సాలయాలు ఏర్పాటయినవో, అప్పుడు అవి రోజులను వచ్చేసుతేవో నిరూపిస్తూ చక్కని ఉపన్యాసమిచ్చినారు.

తదుపరి మంత్రిగారు కస్తూరిబా హరిజన బాలికా పాఠశాలకుపోయి అచ్చటి వారిలో ఉపాహారము చేసుకున్నారు. శ్రీమతి సువందనమ్మగారు మంత్రిగారికి స్వాగతమిచ్చారు. బాలికలు పతాకగీతము పాడారు. శ్రీ రావెల సూర్యనారాయణ గారు పాఠశాలల, వసతిగృహములకు ధన సహాయము చేయాలని కోరారు.

మధ్యాహ్నం మంత్రిగారు కొరదానిక సంఘం వెళ్లి ఉన్నత దంపతులను దర్శించి పారిశ్రామికులు చేశారు. బాలికల గ్రామ్య గానమును కాంతిసేపు విని తదువాతి శ్రీ ప్రహారమునుకు వెళారు. ఇచ్చట మద్ది సుదర్శనంగారు స్వాగతమిచ్చి ఆశ్రమంలో తయారయ్యే చేతిపనులను మంత్రిగారికి చూపించారు. తదువాతి ఖాదీ వస్త్ర జాతుమిలులకు వెళ్ళారు. అచ్చట తయారవుతున్న గోతాలు పరిశీలించి అచ్చటనుండి తూముగుంట్ల వారి తోటలో భారత వాణిజ్యమండలివారు ఏర్పాటుచేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. అచ్చట మండలి తరఫున మంత్రిగారికి ఒక విజ్ఞప్తి సమర్పింపబడింది. అందులో పారిశ్రామికాభ్యుదయ సంబంధించిన అనేక విషయములలో ప్రభుత్వంవారు యీ మండలితో సంప్రదించి, వారి అభిప్రాయములకు తగు విలువను యివ్వుట లేదని పారిశ్రామిక విద్యాలయాలు, టెక్నికల్ కాలేజీలు స్థాపించుట చాల అవసరమని, ఈ జిల్లాలో ఖనిజసంపద విస్తారంగా యున్నదని, అదియంతా వృథగా పోతున్నదని, ప్రభుత్వంపై విమర్శ చేశారు. పొగాకు యిప్పుడు వారి కార్యకలాపాల అభివృద్ధి చెందుతున్నదని, భారతదేశములో సిగరెట్ల యొక్క పొగాకు పండించు యీ జిల్లాలో సిగరెట్ తయారుచేయు ఒక ఫ్యాక్టరీని స్థాపించవలెనని దానికి ప్రభుత్వం పూనుకోవలెనని కోరారు. మంత్రిగారు సమాధానమిస్తూ ఈ జిల్లాలో వివిధ ప్రాంతములలో యే యే ఖనిజసంపదగలదో పరీక్షించుటకు నిపుణులను పంపగలమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు పారిశ్రామికాభివృద్ధికి తగినంత కృషి చేయుచున్నారని అన్నారు. పొగాకు పరిశ్రమను గూర్చి మాట్లాడుతూ, యీ జిల్లాలో వి. ఎస్. కృష్ణ కంపెనీవారికి, గుంటూరు పొగాకు కంపెనీ వారికిని, సిగరెట్లయంత్రాలు మిషనులకొని స్థాపించుటకు ప్రభుత్వంవారు కొంత ధనసహాయము చేశారని, యింకా యిద్దరు వ్యాపారస్థులు యంత్రసామగ్రి దిగుమతిచేసుకొనుటకు పెట్టుకున్న దరఖాస్తును మద్రాసు ప్రభుత్వంవారు సిఫార్సు చేశారని, ఈ జిల్లాలో కొరన్లకు కావలసినంత కోటా సంపాదించకల్గినామని చెప్పినారు.

మన దేశం సత్వరంగా పారిశ్రామికాభివృద్ధి చెందుటకుగాను మద్రాసు ప్రభుత్వం యిన్వెస్టుమెంటు కార్పొరేషను లిమిటెడ్ అనుబంధ వ్యాపార సంస్థను 5 కోట్ల రూపాయల మూలధనముతో రు 1000 షేర్లుగా 20,000 షేర్లుగా విభజించి స్థాపించిందని, పారిశ్రామిక సంస్థలకు అప్పులిచ్చే కార్యక్రమం అప్పుడే ప్రారంభించారని, హేమలతా టెక్స్టైయిల్సు మిల్లుకు అరు లక్షల రూపాయలు అప్పుగా యివ్వబడిందని వెల్లడి చేశారు.

డా॥ రావిపూడి సుబ్బారావుగారు వందనములు సమర్పిస్తూ, గుంటూరు పట్టణంలో గల జొన్నలు బియ్యం మాత్రమే యివ్వబడుచున్నదని, మిగత అరు జొన్నలకు గోధుమ యింకేమి గాని యివ్వబడుట లేదని మంత్రిగారికి నివేదించారు.

తరువాత మున్సిపాలిటీ సంఘ భవనంలో మంత్రిగారికి సన్మానం జరిగింది. శ్రీమతి ఉమామహేశ్వరి నరోజినీదేవి ప్రార్థనగీతంతో సభ ప్రారంభమైంది. పురపాలక సంఘాధ్యక్షులు

దేశీయ, పాశ్చాత్య వైద్యములు

మేళవించాలని సూచన

మదరాసు, ఆగస్టు 29 దేశీయ, పాశ్చాత్య వైద్యవిధానములను మేళవించవలసిన ఆవశ్యకతను గూర్చి సర్ ఎస్ వి రామమూర్తిగారు నిన్న సాయంకాలం దేశీయ వైద్యకళాశాల సంఘప్రారంభోత్సవమున ప్రసంగించు నుడివిరి. డా॥ ఎం. ఆర్ గురుస్వామిగారు అధ్యక్షతవహించిరి. ప్రిన్సిపాలు పరాంకుశంగారు స్వాగతమొసంగిరి. ఇండియాలో ప్రజలు నూటికి 80 గురు మాత్రమే ఇంగ్లీషు వైద్యమును వాడుచున్నారని మిగిలినవారంతా దేశీయవైద్యమును అనుసరించుచున్నట్లు కాన్పించడంతో శ్రీ కృష్ణ కనిపెట్టి పానగల్లు మహారాజాగారు యీ వైద్యవిద్యాశాలను స్థాపించిరి. ఈ కాలేజి వైద్యపరిశోధన కేంద్రము తోడ్పడెను. ఆధునిక యంత్రసామగ్రి సహాయంతో శాస్త్రోపకరణములను వాటి ఉపయోగములను కనిపెట్టవలెను. సమధునిర్ణయ ప్రమాణంనిర్ణయించవలెను.

పాశ్చాత్యవైద్యసహాయంతో దేశీయవైద్యవిజ్ఞానమును మేళవించి ప్రపంచమంతకు ఉపయోగకరమగు పద్ధతి కనిపెట్టాలి. ఆంగ్లవిధానం నేర్చినవారు దేశీయ వైద్యులను అనుమానంతో చూడరాదు. ఈ కాలేజి ప్రాచీన దేశీయ వైద్యవిధానంయొక్క విలువను కాపాడుటకు పాశ్చాత్య వైద్య యందలి నూతనవిధానము అనుకూడ అనుసరించి ఒక క్రొత్త విధానమును తయారు చేయాలి" అని రామమూర్తిగారు తెలిపిరి.

దేశీయవైద్యం బాగా తెలిసినవారు తమ ఔషధముల కల్పన రహస్యములు యితరులకు తెలుపరాదన్న భావం అధికంగా నున్నదని డా॥ గురుస్వామిగారనిరి. ఈ కాలేజి విద్యార్థులు బాగా చదివి, ఎక్కువమంది ఎక్కువ ఘనతతో వృత్తి నవలంబించినచో కాలేజి విశ్వవిద్యాలయమునకు చేర్చుకొన బడగలదని మల్లికార్జునుడుగారు వందనములర్పించుటతో సభ ముగిసెను.

మద్యనేరపు శిక్షలు

ఉద్యోగాలకు మోసం

తిరుపతి, ఆగస్టు 28 స్థానిక సంస్థల ఉద్యోగులు, ఆబ్కారీ నేరాలకు శిక్షలు పడినచో ఉద్యోగంనుండి తొలగింపబడుదురనియు, తిరిగి ప్రభుత్వం అనుమతిలేనిదే స్థానిక సంస్థ ఉద్యోగంలో చేర్చుకొనబడరాదనియు ఉద్యోగ నియమాలలో గలదు.

1937 మద్యనిషేధ చట్టంలో 4,4,ఎ 5,7 సెక్షన్లక్రింద నేరాలు తీవ్రమైన నేరాలుగా ఎంచబడుననియు, ఉద్యోగం తొలగించే నియమం వర్తించు ననియు, ప్రభుత్వంవారు తెలిపిరి. మద్య నేరముల శిక్షలకు విధిగా ఉద్యోగం తొలగించ నవసరం లేదనియు, మొదటిసారి శిక్షపడినచో ఉద్యోగిపరిస్థితులను బట్టి తగు శిక్ష యధికారులు విధించవచ్చును కాని రెండోసారి ఆ నేరానికి శిక్షింపబడినచో ఉద్యోగం నుండి డిస్మిసు చేసి, తిరిగి ప్రభుత్వ అనుమతిలేనిదే ఉద్యోగంయివ్వరాదనియు సూచించిరి (యు ప్రె)

ఉప్పుటూరి వెంకట పున్నయ్యగారు సన్మానపత్రం చదివారు అందులో పురపాలక సంఘం వారికి ఆధునిక శాస్త్ర ప్రకారం చేతిపనులు నేర్పి, నేత, కమ్మరి మొదలగు పనులు నేర్పుటకు విద్యాలయాలు స్థాపించ నవసరం కలదని, ప్రభుత్వంవారు తగిన సహాయం చేయుదురని ఆశిస్తున్నారన్నారు. మంత్రిగారు అట్టి ఉద్దేశ్యమును మెచ్చుకొని ప్రభుత్వంవారు కావలసిన సహాయం తప్పక చేయగలరని హామీ ఇచ్చారు. యం ఎ పలాంగారు వందనములు సమర్పించారు

ఈ ఉదయం మంత్రిగారు హేమలతా టెక్స్టయిల్సు, యూస్టుకోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు, తాడేపల్లి సిమెంటు కంపెనీ చూచి విజయవాడ వెళ్లిరి (స్వ. వి.)

తెనాలికి పెరుమాళ్ల స్వామిరెడ్డిగారిరాక

తెనాలి, ఆగస్టు 27 ఈ నెల 24 వ తేదీన పరిశ్రమల శాఖా మంత్రిని పెరుమాళ్ల స్వామిరెడ్డిగారు తెనాలి వచ్చిరి వారితోకూడ గుంటూరు నరసింహారావు (ఎం ఎల్ ఎ) గారు కూడా కలరు రైల్వే స్టేషన్ వద్ద ఆలపాటి వెంకట రామయ్య, బెజవాడ సీతారామయ్య మొదలగు కాంగ్రెసు నాయకులు, గుంటూరు నుండి జిల్లా బోర్డు అధ్యక్షులు నల్లూరి రాజయ్య చౌదరి, మునిసిపల్ చైర్మన్ ఉప్పుటూరు వెంకట పున్నయ్య, మద్ది సుదర్శనం (ఎం ఎల్ సి) కలెక్టరు యస్ ఆదిశేషు, తెనాలి డిప్యూటీ సూపర్నెంటు, వి బి వేణుగోపాలం, తహసీల్దారు కె బ్యాలా నరసింహం, డిప్యూటీ కలెక్టరు, జిల్లా క్రయ అధికారి జె వెంకటాద్రి, సర్కిలు ఇన్స్పెక్టరు బి వీరాస్వామి నాయుడు గార్లు మొదలగువారు మంత్రిగారికి స్వాగత మొసంగిరి మంత్రిగారు సపరివారంగా తెనాలికి సమీపంలో అంగలకుదురు రోడ్డు ప్రక్కనఆలపాటి వెంకట రామయ్య గారిచే నిర్వహింప బడుచున్న 'మోహన్ ఇండస్ట్రీసు'కు వెళ్లిరి అచ్చట తయారవు పెంకుపరిశ్రమలను చూచిరి. అనంతరం మంత్రిగారి గౌరవార్థం అల్పాహార విందు జరిగినది. విందుకు స్థానిక మునిసిపల్ చైర్మన్ వన్నప నేని వెంకటరావు మొదలగు ప్రముఖులకు విచ్చేసిరి మంత్రిగారు అక్కడి నుండి గుంటూరుకు వెళ్లిరి (స్వ వి)

హైద్రాబాద్‌లో 144 వ సెక్షన్ ఉల్లంఘన: 26 గురు సోషలిస్టులకు కారాగారవాసశిక్షలు

హైదరాబాద్, ఆగస్టు 28 హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు అమలు జరుపబడిన 144 సెక్షను ఉల్లఘిస్తూ గత ఆదివారంనాడు ఊరేగింపు బయలుదేరదీయుటకై ప్రయత్నించిన 26 సోషలిస్టులకు సికింద్రాబాద్ జిల్లా మాజిస్ట్రేటుచే నేడు మూడు వారాల మొదలుకొని ఒకనెల వరకు కారాగారవాస శిక్ష విధించబడెను ఇందులో 21 మందికి ఒకనెలశిక్ష, 5 గురికి మూడు వారాల శిక్ష విధించబడింది.

సోషలిస్టుల అరెస్టుకు అసమ్మతి సమ్మె

సోషలిస్టు నాయకుల అరెస్టుకు అసమ్మతి తెలియజేస్తూ, ప్రభుత్వ విద్యుత్ శాఖ, చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ, ప్రగాయంత్ర పరికరాల కార్పొరేషనులోని కార్మికులు నేడు ఒకగంటసేపు లైటాయింపు సమ్మె చేశారు

డి బి ఆర్ మిల్సు కార్మికులు దాదాపు 500 మందికూడ నేడు సమ్మెచేశారు ఈ సందర్భంలో 25 మంది కార్మికులు అరెస్టు చేయబడినారు

అల్వార్ గ్రామానికి శిశుసంరక్షణాలయం

హైద్రాబాద్ రోటరీక్లబ్బు విహారకరణ

సికింద్రాబాద్ ఆగస్టు 29 హైదరాబాద్ రోటరీక్లబ్బువారు. 10 వేల జనాభాగాల అల్వాల్ గ్రామానికి శిశుసంరక్షణాలయమును నొకదానిని బహూకరించారు. ఈబహూకరణమహోత్సవం నిన్న సాయంకాలం జరిగింది. దీనికి హైదరాబాద్ ముఖ్యమంత్రి ఎం కె వెల్లోడి మున్నగు ప్రముఖులు హాజరయ్యారు

హైద్రాబాద్ జుడీషియల్ కమిటీ కేసులు

నగరంలో సుప్రీంకోర్టు బెంచివిచారణ ప్రారంభం న్యాయమూర్తులకు సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 28 హైదరాబాద్ జుడీషియల్ కమిటీ ఇండియా సుప్రీంకోర్టుకు బదిలీచేసిన కేసుల విచారణను హైదరాబాద్లో నేడు సుప్రీంకోర్టు బెంచి ప్రారంభించినది. ఈ సుప్రీంకోర్టు బెంచిలో న్యాయమూర్తులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎం సి మహాజన్ హైదరాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆర్ ఎస్ నాయక్ హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఖలీలుజ్జమాన్ సిద్దికీ గార్లున్నారు

ఈ సందర్భంలో సుప్రీంకోర్టు బెంచికి సన్మానం చెయ్యబడింది. అడ్వొకేట్ జనరల్ రావుబహాదూర్ రాజా రామయ్యర్ గారు న్యాయమూర్తులకు స్వాగతమిచ్చి మహాజన్ గారికి గల సామర్థ్యాలను, ప్రతిభను, ఉపజ్ఞను ఫెడరల్ సుప్రీంకోర్టుల న్యాయమూర్తిగా వారి విశేష అనుభవమును ప్రశంసించారు న్యాయమూర్తులు ఆర్ ఎస్ నాయక్ ఖలీలుజ్జమాన్ గార్లకు స్వాగతమిస్తూ హైదరాబాద్ హైకోర్టులోని యిద్దరు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు బెంచిలో అడ్హాక్ జడ్జీలుగా మాత్రమే నైనప్పటికి నియామకమొందుట యిదే సారిగా నియమించబడటం హైదరాబాద్ ప్రజలకు న్యాయవాదులకు గర్వకారణమన్నారు.

హైద్రావాద్ ఆంధ్రసారస్వతపరిషత్తు

సిద్దిపేటలో సారస్వత సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 25 సిద్దిపేటలో 10 తేదీ రాత్రి స్థానిక రచయితల సమావేశము జరిగినది స్థానికంగా నిలుపదు లిఖిత మాసపత్రిక సంపాదకులకు వేమగంటి నరసింహాచార్యులుగారు పత్రిక రచనగురించి ప్రసంగించిరి పరిషత్తు ప్రచారకులైన గట్టిముక్కల కృష్ణమూర్తిగారు రచయితలపై గల గురుతర బాధ్యతలను గూర్చి విపులముగా ప్రసంగించిరి

కొండపాక గ్రామములో 11 వ తేదీ సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బహిరంగసభ జరిగినది పరిషత్తు ప్రచారకులైన కృష్ణమూర్తిగారు వయోజన విద్యావ్యాప్తి ఆవశ్యకతను గురించి ప్రసంగించిరి మరుసటిరోజు పరిషత్తు ఆధ్యక్షులు, కార్యక్రమం ప్రత్యేక సభా జరిగినది అందులో పరిషత్తు కార్యక్రమము గురించి చర్చింప బడెను.

11 వ తేదీ ఉదయం నిజామాబాద్ ఉన్నత పాఠశాలలో రుక్మారెడ్డిగారి అధ్యక్షతన సారస్వత సభజరిగినది ప్రధానోపాధ్యాయ శైవ శేషాచారిగారు, లింగశాస్త్రిగారు ప్రసంగించిరి తదనంతరం పరిషత్తు ప్రచారకులైన కర్ల సుబ్రహ్మణ్య శర్మగారు పరిషత్తు పరీక్షలలో అధిక సంఖ్యాకులుగా పాల్గొనవలసిన అవశ్యకతను గూర్చి విపులముగా

తెలియజేసిరి మార్పి భాషావృద్ధికి పరిషత్తు కావాసాగించు చున్న కృషిని వివరించిరి తరువాతి స్థానిక పరిషత్తు శాఖ కార్యవర్గము ఈ క్రింది విధముగా ఏర్పాటు చేయబడెను రుక్మారెడ్డిగారు అధ్యక్షులు శేషాచారిగారు ఉపాధ్యక్షులు వార్ణ్ముగరావు, మాణిక్యరావు గార్లు కార్యదర్శులు

జవర్గడ్‌లో శాఖా స్థాపన

16 వ తేదీనాడు జవర్గడ్లో పరిషత్తు శాఖ ఈ క్రింది విధంగా ఏర్పాటు చేయబడినది. అధ్యక్షులు విరామతింగు రాజపూర్, ఉపాధ్యక్షులు చిలుక మల్లి యాదగిరిస్వామి కార్యదర్శి పదాల వీరన్న కార్యదర్శి బయిరు పర్శం గార్లు

శ్రీరాం భగవాన్‌దాస్ 'ముందు జామీను' దరఖాస్తు

మాజిస్ట్రేటు హింద్ కిషోర్ అనుమతి

హైదరాబాద్, ఆగస్టు 28 హైదరాబాద్ ప్రముఖ వ్యాపారస్థుడు శ్రీరామ్ భగవాన్ దాస్, గజానంద్, ఘీసులాల్ బాజా, బిహారీలాల్, అవంతిరావుల తరఫున పెట్టుకొబడిన 'ముందు జామీను' దరఖాస్తులను సిటీ మాజిస్ట్రేటు హింద్ కిషోర్ గారు నేడు అనుమతించారు. హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్లో జరుపబడిన మోసాన్నిగురించి పోలీసులు జరుపుతున్న దర్యాప్తువల్ల, వీరు కష్టదీర్ఘాకు తీసుకోబడవలెనని కోర్టువారు ఆదేశించిన తరువాత యీ దరఖాస్తులు పెట్టబడినవి శ్రీరామ్ భగవాన్ దాసు, రు 50 వేల పూచీకత్తుయిచ్చి, అవసరమైనప్పుడు హాజరు చూపించాలని ఉత్తరువు చేయబడింది మిగిలినవారు ఒక్కొక్క 20 వేల రూపాయలకు పూచీకత్తుయిచ్చి, అవసరమైనప్పుడు హాజరు చూపించాలని ఉత్తరువు చేయబడింది

తెనాలిలో రూ 3,000/ల నగకటుచోరీ

తెనాలి, ఆగస్టు 27 మారీసు పేటలో చివుకుల వెంకట నరసింహంగారి ఇంటిలో మొన్న రాత్రి దొంగలుపడి రూ. 8,000/ల విలువగల బంగారు సామానులు, వస్త్రములు ఎత్తుకు పోయిరి పోలీసు వారు దర్యాప్తు గావించుచున్నారు (స్వ వి)

కమ్యూనిస్టు వార్తాహరునికి 6 మాసములు శిక్ష

ఏలూరు, ఆగస్టు 27 స్థానికపోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి ఎస్ రామశర్మ, సబిన్స్పెక్టర్ ఎ ఎస్ రామారావుగార్లు తూర్పుదిశలో కరికి పీతరామయ్య అనే కమ్యూనిస్టు వార్తాహరుని అరెస్టు చేసిరి అతనివద్దనుండి కొంత ఆక్షేపణీయ సాహిత్యం పట్టుకొనిరి స్థానిక అడిషనల్ పలు మేజిస్ట్రేటుగారివద్ద కేసు పెట్టగా వారు విచారించి, 17 (1) క్రిమినల్ లా అమెండుమెంటు అక్టు, 18 (1) ప్రెస్ ఆక్టులక్రింద అతనికి 6 మాసములు శిక్షవిధించిరి (స్వ వి)

చోరీసొత్తు స్వాధీనం: ఇద్దరి అరెస్టు

ఏలూరు, ఆగస్టు 27 స్థానిక పోలీసువారు పాత నేరస్థులైన చీర సత్యం, పాతర్ల నూకయ్యలనే అరెస్టుచేసి, వారివద్దనుండి, ఈ ఊరిలో ఇదివరలో జరిగిన 5 చోరీ కేసులకు సంబంధించిన 200 ల ఖరీదుగల పట్టుచీరలు, పాత్రలు, సొమ్ములు వాధారణ చేర గాంగ్ వారి శుద్ధి రోజులలో వచ్చి, ఒకరు చేరగా మాడుదుంటగా, రెండవవారు, బట్టలను కనుమాసి చేర చేయుచుండేవారని ఆరోపణ ఉన్నది (స్వ వి)

బండి బోల్తాపడి మనిషి మరణం

మార్కాపురం, ఆగస్టు 26 ఇటీవల నారవారి పల్లిలో అగ్ని ప్రమాదమునకు గురియైన ఒక బీదరైతు తనయిల్లు కప్పుకొనుటకై పెద్ద అరబీడు గ్రామమునుండి వాసములు తెచ్చుకొనుచుండగా, యీ పట్టణమునకు 2 మైళ్లదూరంలో ఒక లారీనిరూని చొద్దులు బెదిరి బండి బోల్తాపడి అతడు వెంటనే మరణించెను వెంటనున్న అతని బంధువునకు తీవ్రగాయములు తగిలినవి స్థానిక పోలీసు సబ్ యిన్స్పెక్టరుగారు వెంటనే వచ్చిరి దర్యాప్తు జరుగుచున్నది

కీ॥ శే॥ గురవ్పడి గంగాధరరావుగారు

మార్కాపురం, ఆగస్టు 26 ఈ పుర ప్రముఖుడు గురవ్పడి గంగాధరరావుగారు నిన్న మరణించిరి గంగాధరరావుగారు ప్లీడరు గుమాస్తాగా పనిచేయుచు, న్యాయవాదులకు కూడ సమయోచితి సలహాల నిచ్చుచుండెడివారు మంచి ధార్మికుడు. భార్య, పోదరులు, గలరు. (స్వ. వి.)

మద్రాసు సరఫరా బియ్యం

చెన్నపట్నం, ఆగస్టు ప్రభుత్వం మద్రాసు ప్రాంతాలకు వేల టన్నుల బియ్యము ఇచ్చేటు పది నెలలో పదవేల టన్నులు బర్మాపినది మున్ను" అని మద్రాసు ప్రభుత్వ కార్యదర్శి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపిరి "భారత ప్రభుత్వం ఇస్తానన్న దానికన్న ఇది భిన్నమైనది ఆగస్టు 19 చెన్నరాష్ట్రమునకు 1,64,217 టన్నుల బియ్యము దిగుమతి అయినవి 87,788 టన్నులు దిగుమతి కావలసి వున్నది 2 లక్షల టన్నుల గోధుమ, గోధుమద్రవ్యములలో 84,442 టన్నులు చేరినవి 1,15,657 టన్నులు ఇంకా చేరవలసి ఉన్నది అన్ని రాష్ట్రములనుంచి మనకు రావలసిన నిల్వలు త్వరితగతిని కదలుచున్నవని వార్తలు వచ్చినవి" అని కార్యదర్శి తెలిపిరి

మద్రాసు ప్రభుత్వ అమ్మకాల పన్ను

చెన్నపట్నం, ఆగస్టు 29 మద్రాసు ప్రభుత్వ అమ్మకాల పన్నువల్ల ఈ సాలు మొదటి నాల్గు మాసములకు రు 516 లక్షలు వాణిజ్య పన్నులవల్ల రు 585 లక్షలు వచ్చినవి ఈ 1950-51 బడ్జెటు అంచనాల ప్రకారం అమ్మకాల పన్నువల్ల రూ 15 కోట్లు ఇతర వాణిజ్యపు పన్నులవల్ల రూ 279 లక్షలు రావలెను ధాన్యము ప్రధమ అమ్మకాలపై పన్ను వేసిన భూమి శిస్తును రద్దుచేయవచ్చునని ప్రభుత్వమునకు ఒక నివేదిక సమర్పించబడి ఉండెను

మునిసిపలు సంఘ సభలు-విశేషరులు

తిరుపతి, ఆగస్టు 29 హిందువులారు, చీరాల మునిసిపలు సంఘాల అధికారులు కొన్నిలు పథల కార్యక్రమ పట్టికలు స్థానిక పత్రికలకు యివ్వాలని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి ఈ రెండు పూర్ల విశేషులకు అవి నిరాకరింప బడినందున, దిని పత్రికా రచయితల ఫెడరేషనువారు ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపిరి (యు ప్రె)

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 30

బంగారు - వెండి పేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-8 ఎక్స్ప్రెస్ హొమ్మ శేర్స్ టాన్సుతో సహా రు 76 10-0 పెట్టాబంగారు తులం 114 9 0 మూసబంగారు 118 4 0 సీమవెండి తులం 100 8 (రెడీ) 161-0 వెండి తులం 1-8 1-13-0.

వేరుసెనగ (581 కాం 1-8 విక్సు కోస్తాగిడ్డంగులు (పెకేస్ - సేల్సుటాక్సుతో సహా) కోరమాండల్ రు 220 నుంచి 221 వేరుసెనగనూనె ఎక్సుపెల్లర్ (ఏంరీజ) ఆయిల్లో 8% యఫ్ యఫ్ ఏ రు. ఆగస్టు (అమ్మకాలు) 435, 436

సెప్టెంబరు	రు 435, 439
అక్టోబరు	రు. 425
నవంబరు,	రు 401, 402
డిసెంబరు	రు 391, 393
డిసెంబరు, జనవరి	రూ 381, 382

టింకాయనూనె (87½ బానగల పెట్టె) ఒకటికి క్వొలావ్ రు 88-8-9, 88-12-9

పంచదార

"ఇల్లికుప్పము"	(3 అంగాలు)	89-10-8
"నోపాట్టు"	(3 అంగాలు)	91-10-6
"పరయా"	(3 అంగాలు)	91-8-8
"ఉయ్యూరు"	,,	90-12-8
"మజ్ హారియా"	,, రు	93-0-11
"గారి"	,, రు	93-7-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 29

అక్టోబర్ 89 00/39 00 డిసెంబరు 88 98/39 00 మార్చి 89 18/39 18 మే 89 15/39 20 జూలై 88 96/38 95 అక్టోబర్ 86 30/36 80 డిసెంబర్ 86 05/నా

మిడ్లింగ్	పోలిక	89 15
అక్టోబరు (గరిష్ఠధర)		89 00
(కనిష్ఠధర)		88 45

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	నెల	88 45
కనిష్ఠ		88 20
,, ముగింపు	నెల	89 00
కనిష్ఠ		88 80

కా రాయ ... మా ఆంధ్రపత్రికలో ... పత్రికలను వారి ... మటకు న్యాయస ... నెలను, ... మేనేజరు, ఆంధ్రపత్రిక, జి టి మద్రాసు

నెయ్యిరూపాయిలు పొందండి

సులువు యాపనముగా ఆర్జించినట్లే మీరు ... యిలు పొందగలుగుతారు నేడే ఈ ... క్రింద వ్రాయండి Colico Silk Co ... x 106 Calcutta 1

... వ లె ను

అనకాపల్లి మునిసిపాలిటి, అనకాపల్లి

అనకాపల్లి మునిసిపాలిటీలో ... ప్రకటన ... విడుదలు కావలెను ... మొదలుకొని రు 100/-ల రు. 60/-ల ... స్థిరమయినది. దరఖాస్తులు ... 9—1950 తేదీ వరకు పంపుకోవచ్చును ... కమీషనరు

టెండరు

ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే

విజయవాడలోని ఓవర్ బ్రిడ్జి సమీపించు రోడ్డు చివరలను కొయిటింగు హాలు, బుకింగు ఆఫీసులు నిర్మించుటకుగాను సీలు వేసిన టెండర్లు 1950-వ సెప్టెంబరు 19-వ తేది మంగళవారము పగలు 12 గంటలవరకు మద్రాసు 8, పార్కు టౌనులోని ఎం అండ్ ఎస్ ఎం రైల్వే చీఫ్ యింజనీరుగారిచే తీసుకొనబడును

సెట్టు 1-కి రు 10/-ల వంతున రొక్కము చెల్లించి దరఖాస్తుమీద చీఫ్ యింజనీరునుండి టెండరు ఫారములు పొందవచ్చును ఈ సొమ్ము వాపసు చేయబడదు 1950-వ సంవత్సరం సెప్టెంబరు 18-వ తేది సోమవారము తరువాత టెండరు ఫారము జారీచేయబడదు.

మద్రాసు 8, ఎం అండ్ ఎస్ ఎం రైల్వే పైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరు ముందుగా రు 2,000/-లు ధరావతు సొమ్ము కట్టవలెను పనియొక్క మొత్తము సుమారు విలువ రు 1,00,000/-లు.

ఘనసారచంద్రిని

ఎరుపు, తెలుపు, పసిమి, దురుకుగల పూల కుసుమవ్యాధులను అందించును సీసా రు 3-4. అనుపానమునకు వంచిన ఆతరు సీసా రు 1. పోస్టేజి ప్రత్యేకం వి కె వి అండ్ కంపెనీ, ఆయుర్వేద వమాజం, పెరిడేపి, నెల్లూరుజిల్లా

MEDICAL

WHOOPING COUGH complete cure 3 oz Rs 4 Diabetes cure 1 st course Rs 15 Cholera Drops 2 oz Rs 3 All Post free, For consumption, madness, fits consult Dr H Devadoss B A M T Sc Siddha Specialist, Tinnanur, M S M

ప్రకటన

పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం

శ్రీ మద్రాసు గవర్నమెంటువారి ఆర్డరు నెం 840 ఎల్ ఎ డి 12 4-50 ఆర్డరు పురస్కరించుకొని పెద్దాపురం మున్సిపలు కౌన్సిలువారు తమ నెం 216 రు గల ది 18 8-50 తేదీ తీర్మానమునందు ఈమున్సిపాలిటీలో ఈ దిగువ వివరించిన తరగతివారీ రేట్ల ప్రకారము ది 1-4-50 తేదీ నుండి మద్రాసు జిల్లా మున్సిపాల్టీల ఆక్టుషెడ్యూలు IV రూలు 16-1 ననుసరించి వృత్తి పన్నులు వసూలుచేయుటకు తీర్మానించిరి. సదరు ఆక్టులోని సెక్షను 78 (3) ననుసరించి పెద్దాపురం ప్రజలకు తెలియజేయునదేమనగా ఈ ప్రచురణ తేదీనుండి నెలరోజులలోపదరు తీర్మానమునకు ఎవరైనను అభ్యంతరములు పంపినయెడల పెద్దాపురం మున్సిపలు ఆఫీసులో స్వీకరించి మున్సిపలు కౌన్సిలువారి విచారణకు తేబడును

తరగతి	అరుమాసములు ఆదాయము రూ॥లకు లకు పైగా	రూ॥లకు మించకుండ	అరుమాసములకు పన్ను రు
1.	15,000/-		125/-
2.	12 000/-	15,000/-	100/-
3.	9 000/-	12,000/-	75/-
4.	6,000/-	9,000/-	50/-
5.	4,800/-	6,000/-	25/-
6.	300/-	4,800/-	12/-
7	1,0/-	3,000/-	6/-
8	1,2	1,800/-	2/-
9.	600/	1,200/-	1/-
10	800/-	600/-	0/8/0

(సం) డి. వెంకట్రావు,
29-8-50 కమీషనరు పెరిగోటు.
మున్సిపలు ఆఫీసు పెద్దాపురము.

అల్లిక నరుకుల మెషీనరి

జపాను లోతయారైన క్రొత్త హాసారీ మెషిన్లను అమర్చుకొని అల్లిక సరుకుల పరిశ్రమను వృద్ధి పరచండి. మెషినులు స్టాకునుండి దొరకును. బనియన్లు తయారుచేయు మెషినులు అనగా వార్ప్ విండర్, విండర్, కటింగ్ శెట్, రెయిజ్, ఓవర్ లాక్, కాలెండర్, వైండర్, హైడ్రో ఎక్స్ట్రాక్టర్ మొదలైనవి శక్తిగా దొరకును ఇంకను, అల్లిక సరుకుల అన్ని మాదులు మిక్కిలి పరసమైన ధరలకు సప్లయి చేయబడును. ఇండెంట్లకు, కాన్స్టేల్, డోరియా, విండర్ బాడీ, ఇంటర్ లాక్ రాబోవు సీజన్ మెంట్లనుండి సప్లయి చేయబడును వివరములకు.

Knitting Machineries Syndicate (India) Ltd, 195/1 Harrison Rd., Calcutta.

ప్రతి ముగ్గురు స్త్రీలలో యిద్దరు 14 రోజులలో అందమైన శరీర కాంతిని పామ్ఆలివ్ సబ్బుతో కలిగియుండవచ్చునని పరీక్షలవలన నిర్ధారణచేయబడినది!

అన్ని శరీరవర్ణ పరిస్థితులలోను వివిధ వయస్సులగు 1285 స్త్రీల శరీరములమీద పామ్ఆలివ్ సబ్బుతో అందమును పొందు విధానము పరీక్షించబడినది 14 రోజులలోనే ప్రతిముగ్గురిలో ఇద్దరికి చక్కని శరీర కాంతి ఏర్పడినది.

మీరు చేయవలసినది మీ సామాను పామ్ఆలివ్ సబ్బుతో ముందుకడిగి సబ్బు నురుగును 60 సెకండ్లు మీ శరీరముమీద రుద్దవలయును నిమ్మళంగా కడుగుకొండి 14 రోజులు దినము 3 సార్లు చేయవలయును. యీ విధముగా రుద్దుటవలన మీ శరీరమునకు నూతన లావణ్యము వికసిత ఏర్పడును.

పామ్ఆలివ్ సబ్బుతో అందమును పొందు విధానము నేడే ప్రారంభించుడు.

కోట్లకొలది జనుల బాధ నివారిణి

మార్కెట్టు

తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, పొత్తునొప్పి, కీళ్ళనొప్పి మరియు నరములనొప్పినుండి శీఘ్రనివృత్తి

అనాసిన్ తలకు ఎక్కువ గుణమునిచ్చు. త్వరగా బాధ నివారించు మందు వేరొకటి దొరకదు. కారణయుక్తముగా చేర్చబడిన నాల్గు దురుకైనమందుల ఫినాసిటిన్, క్వినైన్, కఫీన్ అసిటైల్ సాలిసిలిక్ అసిడ్. అనాసిన్ రోగంపు దని సేవించినవెంటనే నొప్పి తొలగి కొంది నిముషములలోనె విశ్రాంతికల్గును వివ్వరి సాధారణ నేరు నిమ్ము అనాసిన్ ను కొనవల్లు చేయుగాక! అనాసిన్ ప్రతియొక్కరి అందుబాటులో మున్నది ప్రతి నొప్పియు తానివే నివారణ కాగలదు.

అనాసిన్
TRADE MARK REGISTERED
బిళ్లలు



ఇండియాలో తయారుచేయువారు ఇమ్మోర్టమానర్సు అంద్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి 1 వైట్‌హాల్ పార్మకల్ కంపెనీ న్యూయార్క్ యు యస్ ఏ వారివద్దనుండి లైసెన్సు పొందబడినది

14 మాత్రల ట్యూబయిందు 60 మాత్రల సీసాలందు 2 మాత్రల పాకెట్లందు

ఆర్థిక పారిశ్రామిక వ్యా...లు

భారతప్రభుత్వ కా... గృహ నిర్మాణ పథకానికి స్వస్తి

వ్యయభార తగ్గింపుకు ప్లానింగ్ కమిషన్ కొత్త పథ...

న్యూఢిల్లీ, ఆగస్టు 29. పారిశ్రామిక కార్మికులకోసం పదేళ్ళలో పదిలక్షల ఇళ్లు కట్టాలని భారత ప్రభుత్వ కార్మిక శాఖ వేసిన పథకానికి స్వస్తి చెప్పబడినట్లు దాని స్థానంలో ప్లానింగ్ కమిషన్ ఒక పరిమిత పథకాన్ని ప్రతిపాదించినట్లూ ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చినది. కార్మికశాఖ పథకానికి 800కోట్ల రూపాయలు ఖర్చు ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వానికి గల ఆర్థిక చిక్కులవల్ల అది బుట్టదాఖలయినట్లు తెలుస్తున్నది.

పారిశ్రామిక కార్మికుల గృహ నిర్మాణానికి అయే ఖర్చంతా ప్రభుత్వమే భరించనవసరం లేకుండా ప్లానింగ్ కమిషన్ ఒక ప్రత్యామ్నాయ పథకం సూచించినట్లు చెప్పబడుతున్నది. ఈ కొత్త పథకాన్ననుసరించి పనికి కావలసిన ఇబ్బందులేని పారిశ్రామిక కేంద్రాలమీద సెస్ వసూలుచేసి సేకరించాలని ప్రతిపాదించబడ్డది. ప్రస్తుతం బొగ్గుగనుల్లో ఇలాంటి పద్ధతి అనుసరించి ఈ కొత్త పథకం ప్రతిపాదించబడ్డది. బీహార్ బొగ్గు ఉత్పత్తి అయే ప్రతిటన్నుకు ...ది. ఇంగ్లండులో సెస్ వసూలుచేయబడుతూ కార్మికులకు మూడింట రెండు వంతుల గృహ నిర్మాణానికి, మిగిలినది ఇతర సౌకర్యాలకూ వినియోగించబడుతున్నది.

బహుశా ఈ పథకం ...ల పరిశ్రమలలో మొదట ప్రవేశ పెట్టబడవచ్చును. ఉత్పత్తి అయిన ప్రతి గజం బట్టమీదనూ సెస్ వసూలు చేయటం జరుగవచ్చును. అది జయప్రదం అయితే ఇతర పరిశ్రమలకు కూడా వ్యాపింపచేయబడుతుంది.

భారత ప్రభుత్వ కార్మిక శాఖ తలపెట్టిన కార్మిక గృహ నిర్మాణ పథకం వీగిపోవటానికి ఇదే మొదటి సారి కాదు. 1948 లో ప్రతిపాదించిన ఒక పథకం కూడా భగ్నమయి పోయింది. కార్మిక గృహ నిర్మాణమును కర్మాగారాలలో మూడింట రెండు వంతులను కేంద్రప్రభుత్వం అప్పుగా ఇస్తుందనీ, మిగిలిన దానిని రాష్ట్ర ప్రభుత్వాలో లేక పారిశ్రామికులో భరించాలనీ, ఆ పథకం ప్రతిపాదించింది. దానికి బొంబాయి ప్రభుత్వం మినహా ఏదీ అంగీకరించలేదు. బొంబాయి ప్రభుత్వం ఏడాదికి 4 కోట్ల చొప్పున 12 కోట్ల అప్పును కోరగా, కేంద్ర ప్రభుత్వం 2 కోట్లను మాత్రమే ఇవ్వగలిగింది.

1947 లో జరిగిన త్రిపక్ష మహాసభ సంధిలో కార్మిక గృహనిర్మాణం ఒక భాగం. ఈ ఒప్పందం పథకాన్ని అంతమవుతుంది. అందువల్ల ప్రభుత్వం ఆర్థిక అనుసరించటానికి ... పడుతున్నట్లు తెలు...

... పౌన్లకు ... రైళ్ళకు ఆర్డరు

... 28. కోటిన్నర పౌన్లకు ... లెవకు ఇంజన్ల సప్లయికి యూరప్ ... నిమిత్తం భారత రైల్వేల ఆర్డర్లు ... ఎ. ఎస్. చంద్రా ... వచ్చారు. నాలుగు సం॥ లలో ... ఖర్చుపెట్టి రైళ్ళను పునరుద్ధరించటానికి ప్రభుత్వం వేసిన పథకంలో మొదటి ఘట్టం. పునరుద్ధరణ కార్యక్రమంలో మొదట రైలుపెట్టెల సేకరణ జరుగుతుంది. అతరవాత కొత్త మార్గాలను వేయటం జరుగుతుంది. అనంతరం నిర్వహణ అభివృద్ధి, మాతన నిర్మాణం, ప్రయాణీకుల సౌకర్యాలు గమనించటం జరుగుతుంది.

"బ్రిటన్ లో ధరలు సరసంగా ఉన్నవి అక్కడ రైలింజన్లకు ఆర్డరు ఇస్తాము. (అంటే కోటిన్నర పౌన్లలో సగం కొనుగోలు బ్రిటన్‌లో నే) ఫ్రాన్స్, బెల్జియం, జర్మని, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇటలీలకు కూడా నేను వెళ్ళవలసి వుంటుంది." అని ఆతడు తెలియ జేశాడు.

రైల్వేల పునరుద్ధరణ పథకంలో మొదటి ఘట్టం 1951-52 సం॥ చివరకి పూర్తికావాలి. కాబట్టి ఈ సరుకు కూడా అప్పటికి అందాలి.

చక్కెరమిల్లు అభివృద్ధి: ఆస్ట్రేలియాలో భారత నిపుణులు

బ్రిస్బేన్, ఆగస్టు 29 "చక్కెర ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించటం, మిల్లులను విద్యుచ్ఛక్తితో నడిపించటం, అనవసరపు పనులను తొలగించటం మొదలైన విషయాలను తెలుసుకోవటానికి భారత ప్రతినిధులు క్వీన్స్‌లాండ్‌లో జరగబోయే ప్రపంచ చక్కెర సాంకేతిక నిపుణుల మహాసభకు వచ్చారు. ఇండియాలో కొత్తరకం మిల్లులు ఉన్నప్పటికీ అవి పరిశ్రమాభివృద్ధి చేసేమార్గాలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. అని ఉపయుక్తమైన నిపుణుల మహాసభ ప్రపంచ చక్కెర పరిశ్రమ పరిస్థితిని ఇక్కడ వెల్లడించారు కుదుర్చుకున్నాం భారత ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది.

ఇండియా-నార్వే వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 29 ఇండియా, నార్వేల మధ్య వాణిజ్యాన్ని ఇనుమడింపచేసేనిమిత్తం ఉభయప్రభుత్వాలు నేడొక ఒప్పందం చేసుకున్నవి. దీని ననుసరించి ఉభయదేశాలూ ఒకరి నొకరు ఉభయతృప్తికర ద్రవ్య ప్రాంత లంబూప్తరుగా పరిగణించటానికి నిశ్చయించినవి.

పచ్చిచేపలు, ఎండుచేపలు, బంగారా దుంపటిత్తితాలు, చేపనూనె మందులు, రసాయనాలు, విధివలోహాలు, కీటకయంత్రాలు, విద్యుచ్ఛక్తి యంత్రాలు, యంత్రసామగ్రి రకరకాల కాగితాలు మొదలైనవాటిని నార్వే ఇండియాకు పంపుతుంది. నూలుగుడ్డలు, ఉన్నిగుడ్డలు, నూలి, తోళ్లు, ఓషధులు, నూనెలు, నూనెగింజలు, చందనపునూనె, సుగంధద్రవ్యాలు, తేయాకు, కాఫీ, పొగాకు, మాంగనీసు అభ్రకం, లక్క, ఎముకపొడి, కలపలను ఇండియా నార్వేకుపంపుతుంది.

దిగుమతికంట్రోలు విధానం

బొంబాయి, ఆగస్టు 29 ప్లానింగ్ కమిషన్ యొక్క వాణిజ్య, పారిశ్రామిక సలహా సంఘ సభ్యులు నిన్న దిగుమతి కంట్రోలు విచారణ సంఘసభ్యులను కలుసుకొన్నారు దిగుమతికంట్రోలును దేశీయపరిశ్రమల రక్షణకు వినియోగించటం మంచిదికాదని ముక్తకంఠం మీద మూలంగా ... అభిప్రాయపడ్డారు.

రబ్బరుపరిశ్రమ

న్యూఢిల్లీ, ఆగస్టు 29 భారతరబ్బరుపరిశ్రమ ప్రతినిధులు నేడు పరిశ్రమలమంత్రి హరేకృష్ణ మెహతాబ్ ను కలుసుకుని తాముఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు 100 పౌన్ల ముడిరబ్బరు కనీసధర 100 రూపాయలుగా నిర్ణయించమని వారుకోరగా, ఉత్పత్తి ఖర్చులవిషయమై కొత్తగా విచారణ జరిపిస్తామని పరిశ్రమలమంత్రి తెలియజేశాడు.

ప్రభుత్వ ఋణపత్రాలు

బొంబాయి, ఆగస్టు 29 బొంబాయి, మదరాస్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు జారీ 81 న లేదీన జారీచేసిన ఋణాలకొరూపు సర్టిఫికేట్లు, ప్రామిసరీనోట్లు సెప్టెంబరు ఒకటో తేదీనాటికి సిద్ధపడతవని భారతప్రభుత్వం నేడు ప్రకటించింది.

న్యూయార్కు ప్రత్తిసరల జూదం ఆడునన్నందుకు ఫ్రెసరు బజారు పోలీసులు 4 గురిని అరెస్టు చేసిరి. చెరి రూ 25 జరిమానా విధించబడెను

టిక్కెట్టు లేనివారు సుమారు 229 గురు నేడు ఎన్నూరుకద్ద పట్టుబడిరి

పాకిస్థాన్ రూపాయి విలువ

అంతర్జాతీయద్రవ్య నిధిలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా అనుసరించే వైఖరి: దేశముఖ్ సూచన

బొంబాయి, ఆగస్టు 29: పాకిస్థాన్ రూపాయి మారకపు రేటు ఇండియా రూపాయి మారకపు రేటుతో సమానంగా ఉండాలన్న విషయము పారిస్‌లో అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు ఏ విధమైన ప్రతిపాదనలు జరిగినప్పటికీ తాను దీర్ఘకాల దృక్పథంతో నే వ్యవహరిస్తానని భారత ఆర్థికమంత్రి సి డి దేశముఖ్ నేడిక్కడ వెల్లడించాడు.

"ప్రస్తుత రేటును ఇంకా కొనసాగించటానికి పాకిస్థాన్ ఏ విధంగా వాదిస్తుందో చూడవలసి ఉన్నది. వ్యాపార దృష్ట్యా రెండు దేశాల రూపాయిలు సమాన విలువ కలిగి ఉండటం బాగా ఉంటుంది" అని ఆయన అన్నాడు

పాకిస్థాన్ ఇండియాకు చెల్లించవలసిన అప్పులలో మొదటి వాయిదాను రెండు సం॥లలో చెల్లించవలసి ఉంటుంది. దానిని పాకిస్థాన్ చెల్లించగల స్థితిలో ఉన్నదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా దానికేమీ అనుమానం అక్కరలేదనీ, వ్యాపారంలో మిగులు మూలంగా నే చాలా ఇండియా రూపాయలను పాకిస్థాన్ సంపాదించినదనీ ఆయన వెలడించాడు

స్టర్లింగు బాకీలు

స్టర్లింగ్ బాకీలపై ఒప్పందాన్ని పున పరిశీలించటం జరిగినప్పుడు ఇండియా వైఖరి ఎట్లా ఉంటుంది అని అడగ్గా ఆయన ఈ క్రింది జవాబు ఇచ్చాడు

"ఇంకా ఇంత బాకీలను విడుదల చేయమని అడగటం లేదు. మనకు గల విదేశీద్రవ్య విలువలు ఎంతో తగ్గిపోయినవి. నిలవలను మళ్లీ పేర్చుకుని రావాలని నేను ఆశిస్తున్నాను. ఇటీవల బ్రిటన్, పాకిస్థానుల మధ్య జరిగిన స్టర్లింగ్ ఒప్పందం పాకిస్థానుకు ఎంతో అనుకూలమైంది. ఇతర దేశాలతో జరిగిన వ్యాపారంలో వచ్చిన లోట్లను భర్తీ చేయటానికి పాకిస్థాన్ బ్రిటన్ దగ్గర గొంత మొత్తాన్ని అప్పురూపంలో తీసుకున్నది దానిని తిరిగి చెల్లించవలసి ఉన్నది

కామన్వెల్తు సమావేశం

ఈ నెల సెప్టెంబర్ 6వ తేదీన లండన్‌లో జరిగే కామన్వెల్తు సంప్రదింపుల సభకు భారత ప్రతినిధిగా వెడుతున్నాడు ఆగ్నేయాసియా దేశాలకు కామన్వెల్తు చేయనిశ్చయించిన ఆర్థిక సహాయం ఏ విధంగా ఉండాలి అన్న విషయంమీద ఈ సమావేశం చర్చిస్తుంది

లండన్‌లో తాను భారత హైకమిషనర్ ను కూడా కలుసుకుంటాననీ, ఆ తరువాత పారిస్‌లో జరిగే అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల సమావేశాలకు వడతాననీ ఆయన తెలియజేశాడు. ఆ సంస్థల వార్షిక సమావేశాలకు ఆయన అధ్యక్షత వహిస్తాడు

భారత ఆర్థికమంత్రి దేశముఖ్ నేటిరాత్రి లండనుకు బయలు దేరాడు

గోదావరినుండి మరి 5000 ట. బియ్యం

దక్షిణాదికి పోగలవని మంత్రిగారు తెల్పుట

మదరాసు, ఆగస్టు 30 "ఉభయ గోదావరి జిల్లాలందు నేను పోకముందే 7000 ట. బియ్యం వసూలయి 6000 ట స్టీమర్లలో కాకినాడ నుండి తూతుకుడికి పంపబడినవి అవి నిన్న అచట చేరియుండును మిగిలిన 1000 ట నేను జిల్లాలో సంచారం చేయగా వార్గత్తం చేయబడిన 70000 బస్తాలు (సుమారు 4000 ట ధాన్యం, కలిపి రివెన్యూ బోర్డువారు ఏలోటు జిల్లాలకు పంప వలెనో నిర్ణయింతురు "కృష్ణ జిల్లాలో ముఖ్యంగా గుడివాడ తాలూకాలో ధాన్య సేకరణ తృప్తికరంగ లేదు. ఆ జిల్లాలో లోటు ఏర్పడుచున్నందున అచట సేకరించినది అక్కడనే వినియోగింప బడును." అని ఆహార శాఖమంత్రి శ్రీ రోమ విక్టోరియా గారు గోదావరి మండలముల పంచారము ముగించి వచ్చినాక విలేఖరులకు తెలిపిరి.

బియ్యం రేషను తగ్గించిరి కదా, యిపుడు సేకరణలొనున్నందునతిరిగి అంయిత్తురా అని ప్రశ్నింప, యితర రాష్ట్రములనుండి రావలసింద కాలంలో వచ్చునో లేదో తెలియదు కొక్కాల ప్రకారం సెప్టెంబరు ఆఖరువరకు వరకూ లేదు కనుక ఆ తరువాత వరకు వేచియుండుట మంచిదనిరి.

గ్రామసీమలందు చేపూచీ రేషనింగు పలు ప్రాంతములందు ఎంత్రిప్తికరముగనే యున్నదిగాని, కొన్నిచోట్ల యిబ్బందులుండవచ్చుననిరి.

ఆంధ్రఇన్సూరెన్సుకంపెనీ రజతోత్సవము

ఒంగోలు, ఆగస్టు 29: ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ రజతోత్సవము నిన్న జరిగెను కాలపరిస్థితికి తగినటుల ఉత్సవము హిందూ సాంప్రదాయమున పూజపునస్కారములతో జరిగెను కంపెనీ పట్టాదార్లు, షేరుహోల్డరులు హాజరైరి (స్వ. వి)

రేడియో

సెప్టెంబరు 1 శుక్రవారం

విజయవాడ

ఉ 7. తెలుగున వా॥ 7.15 గానసుధ, అరియకుడి రామానుజయ్యంగార్ (రి). 7.30 షేక్ అదంసాహెబ్ నాదస్వరం 8-అంగ్లమున వార్తలు 8.15 ఘజల్ అబ్దుల్ జబ్బార్ 8.30 ఆర్ సుబ్బలక్ష్మి.

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-వాద్యసంగీతం (రి). 1.30 అంగ్లమున వార్తలు 1.40 హిందీలో వార్తలు 1.50 తెలుగున వా॥ 2-సారంగి నిలయ విద్వాంసుడు 2.15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు 4-ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5.30 షేక్ అదంసాహెబ్ నాదస్వరం 6-అంగ్లమున వా॥ 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6.20 ఘజల్స్ అబ్దుల్ జబ్బార్ 6.30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగున వార్తలు 7.1ం గ్రామస్థుల కార్యక్రమం 7.30 చిత్రవాణి (రి). ...45 ... గధూమనం. వయొలిన్ 8.30 అర్ ... బ్రమ్మ 9-అంగ్లమున వార్తలు. 9.15 ... పం (రి) 9.30 ... నాగభూషణం ... వయొలిన్.

మద్రాసు (ఏ)

ఉ 7. వ్యాగలం 7.30 ... 8 అంగ్లమున వా॥ 8.15 ఉదయగానము ... 8 30 (బి)వరె

మ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళా... 1.30 అంగ్లమున వా॥ 1 ... వా॥ 1 50 ఫిలింసంగీతం (రి) ... 2.15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు ... 2 45 (బి)వరె 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4.30 ... సంగీతం (రి)

సా 5.30 ఎస్. రాజ... 6 అంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6.20 వసంత... ఎస్. ... 7 ... 7.45 ఆర్ ... (రి) 7.45 ఆర్ ... 8 సుబ్బలక్ష్మి వీణ ... అంగ్లమున వా॥ 9-30 ...

మద్రాసు (బి)

ఉ 7 తెలుగు ... 7.15 ... వంకట్రామయ్యర్ (రి) 7.30 (ఎ)వరె 8.30 ఆర్. ఎస్ ...

మ 12 కార్మికుల కార్యక్రమం. 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు ... ధర్మములు జనాభా లెక్కల ... గం ఎం ఎస్ ప్రకాశం ... మార్షలింగ్ యార్డు రూపకము ... పాఠశాల విద్యార్థులు మద్రాసు 1 (ఎ)వరె 1-40 ఫిలింసంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 వయొలిన్ నిలయవిద్వాంసుడు. 2.15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు. 2.45 కంఠం (రి) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కళలు వృత్తులు దంతశిల్పము ప్రసంగం వి. ఎల్ నరసింహమూర్తి పాటకథ సుంటనక్కసూమునుదు జాగ్రత అంటు వ్యాధులు వైద్యుని ప్రసంగం

సా 5-30 (ఎ) వరె 6-30 ప్రాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం మనదేశపు ఫలసంపద జామ ప్రసంగం వి రామదాసు గరుడగమన భజన విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము. 7 తెలుగున వా॥ 7-15 'అలాగే కానీ' రూపకం 7-30 (ఎ) వరె. 7-45 కన్నడ ప్రసంగం 8 తమిళనాటిక 9 (ఎ) వరె 9 30 శ్రోతలు కోరిన పాటలు (రి) 10 భగవత ఎ. కె. మల్లికార్జునరావు

హైద్రాబాద

ఉ 7 తెలుగు వార్తలు 7-15 సూకలచిన పత్యనారాయణ కర్నాటక సంగీతం 7-45 హిందీపాఠము. 8 అంగ్లమున వార్తలు. 8 15 అప్తపదులు 8-30 ఖయాల్ జాన్పూరి తీపాదర్ హుస్సేన్ 8 50 భజన్ (రి) 9 15 పాపులర్ సంగీతం తాజ్ బర్ సుల్తానా.

మ 12 30 సంగీత సంఘం (రి) 1 కోరస్ (రి) 1-10 శాస్త్రీయ సంగీతం (రి) 1 30 అంగ్లమున వార్తలు. 1-40 బృందగానాలు (రి) 1-50 తెలుగున వార్తలు

సా 5 ఖయాల్ భూపాలి తీపాదర్ హుస్సేన్ 5.20 ఘజల్ గీత్ తాజ్ బర్ సుల్తానా. 6 అంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 ఖయాల్ మియాన్ కీ మల్లర్ తీపాదర్ హుస్సేన్ 6 40 పాపులర్ సంగీతం తాజ్ బర్ సుల్తానా. 6-4.. గ్రామసీమ రాదుసగతిం, సంభావణ విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము. 7 తెలుగున వార్తలు. 7-15 గ్రామసీమ 8 15 ఆఖరి ఘడియలలో వివాహము హాస్యరూపకం ప్రసంగం వి సరస్వతీదేవి 8-30 సూకలచిన పత్యనారాయణ కర్నాటక సంగీతం. 9 అంగ్లమున వార్తలు 9 30 ఉర్దూ నాటిక 10-15 సూకలచిన పత్యనారాయణ కర్నాటక సంగీతం.

శ్రీ. శే. ప్రభాకరశాస్త్రి దహన క్రియలు

తిరుపతి, ఆగస్టు 29 నేడు ... దివంగతులైన వేటూరి ప్రభాకరశాస్త్రి గారి పార్థివశరీరం దహనక్రియలు ... వారి జ్యేష్ఠకుమారుడు సుందరరామ... అంత్యక్రియలు జరిపారు

... [illegible]

1940లో ... [illegible]

భాషాప్రయుక్త రాష్ట్రవాదం: కాంగ్రెస్ పెద్దల వైఖరిలో మార్పు

మద్దూరి అన్నపూర్ణయ్యగారి విమర్శ

రాజమహేంద్రవరం, ఆగస్టు 28. "రాజ్యాధికారం శ్రమజీవుల హస్తగత మగునట్లు మన ముందు యిప్పుడు కృషిసల్పవలెను ఈ ఆశయసిద్ధికే సోషలిస్టుపార్టీ కృషిచేయుచున్నది. ఈ సమయంలో ప్రజాబాహుళ్యం యావత్తూ సోషలిస్టు పార్టీలో చేరి రాజ్యాధికారమును ధనికుల చేతులనుండి తప్పింమటకు పని చేయవలెనని కోరుచున్నాను" అని ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మద్దూరి అన్నపూర్ణయ్యగారు నిన్న పట్టణ సోషలిస్టుపార్టీ ఆధ్వర్యమున జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించిరి వేలూరి వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించిరి.

సభా ప్రారంభములో భారతదేశ విభజనవల్ల కలిగిన దుష్ఫలితములను గురించీ, కాంగ్రెస్ పరిపాలనా విధానమును గురించీ తూర్పు గోదావరిజిల్లా సోషలిస్టుపార్టీ కార్యదర్శి చెరికాని భావనరావుగారు ప్రసంగించిరి

మద్దూరి అన్నపూర్ణయ్యగారిట్లు ప్రసంగించిరి. ప్రథమ క్లిష్ట సమస్యలలో ఆహార సమస్య ముఖ్యమైనది అనేకచోట్ల ఆహారంలేక అనేకమంది మాడిపోచున్నట్లు వార్తలు వచ్చుచున్నాము ఈ పరిస్థితిని చక్కబరచుటకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకొనుట ప్రభుత్వ కర్తవ్యము అందుకు బదులు ఆకలి మరణములు జరుగలేదనీ, ఆహారంలేక యీ దేశంలో ఎవరూ చనిపోయే అవకాశం లేదనీ మన మంత్రులు ప్రకటించుచున్నారు. నేడు పెద్ద పెద్ద భూస్వాములు ఎక్కువమంది ఆహార పదార్థములు పండించుటమాని ధనాశతో వాణిజ్య పంటలు పండించుచున్నారు వారు ఆహార ధాన్యాలను పండించినచో కావలసినంత ఆహారము లభ్యమగును. ప్రభుత్వం యీ విషయంలో ఎందుకు అవసర చర్య తీసికొనడో బోధపడుట లేదు ఇంకేగాక లక్షలకొలది ఎకరముల బంజరు భూమి మూలనున్నది. దానిని సాగులోకి తెచ్చు ఏర్పాటును ప్రభుత్వం చేయరాదా ? జమీందారీలను రద్దు చేయుటద్వారా ప్రజలకు మహోపకారం చేయుచున్నామని ప్రభుత్వం చెప్పుచు, జమీందారీలను రద్దు చేసినచో 414 కోట్ల రూపాయలు జమీందార్లకు నష్ట పరిహారముచ్చుటకూడ ప్రభుత్వం సంకల్పించెను యీ నష్ట పరిహారం జమీందార్లకు కొన్నకి గావలెనని సోషలిస్టు పార్టీ ప్రశ్నించుచున్నది.

భాషాప్రయుక్త రాష్ట్రాలు

భారతదేశం యావత్తూ భాషాప్రయుక్తంగా విభజింపబడినచో దేశ సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదని కాంగ్రెసు అగ్రనాయకులంతా ప్రచారించిరి కాని అధికారంలోకి వచ్చిన పిమ్మట భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు విముఖత్వం చూపుచున్నారు. కాంగ్రెసుఅగ్రనాయకులలో ఒకడైన ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభభాయిపటేల్ ఒక సందర్భంలో భాషాప్రయుక్తరాష్ట్రవాంఛ కులతత్వవాంఛ వంటిదే నన్నారు అయితే భాషాప్రయుక్త రాష్ట్రవిభజన జరుగవలెనన్న లోకమాన్య బాలగంగాధరతిలక్, మహాత్మాగాంధీగార్లు కాంగ్రెసువారుకారా ? ఇంగుకు అసలుకారణం వారు భాషాప్రయుక్తంగా దేశమును విభజించినచో పరిపాలనకు సంబంధించిన విషయములు సామాన్యప్రజలకు తెలిసిపోవు సామాన్యప్రజలకు యీ కాంగ్రెసు ప్రభుత్వం ఏవిధంగానూ ఉపకారం చేయుటలేదు గాన తమ పరిపాలనావిధానాన్ని వారు తెల్సికొనటవల్ల కాంగ్రెసుప్రభుత్వమునకు ముప్పు కల్గును. భాషారాష్ట్రవిభజనకు సంస్థానములను విడగొట్టవలెను అదికూడా కాంగ్రెసుప్రభుత్వమునకు యిష్టంలేదు అందుచే భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించుటలేదు.

కాంగ్రెసు అధికారంలోనికివచ్చిన పిమ్మట ధనికుల చేతులలోచిక్కి అనేకతప్పులు చేయుచున్నది మనదేశం యిప్పటి విషమస్థితిని దాటి బయటపడవలెనంటే రాజ్యాధికారం ధనికుల చేతులలోనుండి శ్రమజీవుల చేతులలోనికి రావలెను. సోషలిస్టు పార్టీ యిందుకు మిక్కిలి తీవ్రంగా కృషి సల్పుచున్నది ప్రజలంతా సోషలిస్టుపార్టీలో చేరి యీ ఆశయసిద్ధికై తమ కాయకష్టులా కృషిసల్పవలెనని కోరుచున్నాను. ఈ సందర్భంలో నే భారత సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణగారు సెప్టెంబరు 28 నుండి 40 రోజులపాటు ఆంధ్రదేశంలో సంచారం చేయనున్నారు కావున మీరంతా జయప్రకాశ్‌నిధికి విరివిగా విరాళము లర్పించి ఆయనను ఘనముగా సన్మానించగోర్తాను

పోతాబత్తుల వెంకట్రావుగారి వందన సమర్పణతో సభ ముగిసెను. (స్వ. వి)

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్.

హెడ్డాఫీసు: మచిలీపట్నం

30 6-1950 తేదీనాటికి సంగ్రహ ఆయవ్యయ పట్టిక

అప్పులు

			రూపాయిలలో
మూలధనము . అనుమతింపొందినది	..		1 00 00 000
జారీచేసినది	..		60.00 000
చందాచేసినది	..		48 99 000
అడిగినమీదట చెల్లించినది	..		25 00,000
		9,00 000	
జనరల్ రిజర్వులు	....	66 000	
ప్రాచుయరి రిజర్వు	....	1,25 000	
కంటింజెన్సీ రిజర్వు	..	25,000	
పెట్టుబడి రిజర్వు	....	20,000	11 36,000
డివిడెండ్ ఈక్వలైజేషన్ ఫండ్	..		33,430
క్లెయిము చేయని డివిడెండు	..		5,01,16,539
డిపాజిట్లు	..		4,79,449
ఇతర చెల్లింపవలసిన బిల్లులు	....		464
డిస్కౌంటుచేసిన బిల్లులమీద రిబేటు	....		18 36 728
బ్రాంచి సర్దుబాట్లు	....		1 06 861
ఖాతాదారులకు అక్సెప్టెన్సులు	..		40,92 782
వసూలు చేయవలసిన బిల్లులు	..		2,00,000
ఇతర బ్యాంకులనుండి బదుళ్లు	..		
లాభనష్టముల ఖాతా : 31-12-49 తేది నాటికి నిలవ	..	3 22 287	
వి యమముల తీసివేత	....	3 20 000	
	....	2,287	
అర్థ సంవత్సరమునకు నికర లాభము చేర్చగా	..	8,07,855	8.09 842
	....	మొత్తము	6,17,60 835

ఆస్తులు

చేతిలోను బ్యాంకులలోను రొక్కము	..		1,11,27,300
గవర్నమెంటు సెక్యూరిటీలలో పెట్టుబడులు	.	1,49 47 945	
ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మద్రాసు ఇండస్ట్రియల్ ఇన్వెస్టుమెంటు కార్పొరేషను వాటాలతోను. నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలోను పెట్టుబడులు	..	1 17,500	
జాయింటుస్టాకు కంపెనీల సాధారణవాటాలలో పెట్టుబడులు	..	.67,421	1,51 32 866
పెట్టుబడులమీద చెరిన వడ్డీ	...		1,24 244
ఋణములు, ఓవర్‌డ్రాఫ్టులు క్యాష్ క్రెడిట్లు, కొన్నవి డిస్కౌంటుచేసినవి బిల్లులు	.		2.90,52 333
అక్సెప్టెన్సులమీద ఖాతాదారుల బాధ్యత	..		15 06 851
చేరవలసిన బిల్లులు	..		40 92 782
సామానులు. ఫిట్టింగులు	....		1,33 917
అవరణం	..		38,246
స్టాంపు. స్టేషనరి. లైబ్రరి			1.16 364
ఇతరలు	....		3.30 982
		మొత్తము	6,17,60 835

తాడేపల్లి శ్రీరాములు,
మేనేజింగ్ డైరెక్టరు.

ఇ. రామచంద్రమూర్తి.
, సి ఏ ఐ ఐ బి,
ఆక్టింగ్ జనరల్ మేనేజరు.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press. No 7, ThambuChetty St, Madras

ఈ ఏడాది మద్రాసు రాష్ట్రానికి ఆరున్నర లక్షల టన్నుల ఆహారధాన్యాల లోటు

ఇంతలోటు ఇదివరకెన్నడూ లేదని ఆహారమంత్రి

భూసంస్కరణల విచారణ నిలుపు చేయ వలెను

తూర్పుగోదావరి రైతుల సభ తీర్మానం

...కినాడ, ఆగస్టు 27: తూర్పుగోదావరి జిల్లా రైతుల సంఘ యాజమాన్యమున ...పల్లి భూడి పుల్లంరాజు, (ఎ. ఎల్. ఎ.) అధ్యక్షతను సభ జరిగెను. ఈ దిగువ తీర్మానములు చేసిరి -

...డియా విభజన అనంతరం, రాజకీయం ...రికంగాను పరిస్థితులు మామూలుగా ...నందున ప్రస్తుతానికి లాండ్ రివె...రమ్స్ ఎంక్వైరీ నిలుపు చేయ వల...యా సభవారభిప్రాయ పడుచున్నారు.

ప్రశ్నావళికి జవాబుగా సభవారిక్రింది విధముగా అభిప్రాయములు వెలిబుచ్చిరి

భూస్వామికి యున్న ఎకరాలకంటె హెచ్చు ఉంచ కూడదనే వాద్దు నిర్ణయించ కూడదు. భూమిపై ప్రొప్రయిటరీ వాళ్ళను తొలగించకూడదు. వ్యవసాయ ఆదాయముపై తరహాలు బట్టి ఆదాయపు పన్ను విధించాలి. స్వంత వ్యవసాయకులు కౌలు పోయినా, వ్యవసాయపు ప్రదేశములో నివసించినా లేక పోయినా—అట్టివారిపై ఎటైనిబంధనలు పెట్ట కూడదు; భూమిపై పెట్టుబడులు యథాప్రకారముంచ వలెను. వ్యవసాయకూలిని గురించి తాలూకా తాలూకాకు, ఫిర్కా ఫిర్కాకు పరిస్థితులు వేరుకాబట్టి తగాదా లేర్పడినప్పుడు పరిష్కరించ దానికి న్యాయమైన కూలీనిర్ణయించు బోర్డుల నేర్పరచ వలెను.

పాలకొండ తాలూకా యినాం రైతు మహాసభ

శ్రీకాకుళం, ఆగస్టు 25 పాలకొండ తాలూకా యినాం రైతుమహాసభ పి. యి. అప్పారావుగారి అధ్యక్షతను పాలకొండలో జరిగింది. లింగం నారాయణరావు-వావిలపల్లి సత్యనారాయణ, వండాన బుచ్చినాయుడు కొండపేట తవిటినాయుడుగార్లు యినాం రైతుల దుస్థితిగురించి ఉపన్యసించిరి

22 వేల ఎకరాలు సేద్యంకొరకు భూములు నీరు అందక యీ సంవత్సరము దెబ్బతిన్నందున, వండిశాడస్కీము, కాయన్న గడ్డ మరమ్మతు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించిరి

శ్రీకాకుళం భూసప్లయి ఆఫీసరు రామమూర్తి, అసిస్టెంటుకలెక్టరు యస్. రామేశన్ గార్లు ఇపరవెల్లిలో రాష్ట్రికాంగ్రెస్ సభ్యుల యింటియందు 300 బస్తాల పాత ధాన్యంలో 150 బస్తాలు ప్రొక్యూరు చేసిరి పురుషోత్తమపురంలో కూడా కొంత ధాన్యాన్ని ప్రొక్యూరుచేశారు.

శ్రీకాకుళం జిలాకలెక్టరు షేక్ అహమ్మద్ గారు శ్రీకాకుళం మునిసిపల్ ఏరియాలో వున్న కాల్వలను పట్టణ పారిశుధ్యాన్ని సోమవారం చూసిరి

హరిజనులకు ఆదివారపుపేట, పాత శ్రీకాకుళం, గూనపాలెములలో నూతులను త్రవ్వటకు స్థలములను చూచిరి

శ్రీకాకుళం జిల్లాలో 2 నెలల గ్రాసం ఉందనీ, అంతకు మించియుంటే విశాఖపట్నానికి సప్లయి చేయవలసినదిగా సివిల్ సప్లయిసుశాఖ ఆర్డరు ప్రకారం 1,000 బస్తాలు బియ్యం విశాఖపట్నానికి రవాణా చేయబడినది. (స్వ. వి.)

కొంజర్లపై దాడి, ఖూనీ కేసు

గురు ముద్దాయీలకు యావజ్జీవ ఖైదు

బందరు, ఆగస్టు 26 కృష్ణాజిల్లా అడిషనల్ సెషన్సుజడ్జి వి. సుబ్రహ్మణ్యనాడార్ గారు, గురువారంలో నందిగామ తాలూకా కొంజర్ల దాడి, ఖూనీకేసులో వల్లూరి సుబ్బయ్య మరి 6 గురికి యావజ్జీవ ఖైదువిధించిరి 4 గురు ముద్దాయీలను నేరస్తులుకారని వదలివేసిరి

ప్రాసిక్యూషన్ కథప్రకారం విరుదు జాతే జరిగేది తెల్లవారుజామునకమ్యూనిస్టులనబడే వారు కొంతమంది కాకీ యూనిఫారాలతో స్టెన్‌గన్, ఈటెలతో పారుపల్లి పుల్లయ్య నాయకత్వమున నందిగామ తాలూకా కొంజెర్ల గ్రామములోని దేవభక్తుని సత్యనారాయణ యింటి...నికివెళ్ళి అతనిని బాదిచి కాల్చిచంపారు. ...పోయిన సత్యనారాయణ తన గ్రామము...లోని కమ్యూనిస్టుల ఆచోకి పోలీసువారికి తెల్పేవాడు అందువల్ల కమ్యూనిస్టులకు సత్య...ణపై పగ సత్యనారాయణ మరణ...లో తనను కొట్టిపారిపోయినవారి పేర్లు...సెను. ...ద్దాయీలందరు ఈ కేసుసంగతి తమకు తెలియదనిరి ప్రాసిక్యూషన్ తరఫున 20 ...ముద్దాయీలతరఫున ఇద్దరు సాక్షులు ఈ...ఖబడిరి. (స్వ. వి.)

రోష్ విక్టోరియా వివరణ

ధాన్య సేకరణలో జరిగే అక్రమాలనుగూర్చి మంత్రిగారికి కృష్ణాజిల్లా ప్రముఖుల ఫిర్యాదులు

విజయవాడ, ఆగస్టు 28 ఈ సంవత్సరం మద్రాసు రాష్ట్రంలో 6½ లక్షల టన్నుల ధాన్యం కొరత అయిందని, ఈ కొరతకు కోస్తాజిల్లాలలో తుపాను, వరదలు, మిగతా చోట్ల వర్షాభావంకారణాలని, ఆహారమంత్రి రోష్‌విక్టోరియా కృష్ణా జిల్లా మిల్లుయజమానులు, వ్యవసాయదారుల సభలో నిన్న వెల్లడించారు.

6½ లక్షల టన్నులు కేంద్రం యిచ్చింది గాని మిగతా 4 లక్షల టన్నులు మనకు మనమే సమకూర్చుకోవలసి వచ్చిందని, ఇంత పెద్దతిండి లోటు ఇదివరకెప్పుడూ ఈ రాష్ట్రానికి రాలేదని, గోదావరి జిల్లాలో తన పర్యటన ఫలితంగా 70 వేల టన్నుల ధాన్యం సేకరింపబడుతున్నదనికూడా ఆయన చెప్పారు.

స్థానికమ్యూజియం మందిరంలో మంత్రిగారు ఉపన్యసిస్తుండగా పట్టణంలోని వివిధ కార్మిక యూనియన్లకు చెందిన 500 మంది కార్మికులు బయట ప్రదర్శనలు చేశారు 16 ఔన్సుల రేషను తిరిగి యివ్వాలని, కృష్ణా జిల్లానుండి మంచి బియ్యాన్ని ఎగుమతి చేయరాదని నినాదాలు చేశారు. అంతకుముందు ప్రదర్శకులు ఊళ్లో ఊరేగింపుగా 'ఆకలిప్రదర్శనలు' చేశారు. పోలీసులు అల్లరి జరక్కుండా జాగ్రత్తవహించి, వారిలో ఒక ప్రతినిధిని మంత్రిగారిని కలుసుకోనిచ్చారు మంత్రిగారు ప్రస్తుత క్లిష్టపరిస్థితిని గ్రహించవలసిందనీ, కొంతకాలం ఆరు ఔన్సులబియ్యం రేషనుకు ఓర్చవలసిందనీ, పరిస్థితి బాగుపడిన పిదప పదహారు ఔన్సులైనా యిస్తామనీ సర్ది చెప్పారు. తరవాత ప్రదర్శకులు వెళ్లిపోయారు.

సభలో కలెక్టరుగారు మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో కొందరు భూస్వాములు ధాన్యాన్ని దాచిగాని, ఆశ్రితులకు, స్నేహితులకు ఇచ్చిగాని, ధాన్యసేకరణను భగ్నంచేస్తున్నారని అన్నారు ఈ జిల్లానుండి ధాన్యాన్ని ఎగుమతి చెయ్యాలని ప్రభుత్వాని కేమీ పట్టుదల లేదని, ఎక్కడ అవసరమైతే అక్కడి వారికివ్వాలనే వారి ఆశయమని అయన్నారు.

కాశేశ్వరరావుగారు మాట్లాడుతూ, బియ్యం రేషను 8, 6 ఔన్సులకు తగ్గించటంలో అర్థంలేదని గోధుమ యీప్రాంతంవారికి సరిపడదనీ, విజయవాడకు బియ్యం సరఫరాలు క్రమంగా తగ్గిపోతున్నాయనీ, అన్నారు. సమాధానమిస్తూ, కలెక్టరుగారు, బియ్యంరేషను తగ్గించటానికి కారణం ప్రజలే ఎరుగుదురనీ, కృష్ణాజిల్లా ఎగువప్రాంతాల్లో జొన్నలు ఎక్కువగా ఉన్నాయనీ, వాటిని గోధుమల బదులు వాడటానికి డెల్టా ప్రాంతానికి పంపిస్తామనీ, జిల్లాకు వారానికి వెయ్యిటన్నులు అవసరమనీ, అయితే పెద్ద రైతుల విముఖత వల్ల సేకరణ 750 టన్నులకు మించటంలేదనీ అన్నారు.

కాకాని వెంకటరత్నంగారు ఇలాగ అన్నారు. పలుకుబడిగల పెద్ద రైతులను అధికారులు అడిగీ అడగనట్టు వదిలేయ్యటం ఆశ్చర్యంగా ఉన్నది. నిజాయితీగల అమాయక రైతులనే అధికారులు పట్టుకొంటున్నారు పలుకుబడిగల రైతులు మిల్లరుకు లంచమిచ్చి సేకరణసర్టిఫికెటు సంపాయిస్తారు మరి షాపులమీద పేరుక్కబడినంత ధాన్యమూ మిల్లరు కెక్కడినుంచి వస్తుందో దేవుడికే తెలియాలి ఈ మధ్య రెండోసారి సేకరణ జరిగింది. గౌరవకరంగా సరుకు ఇచ్చిన రైతులకు బస్తాను 16 రూ. ల అణా మాత్రమే ధర యిచ్చారు. అసలు ధర 16 రూ ల 18 అణాలు ఈ జరిమానా ఎందుకో తెలియదు. పొలం కూలీలకు గింజలే యివ్వాలని, రైతుల దగ్గరున్న సరుకంతా తీసుకొంటే కూలీలకెట్లాగో అధికారులకేమి తెలుసు? పైగా ఫలానా మిల్లరుకే నువ్వుధాన్యమియ్యి—అని రైతులను ఒత్తిడిచేయడం బాగాలేదు మిల్లరుదగ్గరికెళ్లి అతనిలెక్కలను అధికారు లెప్పుడైనా తనిఖీచేశారా? ప్రభుత్వం మాటమాట్లాడితే క్లిష్టపరిస్థితులు కల్పిస్తుంటే ఎల్లాగ? ఈమధ్య నూజివీడు తాలూకాలో ఒక్క గ్రామమునుండి మూడురోజులనుండి తిండికి లేక మాడటం నేను చూశాను బీదగ్రామస్థులకు సాయం చెయ్యటానికి పెద్దమనుషులు కొందరు అగ్రంగా బియ్యం సంపాదించవలసివస్తున్నది ప్రభుత్వం బలాత్కారం చేసి సేకరించవద్దని కోరుతున్నానంటూ వెంకటరత్నంగారు ప్రసంగించారు.

వేములకూర్మయ్యగారిల్లాగన్నారు: రేషన్ షాపుల నెక్కువచెయ్యాలి, అలాగైతే బ్లాక్ మార్కెట్ అవకాశం తగ్గుతుంది విజయవాడ బియ్యం 'పూల్' విధానం బాగాలేదు దానిలాభాలేమౌతున్నాయో తెలియదు దాని కార్యదర్శి మిల్లర్ల సంఘానికి కూడా కార్యదర్శి. సహకార సంఘాలకు సేకరణపంపకం బాధ్యత యివ్వటం మంచిది

వేటపాయ్యగారిలాగన్నారు: రైతుల నుండివారి కుటుంబాలకేగాని విత్తనాలకేగాని లేకుండా బలాత్కారంగా ధాన్యం సేకరిస్తున్నారు రైతుల పట్ల కాస్త మర్యాద చూపుతూ ప్రవర్తించాలి ఈ ఏడాది వానలు అదునులో కురవక పెసలు, వేరుశెనగలు బాగా పండలేదు. చెరువులు వ్యవసాయం కూడా చెడిపోయింది ఉపాసపంట చాలా నాసిగావుంది. 1947లో మాదిరిగా సహకార సంఘాలద్వారా సేకరణ, పంపకంచేస్తే అప్పటి మాదిరి పరిస్థితులు బాగుంటాయి.

విజయవాడ, గన్నవరం తాలూకాల భూస్వాముల తరఫున అన్నే రాజమన్నార్ గారొక వినతి పత్రంలో యిలాగన్నారు ధాన్యసేకరణ అధికార్లు చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. మిగులు ధాన్యాన్ని తమకు తామే విక్రయించి రైతులు నిబ్బంది పెడుతున్నారు పొలం కూలీలకివ్వవలసిన గింజలను కూడా లాక్కుంటున్నారు వారిగతేమి కావాలి? విత్తనాల గింజలు కూడా సేకరించుతున్నారు సేకరణలో ఒక ఖచ్చితమైన పద్ధతి ఉండాలి, లేకపోతే, జిల్లా అంతటికీ, అన్ని చోట్లా రేషనింగు పెట్టాలి

అప్పికట్ల జోసెఫ్, లింగంశెట్టి పెదసుబ్బరావుగార్లు కూడా మాట్లాడారు. రైతు ప్రతినిధుల కోరికలు, ఫిర్యాదుల విషయం పరిశీలిస్తామని కలెక్టరు సమాధాన మిచ్చారు

కార్మికుల తరఫున మంత్రిగారిని కలుసుకున్న సయ్యద్ అప్పలస్వామిగారు తాము కాయకష్టం చేసే వాళ్లుగా బట్టి పూర్తి రేషను ఇప్పించాలని కోరారు. అంతకు పూర్వం విజయవాడ చిల్లర బియ్యండీలర్ల సంఘాధ్యక్షుడు ఎర్రాలక్ష్మీనారాయణగారు మంత్రిగారికొక వినతిపత్రం సమర్పించారు. తర్వాత మంత్రిగారు బందరు వెళ్ళారు.

ప. గో. జిల్లాలో ఆహారమంత్రి సంచారం

ప్రతిచోటా విజ్ఞప్తులకు మంత్రిగారి మౌనముద్ర, రైతుల కాశాభంగం

ఏలూరు, ఆగస్టు 27 ప. గోదావరిలో ఆహారమంత్రిగారి పర్యటన, లోటు ప్రాంతాలవారి దృష్ట్యా కొంత లాభకరంగానే పూర్తియైనా జిల్లాప్రజలకు మాత్రం అంత సంతృప్తిని కలిగించినదని చెప్పటకవకాశం కనపడదు అయినప్పటికీ, మంత్రిగారు సుహృద్భావ పూర్వకంగా చేసిన విజ్ఞప్తిని గౌరవించి 40000 బస్తాలధాన్యం రైతులు సేకరణకు యిచ్చారంటే, వారి ఔదార్యం వెల్లడి అవుతున్నది.

కాని రైతులు మంత్రిగారి కోరికఎడల చూపిన ఔదార్యంలో కొంతయైనా, ఆయన రైతుల అన్నిచోట్లా గావించిన విన్నపాలఎడల చూపించారా అంటే లేదనే చెప్పవలసి ఉంటుంది.

ప్రతిసమావేశంలోనూ రైతులు ఈజిల్లాలో నీటిపారుదల సౌకర్యాల విషయంలోనూ, మురుగుకాల్వల మరమ్మతు విషయంలోనూ తమ అవసరాలను తెలుపుకోగా, మంత్రిగారా విన్నపాలకన్నిటికీ మౌనముద్ర వహించారే గాని, ఏవిధమైన వాగ్దానమివ్వలేదు

ఏలూరులో మాగంటి బాపినీడుగారు చాలా ముఖ్యమైన సూచన చేశారు. కొత్తగా వ్యవసాయకుల సౌకర్యాలు కల్పించాలంటే, అత్యధికవ్యయము, కాలయాపన జరుగుతుందనీ అంతకన్నా యిదివరకే ఆ సౌకర్యాలున్న ప్రాంతాలలో వాటిని స్థానికంగా విస్తృతం చేయడం స్వల్పవ్యయములో కొలదికాలంలోనే అయ్యేపనిఅనీ, 1951 నాటికే, ఆహార విషయంలో స్వయంసమృద్ధం కావాలనే ఆదర్శం, ఈ విధంగా స్వల్పకాల పరిమితి, అధికోత్పత్తి అవకాశములు గల ప్రణాళికలవలనే సాధ్యమగునని బాపినీడుగారు సూచించారు దానికి ఆహారశాఖ మంత్రిగారేదైనా ఆశాజనకమైన సమాధానమిస్తారేమోనని రైతులు ఆశించారు గాని, వారు తమజవాబులో ఈ విషయమేగాని, ఆ సమావేశంలో యితరరైతులు తెల్పినవిషయాలను గురించిగాని ఎత్తుకోనేలేదు. ఈ పద్ధతే వారన్ని సమావేశములలోనూ అనుసరించారు అందువల్ల రైతులకు ఆశాభంగం కల్గింది

జిల్లాలోని ఆహారధాన్యాల నిల్వలు, ఆహారావసరములు, ఎగుమతులు మున్నగువానిసంఖ్యా వివరములు ఎప్పటికప్పుడు ప్రకటిస్తాంటే, ప్రజలకు ఈ మిగులుజిల్లాలలో ఆహారకొరతరాదనే విశ్వాసం కల్గించడానికి అనువుగా వుంటుందని, భీమవరంలో స్థానికప్రముఖులు ఒకరుసూచిస్తే, మంత్రిగారు ఔననిగాని కాదనిగాని చెప్పలేదు వారికన్నా, వారితో వచ్చిన జిల్లాకలెక్టరుగారే, రైతులు తెల్పిన విషయాలయెడల ఎక్కువ ఆసక్తి, శ్రద్ధ కనపర్చారు. (స్వ. వి.)

భీమవరంలో 12 వేల బస్తాల ధాన్యం సేకరణ

రోష్ విక్టోరియా ఆగమనం

భీమవరం, ఆగస్టు 26

ధాన్యసేకరణ నిమిత్తపర్యటిస్తున్న మంత్రి రోష్ విక్టోరియా తాడేపల్లిగూడెం నుండి జిల్లాకలెక్టరు డిప్యూటీ ఎస్ పి సివిల్‌సప్లయిల డిప్యూటీ కమీషనర్ మున్నగు వారు వెంటరాగా యిచ్చటికి వచ్చారు

భీమవరం తాలూకా ఆఫీసులో రైతుల సభను ఏర్పాటు చేశారు.

జిల్లా కలెక్టరు మంత్రిగారిని పరిచయం చేసిన తర్వాత మంత్రిగారు మాట్లాడుతూ దక్షిణ ప్రాంతాలకి పట్టెడు మెతుకులు తినడానికి తగిన ధాన్యం కూడా లేక చాలా బాధపడుతున్నారనీ ఇక్కడి ధాన్యాన్ని సరఫరాచేసి, వారిని రక్షించమని కోరేందుగాను తానిచ్చటకు వచ్చానని అన్నారు మంత్రిగారు ప్రస్తుత ఆహార క్లిష్ట పరిస్థితిని గూర్చి వివరంగా ఉపన్యసించారు. అనంతరము పశ్చిమగోదావరిజిల్లా ఆహార కమిటీ తరఫున దంతులూరి నారాయణరాజుగారు ఒక విజ్ఞప్తిని మంత్రిగారికి సమర్పించారు ఆ విజ్ఞప్తిలో తుఫాను దెబ్బ నుండి యింతవరకు రైతులు కోలుకోలేదని, ఉన్న సరుకు సరిపోదని అందుచే డిసెంబరు వరకు ధాన్యరవాణా నిలుపుదల చేయమని మంత్రిగారిని కోరారు దోసాపిమ్మ నారాయణ మూర్తిగారు రైతు కాంగ్రెసు సంఘం తరఫున పత్రాన్ని సమర్పిస్తూ డిశంబరు వరకు ధాన్యసేకరణ అపుచేయవలెనని కోరారు.

పట్టణ కాంగ్రెసు సంఘంవారు ఫీల్డు లేబరు సంఘంవారు ఒక పత్రాన్ని సమర్పించారు

తర్వాత దంతులూరి నారాయణరావుగారు మాట్లాడిరి యండగండి శివరామరాజుగారు పాలెర్లకు జీతాల క్రింద ధాన్యం యిస్తామనీ, అందుకుగాను ఆదాయపు పంటలో 844 శేర్లు ప్రభుత్వ ఆహార శాఖోద్యోగులు సేకరణలో తగ్గించేవారని, యిప్పుడు 240 శేర్లకు తగ్గించారని యిది అక్రమమని చెప్పారు.

తరువాత కపిం జోగిరాజుగారు మాట్లాడుతూ ఒక పెద్దరైతు సాధారణముగా చేసుకొని కొంతమంది ఉంటారనీ, అతనికి సరిపడిన ధాన్యం మాత్రం ఉంచి మిగతాదంతా తీసుకుంటే అతని ఆశ్రితులు నిరాధారు లౌతారని చెప్పారు

ఆ తర్వాత యిచ్చట నుండి 12000 బస్తాల ధాన్యం రవాణాచేస్తామని రైతులన్నారు, రైతుల సహృదయతకు మంత్రిగారు కృతజ్ఞత తెల్పాగా. అంతటితో సభ సమాప్తమైంది.

తాడేపల్లి గూడెం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 26:

మంత్రి రోష్ విక్టోరియాగారు నేడు తాడేపల్లిగూడెం రాగానే తహసీల్దారు యం కనకరాజు, జిల్లా సప్లయి అధికారి వి. నారాయణరావు, భీమవరం డిప్యూటీ కలెక్టరు ఎస్. వరసయ్య నాయుడు సబ్ మేజిస్ట్రేటు టి సూర్యప్రకాశరావు, తాలూకాసప్లయి అధికారి యం వెంకయ్యనాయుడుగార్లు తదితరులు ఘనమైన స్వాగతమిచ్చిరి. తాలూకా ఆఫీసులో యేర్పాటుచేసిన భూస్వాముల సమావేశమునకు ప. గో. జిల్లాకలెక్టరు అధ్యక్షత వహించిరి మంత్రిగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు: మద్రాసు రాష్ట్రానికి ఆహార కొరత యేర్పడిందని గమనించి, భారతప్రభుత్వం మధ్యప్రదేశ్ నుంచి, ధాన్యం, గోధుమ మొదలైనవి పంపుటకు మొన్న ఢిల్లీఆహార సమావేశంలో నిర్ణయించినది. దక్షిణాదికి యెప్పుడు లోటువచ్చినా పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నుంచే ధాన్యంపంపబడుచున్నది. ఈసారి కూడా మీకు కావలసినవి వుంచుకొని అదనపు ధాన్యమును లోటు జిల్లాలకు రవాణాచేయుటకు పూనుకోవలసిందన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా భూస్వాముల తరఫున తుమ్మలపల్లి వీరభద్రరావు గారు మంత్రిగారికి సన్మానపత్రం సమర్పించుచు పశ్చిమ గోదావరి జిల్లానుంచి ప్రతిరోజూ వాగన్ల కొద్ది ధాన్యం రవాణాచేయబడుచున్నదనీ, రాబోయే దాళ్వాపంట అంతా యిచ్చటనుంచి లోటుజిల్లాలకు పంపకుండా, పంటలో సగం యిక్కడ ఉంచి మిగతాది లోటు జిల్లాలకు పంపే ఏర్పాట్లుచేయాలని, రైతులకు ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సహకార సంస్థలద్వారా సకాలంలో రైతులకు అందేటట్లు చేయవలసిందని, పోయినసారి ధాన్యంకోసను కూపన్లుయిచ్చారేకాని రైతులు లాభం పొందలేదని సకాలంలో ఎరువులు సహాయం చేయలేకపోయారు, కాబట్టి వాటికి తిరిగి డబ్బుయిప్పించవలసిందని కోరారు

తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారు మాట్లాడుచూ, ఈ జిల్లాకు కావలసినధాన్యం ఉంచి మరీ లోటుజిల్లాలకు రవాణా చేయాలని చెప్పారు.

ఉంగుటూరు సుంకవల్లి దొరన్న చౌదరిగారు ప్రసంగించిన పిదప సభ ముగిసింది.

తాడేపల్లి గూడెం తాలూకాలో యీ దిగువ ఫిర్కాలు ఆహారమంత్రి గారి యెదుట ధాన్యం యిస్తామని వాగ్దానం చేశారు.

తాడేపల్లిగూడెం ఫిర్కా శ్రీ రావూరి అప్పారావుగారు 1000 బస్తాలు. ఉంగుటూరు ఫిర్కా శ్రీ సుంకవల్లి దొరన్నచౌదరిగారు 1000, నిడమర్రు ఫిర్కా శ్రీ కోడూరి వెంకటేశ్వరరావుగారు 1500, అలంపురం ఫిర్కా శ్రీ పెనుమత్స ధూళోక నాయుడు గారు 1000, పెంటపాడు ఫిర్కా శ్రీ బండాల గోపాలరావుగారు 1000, గణపవరం ఫిర్కా శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు 2000 మొత్తం 7500 బస్తాలు

"బలప్రయోగం చేసి ధాన్య సేకరణ జరుగదు"

నిడదవోలులో ఆహారమంత్రి హామీ

నిడదవోలు, ఆగస్టు 26 ఆహారశాఖ మంత్రి జె ఎల్ పి రోష్ విక్టోరియాగారు, జిల్లాకలెక్టరు, జిల్లా అసిస్టెంటు పోలీసు అధికారి సేనాయిగార్లతో కలిసి తణుకునుండి 26 సాయంత్రం ఇక్కడకు వచ్చిరి

రాగానే ఫిర్కా రైతులు, కొవ్వూరు డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారు, తాలూకా సప్లై అధికారు, పట్టణకాంగ్రెసు, యువజనకాంగ్రెసు సంఘాలవారు, వర్తకులు, మంత్రిగారికి ఘనముగ స్వాగతమొసంగిరి జిల్లాబోర్డు సభ్యులు రావి గంగరాజుగారు, మంత్రికి, కలెక్టరుగార్లకు పూలమాలలు వేసిరి అనంతరం ఫిర్కా రైతుల, వర్తకుల, బహిరంగసభ జరిగెను తాడిమేటి సూర్యకుటుంబ శాస్త్రి గారు మంత్రిగారికి, కలెక్టరుగారికి, స్వాగతమొసంగిరి. అనంతరం పట్టణ కాంగ్రెసు సంఘం తరఫున గ్రంధి మాకరాజుగారు, యువజన కాంగ్రెసు తరఫున గోపరాజు వెంకటానందంగారు, విజ్ఞప్తులను సమర్పించిరి

మంత్రిగారుపన్యసిస్తూ ప్రతిచోట రైతులు ఉదారంగా తమ హెచ్చునిల్వలను సేకరణకిచ్చుటకు అంగీకరించారనీ, అందుకు వారికి కృతజ్ఞుడననీ, ఆంధ్రదేశంలో గాలివాన మూలంగా సుమారు 3½ లక్షలటన్నులు దక్షిణదేశంలో వర్షాభావంవల్ల 3½ లక్షల టన్నులు ధాన్యనష్టం కలిగిందని, ప్రతి సంవత్సరం మీ జిల్లావల్ల అనేక కొరతజిల్లాలు బ్రతుకుతున్నాయని, ఇక్కడ కావలసిన సరుకువుంచి అదనంగావున్నది మాత్రమే సేకరిస్తామనీ, సేకరణోద్యోగులు ప్రతి గృహమునకూవెళ్లి వారికి యెంతకావాలో నిర్ణయిస్తారనీ, చెప్పారు "ఇప్పుడు యీ అదనపు సరుకు యిచ్చేసి మా బాధ్యత తీరిపదని పూరుకోకండి. ఎక్కడా అంగుళం భూమైనా ఖాళీగా వుంచకుండా ఆహారపదార్థాలు పండించండి మీ జిల్లా అనేకవిధాల అదృష్టవంతమైనది. సాగుకు కావలసినవన్నీ చెర్వులున్నాయి. పంటకాల్వలున్నాయి. ప్రాజెక్టులున్నాయి. రైతులకు కావలసిన రసాయనిక యెరువులు ప్రభుత్వం సప్లై చేస్తుంది డబ్బులేని రయితులకు ప్రభుత్వం ఋణమిస్తోంది. పై సౌకర్యాలన్నిటినీ వుపయోగించుకొని యెక్కువ పంటపండించండి." అన్నారు. అనంతరం కొవ్వూరు, బొడ్డుపల్లి వెంకటనరసింహంగారు వర్జీనియా పొగాకు పంటను నిషేధించవలసినదిగా కోరగా, యీ సంగతి మద్రాసుప్రభుత్వ సమస్యగాదనీ, భారతప్రభుత్వ సమస్యఅనీ, డాలరులు ఆర్జించుటకు యిట్టి వ్యాపారపు పంటలు కూడా వుండాలని, లేనిదే మనం యితర దేశాలకు యెగుమతిచేసేదేమీ వుండదనీ, ఆ కారణంగా మనకు దిగుమతులూ వుండవనీ అన్నారు "మీ జిల్లాలోని రైతులకు ఆహారం పండించే విషయంలో ఏమికావాలో మీ జిల్లా ఆహారవుత్పత్తి సంఘం ద్వారా మాకు తెలిపితే వెంటనే వాటిని సాఫల్యం చేస్తా"మని తెల్పిరి స్థానిక సప్లై శాఖోద్యోగులు యీ తాలూకాలో మంత్రిగారి రాక సందర్భంలో రైతులు సేకరణకు యిస్తామన్న ధాన్యం 42, 51 బస్తాలని తెల్పిరి

ఆంధ్రపత్రిక విలేఖరి మంత్రిగారిని కలుసుకొని "ఉత్తర ఆర్కాటు జిల్లాలోని రాణీపేటలో పోలీసు సిబ్బందితో యిల్లిల్లు తిరిగి పట్టు" పత్రికలలో పడినవార్తను తెల్పగా, ఆ సంగతి తాము సంచారంలోనున్న కారణంగా తమకు తెలియదని, సేకరణ బలవంతంగాచేసే ఆలోచన ప్రభుత్వమునకు లేదని, తెల్పిరి. (స్వ. వి.)

నెల్లిమర్ల మిల్లు కార్మికుల వార్షిక సమావేశం

విజయనగరం, ఆగస్టు 25. మున్ముందు కార్మికులపై గురుతరభారం పడబోతోంది కార్మికులంతా ప్రజాస్వామిక మయిన మన దేశంలో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించాలంటే, ఇప్పటికన్నా రాజకీయంగా చైతన్య యుతులుగా వలసివుంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు చేస్తున్న నూతన చట్టాలు చర్చించి, కూలంకషంగా అవగాహన చేసుకొని, తమ కనుకూలంగా వాటినిమార్పు చేసుకోడానికి ఆందోళనచేసి సాధించాలి అనవసర మయిన సమ్మెలద్వారా కాకుండా కోర్టుల మూలంగా తమ కార్యం సాధించుకోవాలి అని నెల్లిమర్ల జనపనార మిల్లు కార్మికసంఘ అధ్యక్షుడు పెమ్మరాజు వెంకటరావుగారు సంఘ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు కార్మిక సంఘాలు బలపడుటకు కార్మికులు విరివిగా చందాలీయాలని కూడా వెంకటరావుగారు అన్నారు నూతన సంవత్సరమునకు పెమ్మరాజు వెంకటరావుగార్ని అధ్యక్షులుగానూ, ఎ. సూర్యనారాయణ గార్ని కార్యదర్శిగానూ ఎన్నుకున్నారు. (స్వ. వి.)

నగరిపంచాయతీకోర్టు అధ్యక్షఎన్నిక

నగరి, ఆగస్టు 28 ఎ. డి. పెరుమాళ్ మొదలి, కె ఆర్ రామస్వామి శెట్టిగార్లు స్థానిక పంచాయతీకోర్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

ఇచ్చట గతరాత్రి మూడుఅంగుళాల వర్షం కురిసింది. (స్వ. వి.)





‘హైద్రాబాద్ జిల్లాలలో 2 నెలలకుమాత్రమే సరిపడు ఆహార నిల్వలు’

LIFE FIRE MARINE MOTOR

1925 1950

ప్రస్తుత వ్యాపారము రు. 7½ కోట్లు

ఆస్తులు రు. 1½ కోట్లకు పైన

ది ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు, మచిలీపట్నం.
మద్రాసుబ్రాంచి: ఆంధ్రా ఇన్సూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టివీధి, జి టి మద్రాసు.
ఇంకనూ, అనంతపురం, బెంగుళూరు, బెజవాడ, బరంపురం (గంజాం జిల్లా), ఎర్నాకులం, గుంటూరు, సికింద్రాబాద్ (దక్కన్), తిరువన్నూర్ స్ట్రీట్, వాల్తేరు వగయిరా.

JEWEL FITTED WATCHES FOR 2 WEEKS ONLY
AT LESS THAN HALF PRICES



PRICE — 25/- 12/-
SUPERIOR — 35/- 16/8/-
5 JEWELS NO. 108, CHROME CASE — 60/- 29/-
" ROLLED GOLD — 70/- 34/-
4 JEWELS NO. 109, FLAT SHAPE — 26/- 13/-
" CENTRE SECOND — 32/- 15/-
4 JEWELS NO. 110 SUPERIOR — 40/- 19/-
" ROLLED GOLD — 50/- 24/-
Postage extra. Free on order for any two Watches at a time.
H. DAVID & CO.
POST BOX NO-11424 CALCUTTA

సుఖమైన క్షౌరమునకు



రాకా
షేవింగ్ సోప్
నురుగు బాగవచ్చును.
మంచి వాసన కలది.
బెంగాల్ కెమికల్
కలకత్తా . బొంబాయి : కాన్పూరు
ఏజంట్లు :
ఎన్. దేశాయ్ గాండర్ అండ్ కో,
41, బందరు వీధి, మదరాసు.



ఆహార పరిస్థితిపై వివిధ వర్గాలతో వెల్లోడీ చర్చలు

[‘ఆంధ్రపత్రిక’ విలేఖరి]

హైద్రాబాద్, అగస్టు 28 హైద్రాబాద్ ముఖ్య మంత్రి ఎం. కె. వెల్లోడిగారు, సంస్థానంలోని ప్రస్తుత ఆహార పరిస్థితినిగురించి పాయింగాల్ భవనంలో నిన్న రెండు గంటలకు పైగా వివిధవర్గాల నాయకులతోను చర్చించారు. ఈ సమావేశానికిహాజరైనవారిలో సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబరరావు బిందూ, మిస్ పద్మజనాయుడు, సంస్థాన నిమ్న జాతి సమాఖ్య అధ్యక్షులు జె. హెచ్. సుబ్బయ్య, ఒకోరాలీ మీర్జా అబ్దుల్ హాసన్ సయ్యాదాలీ మున్నగు వారున్నారు.

సంస్థానంలో ఆహార సంక్షోభాన్ని అరికట్టటానికి ప్రజల సహకారం యథోచితంగా అవసరమని ముఖ్యమంత్రి వివరించారు. ఆహార పరిస్థితి చక్కబరుచుటకు ప్రభుత్వంచేయు ప్రయత్నాలలో ప్రజలు సంపూర్ణంగా సహకరించగలరని ముఖ్య మంత్రిగారికి హామీయివ్వబడింది.

జిల్లాలలోని ఆహార సంఘాలను పునర్నిర్మాణం చెయ్యవలసిందని బిందూ గారు సూచించినట్లు తెలుస్తున్నది. ఈ సంఘాలకు తక్కావీ ఋణాలు పంపకంచేయుట, వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు పంపకం చేయుట, ఆహార ధాన్యాలను పంపిణీ చేయుట మున్నగు కార్యక్రమాన్ని అప్పగించాలి దీనివల్ల రైతు అవసరానికి ఆహార ధాన్యం సక్రమమైన ధరకు సప్లయి చేయబడగలదని హామీయిచ్చుటతో ధాన్యసేకరణ వృద్ధి కాగలదనుటలో సందేహ మేమీలేదు.

మైసూరులో క్లిష్ట ఆహార పరిస్థితి

సంస్థాన శాసనసభలో రాజప్రముఖుని వివరణ

బెంగుళూరు, అగస్టు 28 : రాజప్రముఖుడు మైసూరు మహారాజాగారు నేడు మైసూరు శాసనసభను ప్రారంభించుచు సంస్థానములో ఆహార పరిస్థితి అధ్వాను కారణముగున్నదనిరి. భారతదేశమందలి యితర ప్రాంతములకంటె మైసూరులో సేకరణ బాగుగా జరుగుచున్నప్పటికి ఆత్మసంతృప్తికి కారణ మేమియులేదని మైసూరుకు అదనంగా ఆహార ధాన్యములు సరఫరా చేయవలెనని మైసూరు ప్రభుత్వము భారత ప్రభుత్వమును కోరుచుండెనని ఆయన చెప్పెను. ఎండకాలపు పైగలు నష్టముగుటవల్లను రాబోవుపంట అలస్యముగా రానునుండుటవల్లను మైసూరుకు అదనంగా ఆహారము అవసరమని ఆయన చెప్పెను. దక్కరలో మైసూరు సాధారణముగా స్వయంసమృద్ధమే యైనప్పటికి ఈ సంవత్సరము చెరుకు కడ కొరతవల్లక్లిష్ట పరిస్థితి యేర్పడెనని, తన ప్రభుత్వము తగినదిగ్య గైకొనుచుండెనని ఆయనచెప్పెను. ముఖ్యమంత్రులసభ నిర్ణయములను తనప్రభుత్వము అమలుచేయుచుండెనని ఆహారవిషయముత సంస్థానమును స్వయం సమృద్ధం గావించుటకు గూడ ప్రభుత్వము వారు తీవ్రకృషి చేయుచుండిరని ఆయన చెప్పెను.

ఈ సభ ఆరురోజులు జరుగును నియోజక వర్గములకు హద్దులు ఏర్పరచుటయే దసరా సమావేశములో సభ వారి ప్రధాన కార్యక్రమమైయుండును మైసూరు ప్రజలు చాలా కాలమునుండి రిజర్వుడు డివిజనులకు, మునిసిపాలిటీలకు సమముగ నియోజక వర్గములకు చాలాకాలము నుండి అలవాటు పడిరని ఆయన చెప్పెను. రాజ్యాంగ విధానములో గల సార్వజనీన వోటింగుహక్కు దీనిని తారుమారు చేయునని చెప్పిరి. ఈ తారుమారు సాధ్యమైనంత తక్కువగా నుండునట్లు చేయుట వివేకమే యైనను, అంత సులభము కాదనిరి.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లోడీ ప్రకటన

ప్రస్తుత క్లిష్టస్థితిని అధిగమించటానికి ప్రజలు ప్రభుత్వంతో అన్ని విధాలా సహకరించవలసిందని విజ్ఞప్తి:

[‘ఆంధ్రపత్రిక’ విలేఖరి]

హైద్రాబాద్, అగస్టు 27 : “హైద్రాబాద్ సంస్థానంలోని ప్రతి జిల్లాలోను రెండు నెలలకు సరిపడగల ఆహారధాన్యాల నిల్వలుఉన్నవి. రెండు నెలల తర్వాత కేంద్రప్రభుత్వ సహాయంతో తిరిగి నిల్వలను భర్తీచేయుటకు ఏర్పాట్లు చేస్తున్నాము. అందుచే ఆహారం విషయంలో ఆందోళన పడవలసిన అగత్యమేమీలేదు” అని హైద్రాబాద్ ముఖ్య మంత్రి ఎం. కె. వెల్లోడీగారు నిన్న మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సమావేశంలో సంస్థాన ఆహార పరిస్థితినిగురించి మాట్లాడుతూ అన్నారు.

ఈ సమావేశానికి సంస్థాన ఆహార శాఖా మంత్రి పండిట్ వినాయకరావు విద్యాలంకార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ సి జైన్, ఆహార ప్రధాన కార్యదర్శి సి. ఎల్ గుప్త, ప్రచురణ శాఖడైరక్టరు వినోద్ యువరావుగార్లు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగమును కొనసాగిస్తూ తాను యిటీవల ఢిల్లీలో కేంద్ర ఆహార శాఖామంత్రి తదితర అధికార్లతో జరిపిన సంప్రదింపుల సందర్భంలో హైద్రాబాద్ కు అగస్టు సెప్టెంబరు నెలలకు 40 వేలటన్నుల ఆహార ధాన్యాలను కేటాయించవలసిందిగా కోరినాన్నారు కాని కేంద్ర ప్రభుత్వం 35 వేల టన్నులను మాత్రమే వాగ్దానం చేసింది. ఇందులో ఇటీవల కేటాయించ బడిన 8 వేల టన్నులుకూడ ఉన్నవి. ఈ ధాన్యంతో వ్యవహరించుటలో చిక్కులేమైనా వచ్చేటట్లయితే తాను ఇంకా ఎక్కువ కోరగలననీ ముఖ్యమంత్రి ఢిల్లీ అధికారులకు స్పష్టం చేశారు. తాను కోరిన 40 వేల టన్నులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయవలెనని హైద్రాబాద్ పరిపాలనకు తాను బాధ్యుడుగా ఉండ జాలనని కూడ వెల్లోడీ గారు ఢిల్లీ అధికారులకు స్పష్టం చేశారు.

సంస్థానంలో ఆహార క్లిష్టస్థితిని అరికట్టటానికి తీసుకోదగు చర్యలను గురించి సమాలోచించు టకుగాను వివిధ పక్షనాయకులను త్వరలో సమావేశ పరచాలని అనుకొంటున్నానని కూడ వెల్లోడీ వెల్లడించారు. ఆహార పరిస్థితి పట్లతీవ్రమైన విధంగా వ్యవహరించుటకు వీలుగా సివిల్ పరిపాలనాధి కార్లకు అదనపు అధికారాలను యివ్వటాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఆహార కొరతవల్ల ఏర్పడిన పరిస్థితి పట్లతీవ్రమైన విధంగా వ్యవహరించుటకు వీలుగా జిల్లా వ్యవసాయ శాఖాధికారి జిల్లా పశువైద్య శాఖాధికారి జిల్లా అటవీ శాఖాధికార్లను జిల్లా సివిల్ పరిపాలనాధికారి కింద పని చేయవలసిందిగా ఆదేశించటమైన దన్నారు జిల్లా సివిల్ పరిపాలన అధికార్లను ఆహార పరిస్థితిని గురించి వారం వారం నివేదికలు పంప వలసిందిగా ఆదేశించటమైనదనీ, పరిస్థితి విషమించేటట్లయితే రోజూ వారీగా నివేదికలు పంప వలసిందని తెలియ జేయగలమని కూడ వెల్లోడీ గారన్నారు ఇంతేగాక సంస్థానములో ఒక గ్రామాన్నుండి వేరొక గ్రామానికి ఆహార ధాన్యాలను రవాణా చేయటం పై తిరిగి నిషేధం అమలు జరపటానికి కూడ ప్రభుత్వం తలపెట్టిందన్నారు.

సంస్థాన ఆహార పరిస్థితిని వివరీకరిస్తూ 1946 వరకు హైద్రాబాద్ సంస్థానం మిగులు ప్రాంతంగా ఉండేది అని వెల్లోడీ గారన్నారు. 1944 లో సంస్థానం 20 వేల టన్నుల ఆహార ధాన్యాలను ఎగుమతి చేసింది. 1945 లో ... టన్నులను, 1946 లో 45 వేల టన్నులను ఎగుమతి చేసింది. కాని 1947 లో సంస్థానము 40 వేల టన్నుల బియ్యం, గోధుములు దిగుమతి చేసుకోవటం ప్రారంభించింది. 1948 లో సంస్థానంలోకి దిగుమతి అయిన ఆహార ధాన్యాలు 85 వేల టన్నులు. 1949 లో 49 వేల టన్నులు దిగుమతి చేసుకోవలసి వచ్చింది.

ధాన్య సేకరణ సంఘంవారు పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, సాగుబడి భూమి తగ్గుతుండటం వల్ల పరిస్థితి యీ విధంగా ఉండుట గమనించారు.

హైద్రాబాద్ సంస్థానం తరుచు ప్రాంతము నే ప్రాతిదికమీద తమ అవసరాలకు గాను ఆహార ధాన్యాలు కొంత మొత్తం కావలెనని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు కాని కేంద్ర ఆహారశాఖ, తదితరరాష్ట్రాలు కోరిన మొత్తములు తగ్గించటానికి నిర్ణయించింది. ఇందుకు వారు చెప్పిన కారణమేమీ, తగుగు రాష్ట్రాలకు తృప్తి కలిగించునట్టి విగాలేవు 1950 జనవరిలో హైద్రాబాద్ లోని పరిస్థితి యీ విధంగా ఉంది 1951 డిసెంబరు తర్వాత విదేశాల నుండి ఆహార ధాన్యాలు, అత్యవసరమైతే తప్ప, దిగుమతి చేసుకోటం ఉండదని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది కేంద్రప్రభుత్వం వాగ్దానం చేసిన టెక్నికల్ సహాయం, యితర సహాయాలవల్ల ఆహారోత్పత్తిలో గణనీయమైన అభివృద్ధి రాగలదని విశ్వసించబడింది హైద్రాబాద్ లో గత అక్టోబరులో మాదిరిగానే ధాన్యసేకరణ ప్రారంభించబడింది ఆకాలంలో సంస్థానంలో కొంత అలజడి బయలుదేరించి, రాజకీయ పక్షాలన్నీ సంస్థాన కాంగ్రెస్ కూడ లెవీపద్ధతికి వ్యతిరేకంగాఉన్నవి ఈ పద్ధతిని చేయటంలో కష్టాలేమైనా ఉంటే యెడల ప్రభుత్వం వాటిని పరిశీలించగలదని చెప్పాము కాని దురదృష్టవశాత్తు ప్రజలు దీనిని లెక్క చెయ్యకుండా, ఆందోళన చెయ్యటంలో నిమగ్నమై ఉన్నారు ఆందోళన ఉన్నప్పటికీ ప్రభుత్వం, సివిల్ పరిపాలనాధికార్ల కార్యదీక్షవల్ల పెద్ద మొత్తాలుగా ఆహార ధాన్యాలను సేకరించ గలిగింది అయినప్పటికీ నిర్ణయింప బడినదాని కంటే సేకరించినది కొంచెం తక్కువగానే ఉన్నది బొంబాయి రాష్ట్రంలోని గ్రామాల మాదిరిగా యిక్కడ గ్రామ పరిపాలన లేదని తెలిసినప్పటికీ హైద్రాబాద్ సంస్థానంలో బొంబాయిలెవీ పద్ధతి ప్రవేశపెట్ట బడింది. అయితే స్థానిక పరిస్థితులకు సరిపడునట్లుగా ప్రభుత్వం యీ పద్ధతిని కొంత మార్చింది అయినప్పటికీ తగ్గించబడిన కోటాలు కూడ సేకరింపబడలేదు

ఆహార ధాన్యాల సేకరణను తీవ్రం చెయ్యవలసిందిగా మేము కోరబడినాము. ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవలసి యున్నది. సంస్థానంలో రెండు మూడు నెలలలో పంటకొచ్చే పైరు లేమి లేవు ఈ పరిస్థితుల్లో కేంద్రంనుండి వచ్చిన సప్లయిలు సరిపడినంతగా లేకపోవుటచే హైద్రాబాద్ ప్రభుత్వం ధాన్యసేకరణను తీవ్రం చేయుటకు పూనుకొనవలసినది. అని వెల్లోడీ గారన్నారు

రాజకీయ పక్షాలు యీ క్లిష్ట పరిస్థితిని ఆందోళన చేయటంద్వారా తమకు అనుకూలంగా వినియోగించుకోవటానికి పూనుకొన్నట్లయితే ధాన్య సేకరణ కష్టమవుతుంది. ఈ ఆందోళనవల్ల సంస్థాన శాంతి తారుమారై పోగలదు కాబట్టి రాజకీయ పక్షనాయకులు యీ క్లిష్ట పరిస్థితిని గమనించి, నిర్మాణయుతమైన విధానమును దృక్పథమును అవలంబించవలసిందని వెల్లోడీ గారు విజ్ఞప్తి చేశారు

“ఈ క్లిష్ట పరిస్థితిలో కొన్ని పక్షాలు ప్రజలలో ఆందోళన లేవదీయటానికి ప్రయత్నాలు చేసినవని చెప్పటకు విచార పడుతున్నాను. ఈ ప్రయత్నాలను ఎంతమాత్రం సహించుటకు వీలులేదు. ఈ ఆందోళన ప్రదర్శనవల్ల కలిగే క్లిష్ట పరిస్థితులు, సక్రమ సేకరణ, ఆహారధాన్యాల పంపకములకు ఆటంకపరచగలవు

హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలలో రేషనులోని బియ్యం ప్రమాణాన్ని 2 ఔన్సులనుండి 4 ఔన్సులకు పెంచవలసిందన్న కోరికను ప్రస్తావించి జిల్లాలలోని నిల్వలను అక్కడనుండి తరలించటం వల్లనే యిదిచేయటానికి సాధ్యమవుతుందని వెల్లోడీగారన్నారు జిల్లాలోని ప్రజలను వదలి నగరాలలో బియ్యప్రమాణాన్ని పెంచటం- యుక్తమా అని ముఖ్యమంత్రిగారన్నారు.

అక్రమనిల్వలు, చీకటిబజారు వ్యాపారములను గురించి ప్రస్తావించి దీనినిగురించిచాల యెక్కువ చెప్పబడుతున్నదన్నారు వర్తకులే కాకుండా మామూలు వినియోగదార్లు కూడ బియ్యం పంచదారవంటి కంట్రోలువస్తువులన చీకటిబజారులోఅమ్ముతున్నారనేఅభిప్రాయతో ముఖ్యమంత్రి ఏకీభవించారు. ప్రజలలో చైతన్యంరానిదే యీ పరిస్థితినిఅరికట్టటం కష్టమన్నారు. అక్రమ నిల్వదారులను, దొంగలాభపరులను పట్టుకొనటలో ప్రజలుప్రభుత్వంతో సహకరించవలసిందని వెల్లోడీవిజ్ఞప్తి చేశారు.

సంస్థానంలోని బుకుపరిస్థితిని గురించి మాట్లాడుతూ ఎక్కడాయిది బాగుగాలేదన్నారు. ముఖ్యంగా మరాట్వాడా ప్రాంతంలో చాల అసంతృప్తికరంగా ఉన్నది బీదర్ లోను, పర్భానీ, నాందేడ్, ఆదిలాబాద్ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో కూడ యిది అసంతృప్తికరంగానే ఉన్నదన్నారు వర్షాలు ఆలస్యంగా పటటంవల్ల పెసరచేలు దెబ్బతిన్నవి మొత్తం మీద తెలంగాణాలో యితర చోట్లకంటే బాగానే వర్షాలు పడినవి కాని అక్కడి వ్యవసాయ లాయికి చెరువులు సగంమాత్రమే నిండివున్నవి. తక్షణం వర్షంపడకపోయినచో పైరు బాగా దెబ్బతినిపోయే ప్రమాదం ఉన్నది. రాయచూరు, బీదర్ జిల్లాలలో పశువ్యాధులు వ్యాపించియున్నవి హైద్రాబాదు ప్రభుత్వం కొద్దిరోజులలో పశుగ్రాసం దిగుమతి చేసుకోవలసివచ్చును బీదర్, ఉస్మానాబాదు, పర్భానీ, నాందేడ్ జిల్లాలలో ప్రభుత్వం క్షామ నివారణ సహాయపు పనులను ప్రారంభించింది జిల్లాలలోని పరిస్థితులు, యీ ప్రాంతాన్ని క్షామ ప్రాంతంగా ప్రకటించవలసినంతటి విషమంగా లేవు.

సోషలిస్టుపార్టీ వైఖరి: బిందూగారి అభిప్రాయం

[‘ఆంధ్రపత్రిక’ విలేఖరి]

హైద్రాబాదు, అగస్టు 28 సోషలిస్టుపార్టీ వారు తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి, ప్రభుత్వం తమ ఉత్తరువులను సవరించటానికి అవకాశం యిస్తారని విశ్వసిస్తున్నానని ‘సంస్థానకాంగ్రెస్ అధ్యక్షులు దిగంబరరావు బిందూగారు నేడు అన్నారు సోషలిస్టు పార్టీవారు ‘ఆకలి యాత్రలు’ జరపాలని చేసిన నిర్ణయాన్ని, ఆ తర్వాత ప్రభుత్వం తీసుకొన్న చర్యను వ్యాఖ్యానించుతూ బిందూగారు, సంస్థానంలోని ఆహారపరిస్థితిపై సోషలిస్టు నిర్ణయం సరిగాలేదన్నారు సోషలిస్టు పార్టీలోనివారు కొందరు ఔరంగాబాదు, జాల్నాలలో ప్రభుత్వ గిడ్డంగుల తాళాలు పగులగొట్టటకు నిర్ణయించారని పత్రికావార్తలు తెలియజేస్తున్నవి. హైద్రాబాదులోకూడా పెద్ద ‘ఆకలి యాత్ర’ ఒకటి జరుపుటకు ఏర్పాటు చేయబడింది కొంతమంది పార్టీనాయకులు తీవ్రమైన ఉపన్యాసాలు చేశారు. ఆహార పరిస్థితి విషయంలో సోషలిస్టుపార్టీ ప్రభుత్వంతో సహకరించాలని బిందూగారు వక్కాణించారు ప్రస్తుత ఆహార క్లిష్టస్థితిని ఏ పార్టీ అయినా సరే తమకు అనుకూలంగా వినియోగించుకోకుండా ప్రజల శ్రేయస్సును కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. అని బిందూ గారన్నారు.

సికంద్రాబాద్ లో 34 గురి అరెస్టు

పోలీసులు నిన్న సికంద్రాబాద్ లో 144 వ సెక్షను ఉల్లంఘించినందుకు గాను 34 గురిని అరెస్టు చేశారు. హైద్రాబాద్ సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి జి రాజారాం అరెస్టు చేయబడినాడు. హైద్రాబాద్ లో నగర సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి రామమోహన్ అతని నివాసం వద్దే అరెస్టు చేయబడినాడు. దీనితో గత రెండు రోజుల్లోను అరెస్టు అయిన సోషలిస్టు ప్రముఖుల సంఖ్య 15 అయినది.

బీబీనగర్ కేసు విచారణ

రజ్వీ వాదం ముగింపు

సికింద్రాబాద్, అగస్టు 28 బీబీనగర్ కేసు విచారిస్తున్న ప్రత్యేక న్యాయ విచారణ సంఘంఎదుట కేసులో ప్రధాన ముద్దాయి సయ్యద్ కాశింరజ్వీ నేడు తన 11 రోజుల వాదాన్ని ముగించాడు వాదాన్ని ముగిస్తూ, సంఘటన జరిగిన రోజున తాను బీబీనగర్ లో లేనన్నాడు, ఇంతేగాక, తాను గాంధీజీపట్ల భక్తిశ్రద్ధలతో ఉంటేవాడిననీ, ఆకారణంగా ‘గాంధీజీ’కి జై అన్న నినాదం తనకు ఆగ్రహం కలిగింపదని అన్నాడు.

షోబుల్లాఖాన్ కేసుతీర్పు

సెప్టెంబరు 5 న ప్రత్యేకన్యాయ విచారణసంఘ సమావేశం

సికింద్రాబాద్, అగస్టు 28: షోబుల్లాఖాన్ హత్యకేసులో తీర్పు ఎప్పుడు చెప్పేదీ నిర్ణయించటానికి ప్రత్యేకన్యాయ విచారణ సంఘం సెప్టెంబరు 5 న సమావేశమవుతుందని సంఘ అధ్యక్షులు జె. ఎ పింటోగారు నేడు చెప్పారు

ప్రత్యేక న్యాయ విచారణ సంఘం బీబీనగర్ సందర్శనం

హైద్రాబాద్. అగస్టు 27: బీబీ నగర్ కేసు విచారిస్తున్న ప్రత్యేక న్యాయవిచారణ సంఘ సభ్యులు అహమ్మద్ ఆలీఖాన్, జగన్నాధరావు, జె ఎ. పింటోగార్లు నిన్న హైద్రాబాద్ కు తూర్పున 2? మైళ్ళ దూరంలోనున్న బీబీనగర్ ను సందర్శించారు కాశిం రజ్వీ కోరికపై ఆది జరిగింది రజ్వీ కోరిన విషయాలన్నిటినీ రికార్డు చెయ్యటంలో విచారణ సంఘంవారు దాదాపు 4 గంటలసేపు గడిపారు విచారణ సంఘం వెంట డిఫెన్సు వకీల్లు, అడ్వొకేటు జనరల్ వి. రాజారామయ్యర్, స్పెషల్ ప్రాసిక్యూటరు వి ఎల్. ఎతిరాజ్ గార్లు కూడ బీబీనగర్ వెళ్ళారు.

నిజాం సంస్థాన రైల్వే కార్మికుల స్థితిగతులు

అధికార్లతో గురుస్వామిగారి చర్చలు

హైద్రాబాద్, అగస్టు 27 నిన్న ఇక్కడకు వచ్చిన అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్ గురుస్వామిగారు నిజాం సంస్థాన రైల్వే మానేజరు గారితో రైల్వే కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలను గురించి చర్చించారు

అనంతరం, తాను రైల్వే అధికార్లతో సంస్థాన రైల్వేను భారత రైల్వేలో కలిపివేయటం వలన భారత రైల్వేలు తిరిగి వర్గీకరించటం వలన ఏర్పడిన పరిస్థితిని గురించి, ఆహార పరిస్థితి గురించి, రోడ్డురవాణాశాఖకు సంబంధించిన విషయాలను గురించి చర్చించానని గురుస్వామిగారు చెప్పారు

సెప్టెంబరు 1 నుండి రైల్వే కార్మికుల బియ్యం ప్రమాణంలో మూడోవంతు తగ్గించటంవల్ల కార్మికులలో ఆందోళన బయలుదేరినదని అన్నారు కార్మికుల కోర్కెలపట్ల సంస్థాన రైల్వే జనరల్ మానేజరు సానుభూతితో ఉన్నారన్నారు 1950 మార్చి 10 వ కార్మికులు ఒకరోజు చేసిన సైరాయింపు సమ్మెకు మానేజిమెంటువారు ఒకరోజు జీతాన్ని తగ్గించటం విషయంపై గూడ చర్చ జరిగిందనీ,అయితే నిర్ణయమేమీ జరగలేదని గురుస్వామిగారన్నారు.

తాను నిజాం సంస్థాన రైల్వే ఉద్యోగుల సంఘ కార్యకర్తలతో కూడ అనేక విషయాలను గురించి చర్చించానని ప్రధానకార్యదర్శి అన్నాడు. కార్మికులందరు సంఘాన్ని శక్తియుతంగా చేసుకొని ఐకమత్యంతో ముందాలని ఐకమత్యంలోనే కార్మికులకు విజయమున్నదనీ గురుస్వామిగారన్నారు (స్వ వి)

కల్యాణ దుర్గం తాలూకా కాంగ్రెస్ ఎన్నికల దావా

అనంతపురంకో మునిసిఫ్ తీర్పు

అనంతపురం, అగస్టు 28 : ఆంధ్ర కాంగ్రెసు సంఘము నియమించిన టర్నింగు ఆఫీసరు అర్హత గలవారి నామినేషన్లు గూడ త్రోసివేసిన కారణమున అగస్టు 18 న జరుగు కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికల్లో పాల్గొను అవకాశము లేకపోయినది గాన ఆ ఎన్నిక జరుగకుండా నిలిపి వేయ గోరుచు స్థానిక మునిసిఫ్ కోర్టులో చంద్రశేఖరప్ప నాగన గౌడు, సింగరప్ప, ఎ. టన్న గారలు ఇంజంక్షన్ దావా వేసి తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వు పొంది యుండిరి.

ఎన్నికలు అఖిలభారత కాంగ్రెసు చే వారి ప్రతినిధి పర్యవేక్షణ క్రిందనే జరుగుచున్నది ఏమైన లోపము ఉన్నచో కాంగ్రెసు సంస్థపైననే దావా వేయ వలెను గాని పేరు తెలుపని రిటర్నింగు ఆఫీసరు పై దావా వేయుట సరిగాదు ఏ పక్షమైనను కోర్టు కెక్కుటలో అతని సభ్యత్వమును గోల్పోవునని కాంగ్రెసు తీర్మానించి యుండుటచే ఇంజంక్షన్ ఉత్తర్వు పొందుట కల్ల. అర్జీదార్లకట్టి లాభిమ్ము ఉండజాలదు కాంగ్రెసు దట్టబద్ధము పబ్లిక్ సంస్థకాదుగాన కోర్టు ఉత్తరువులు దానిని బాధింప జాలదు. అని ప్రతివాదుల పరముగ శ్రీ యస్. రాఘవాచార్యులు గారు వాదించిరి

వారివాదమును మునసబు గారు అంగీకరించి దావా కొట్టివేసిరి తాత్కాలిక ఇంజంక్షన్ రద్దుచేయ బడెను. (స్వ వి.)

వివేకశాలి
జ్ఞానమునుండి వివేకమువచ్చును. అనుభవమునుండి జ్ఞానమువచ్చును.

‘పాలుడ్రీన్’
మలేరియా జ్వరమును పోగొట్టును

ICI
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపితము : 1908)
అనుమతిపొందిన మూలధనం రు 2 40 00,000 | చెల్లింపబడిన మూలధనం రు 1 00 00 000
జారీచేసి, చందావేసిన మూలధనం రు 2.00 00 000 | రిజర్వు నిధులు రు 1.14.25.000
హెడ్ ఆఫీసు: బరోడా
మద్రాసు బ్రాంచి: 8, ఎర్రబాలుచెట్టివీధి, జి టి ఫోన్ 3675. | కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్ద బజారు వీధి, ఫోన్ ...
భారతదేశమున అన్ని కేంద్రములలో బ్రాంచీలు, ఏజన్సీలు ఉన్నవి. అన్నిరకముల దేశీయ విదేశీయ బ్యాంకింగువ్యాపారంచేయబడును అంగీకరింపబడ... దార్లకు స్టర్లింగ్, డాలర్ క్రెడిట్లు యేర్పాటుచేయబడును. విదేశ బిల్లుల వ్యాపార... బడును. ఇండోర్, మో ప్రదేశాలమీద డ్రాఫ్టులు ఇతర వ్యాపారములకు ... ఈ బ్యాంకువారు ఏర్పాటు చేసియున్నారు.
కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు.
డబ్ల్యు. జి. గ్రౌండ్... జనరల్ ...

Edited, Printed & Published by S Sambhu Pr...
Patrika Press, 7, Thambu Chetty St., ...